అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదివారం 15-12-2024
సంపుటి : 10 సంచిక : 346
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar
14 పేజీలు + వెబ్‌లో (సోపతి) వెల : 8.00

రైతులపై ఆగని దాష్టీకం



టియర్ గ్యాస్, జలఫిరంగుల ప్రయోగం

శంభు సరిహద్దుల్లో అన్నదాతల ఆందోళనలో ఉద్రిక్తత

17 మంది రైతులకు గాయాలు...

13లో ఆస్పత్రికి తరలింపు



చట్టాన్ని గౌరవిస్తా..

పోలీసులకు సహకరిస్తా

20 ఏండ్లలో ఎప్పుడూ ఇలా జరగలేదు

బాధిత కుటుంబానికి అండగా ఉంటా : సినీ హీరో అల్లు అర్జున్

చంచల్‌గూడ జైలు నుంచి విడుదల

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

తాను చట్టాన్ని గౌరవిస్తానని, పోలీసులకు సహకరిస్తానని ప్రముఖ నటుడు అల్లు అర్జున్ అన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట కేసులో అరెస్టు అయిన ఆయన శనివారం ఉదయం చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యారు. హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయగా.. శుక్రవారం రాత్రికి విడుదల ప్రక్రియ ఆలస్యం కావడంతో జైల్లోనే ఉండాల్సి వచ్చింది. ఉదయం జైలు నుంచి విడుదలైన ఆయన మొదటగా నగరంలోని గీత ఆర్ట్స్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం అక్కడి నుంచి జూబ్లీహిల్స్‌లోని తన ఇంటికి వచ్చారు. కుటుంబ సభ్యులతో మాట్లాడిన అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. 20 సంవత్సరాలుగా తన మామలు చిరంజీవి, పవన్ కళ్యాణ్ సినిమాలు విడుదలైన మొదటి రోజే సంధ్య థియేటర్‌కు వెళ్లి చూడటం తనకు అలవాటని, ఎప్పుడూ ఇలా జరగలేదని చెప్పారు. పుష్ప-2 విడుదల సందర్భంగా రేవతి చనిపోవడం దురదృష్టకరమన్నారు. ఈ ఘటన ఉద్దేశపూర్వకంగా జరిగింది కాదన్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తానని, వారికి పూర్తిగా ఆర్థికంగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కేసు కోర్టు పరిధిలో ఉన్నందున ఇంతకన్నా ఎక్కువ మాట్లాడలేనని, తనకు సహకరించిన మీడియా మిత్రులకు, కుటుంబ సభ్యులకు, బంధువులకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

గురుకులాలకు
గ్రీన్‌చానల్ ఫండ్స్

ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ హాస్టల్స్



- భవిష్యత్ తరాల నిర్మాణ కేంద్రంగా గురుకులాలు
- డైట్, కాస్మొటిక్ చార్జీల పెంపు చారిత్రాత్మకం
- ఉపాధి కల్పనకే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ : చిలుకూరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో కామన్ డైట్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ - రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి, మొయినాబాద్

సంక్షేమ పాఠశాలల ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న వారిని భాగస్వాములుగా, భవిష్యత్ తరాలను నిర్మించడానికి పెడుతున్న పెట్టుబడిగా మాత్రమే ప్రభుత్వం భావిస్తోందన్నారు. గతంలో ఏడాదికి ఒకసారి నిధులు విడుదల చేసేవారు.. కానీ ఇప్పుడు ప్రతి నెలా 10వ తేదీలోగా గ్రీన్ చానెల్ ద్వారా నిధులు చెల్లించేలా నిర్ణయం తీసుకున్నామని సీఎం స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలంలోని చిలుకూరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో శనివారం 'కామన్ డైట్'ను సీఎం ప్రారంభించారు. పిల్లలతో కలిసి భోజనం చేశారు. వారితో ముచ్చటిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, గురుకుల విద్య సెక్రటరీ శ్రీధర్, మహిళా చైర్‌పర్సన్ శోభారాణి, కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతీమా సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు తాము తక్కువ అనే అపోహ బలంగా నాటుకుపోయిందని, వాటిని తొలగించడానికి ప్రజా ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పీవీ నరసింహారావు మొదటిసారిగా రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభించారని గుర్తు చేశారు. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదువుకున్న వారు ఎంతో మంది ఐఏఎస్, ఐపీఎస్‌లుగా ఎంపికయ్యారన్నారు. బుర్రా వెంకటేశం ఐఏఎస్, మహేందర్‌రెడ్డి ఐపీఎస్.. వీరు సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులేనని, రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుకున్న వారు ఎంతో ..5లో

ఎస్సీ వర్గీకరణ
చేపడతాం

కాంగ్రెస్ పార్టీ విధానం స్పష్టంగా ఉంది

సుప్రీంకోర్టు తీర్పు దానంతట అదే రాలేదు

రాష్ట్ర ప్రభుత్వం క్రియాశీల పాత్ర : సీఎం రేవంత్‌రెడ్డి 14లో.

పోరాట యోధుడు
దొడ్డి కొమురయ్య

జమీందార్ల తల్లి కాదు.. బహుజనుల తల్లి

కులగణన మెగా హెల్త్ చెకప్ లాంటిది

కురుమలకు జనాభా ప్రాతిపదికన వాటా : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 14లో.

కోకాపేటలో దొడ్డి కొమురయ్య భవన్ ప్రారంభం

మన ప్రజాస్వామ్యం
చాలా గొప్పది

ప్రపంచానికి స్ఫూర్తిదాయకం

అందుకే..భారత్‌ను ప్రజాస్వామ్య మాతగా పిలుస్తున్నారు : లోక్‌సభలో ప్రధాని మోడీ

రాజ్యాంగంపై కేంద్రం దాడి చేస్తోంది

దేశంపై మనుస్మృతిని రుద్దాలని చూస్తోంది



మోడీ సర్కారుపై రాహుల్ విమర్శలు



అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఆరోపణల యుద్ధం

'రాజ్యాంగం'పై వాడి వేడిగా చర్చ

న్యూఢిల్లీ : పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో భారత రాజ్యాంగంపై ప్రత్యేక చర్చ వాడి వేడిగా సాగింది. కేంద్రం, ప్రతిపక్షాల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలకు దారి తీసింది. దేశంలో రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగంపై ప్రత్యేక చర్చ చేపట్టిన విషయం విధితమే. శుక్ర, శనివారాల్లో ఈ చర్చ కొనసాగింది. శనివారం సాయంత్రం ప్రధాని మోడీ చర్చకు సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ...5లో

జస్టిస్ ఫర్ వాయనాడ్

పార్లమెంట్‌లో అన్ని పార్టీల కేరళ ఎంపీల ఆందోళన


13లో



జమిలీ అంత ఈజీ కాదు

అడ్డంకులు తప్పవు..బిల్లు గట్టెక్కడం కష్టమే

అవసరమైన మెజారిటీకి దూరంగా ఎన్డీఏ



న్యూఢిల్లీ : ప్రతిపక్షాలు, రాజ్యాంగ నిపుణుల అభ్యంతరాలు, సందేహాలను బేఖాతరు చేస్తూ జమిలి ఎన్నికల బిల్లుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. జమిలి ఎన్నికల ప్రతిపాదనను ప్రతిపక్ష పార్టీలు మొదటి నుండీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని, రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని ఉల్లంఘిస్తోందని ఆ పార్టీలు విమర్శిస్తున్నాయి. కాగా క్యాబినెట్ ఆమోదించిన రెండు బిల్లులను తొలుత పార్లమెంటులో ప్రవేశపెట్టి, ఆ తర్వాత వాటిని సవివరమైన చర్చ కోసం సంయుక్త పార్లమెంటరీ కమిటీకి (జేపీసీ) నివేదిస్తారని తెలిసింది. ప్రతిపాదనపై ఏకాభిప్రాయ సాధన కోసం జేపీసీలో అన్ని పార్టీలకూ చెందిన ప్రతినిధులను సభ్యులుగా నియమిస్తారు.

ఏం చేయాలి?

జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టే శాసన సంబంధమైన ప్రక్రియతో మూడు బిల్లులు ముడిపడి ఉన్నాయి. అయితే వీటిలో రెండింటికి మాత్రమే క్యాబినెట్ ఆమోదం తెలిపింది. వాటినే పార్లమెంటులో ప్రవేశపెడతారు. లోక్‌సభకు, రాష్ట్రాల శాసనసభలకు దశల వారీగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు ఈ రెండు బిల్లులను ఉద్దేశించారు. జమిలి ఎన్నికల నిర్వహణకు వీలుగా రాజ్యాంగంలోని 82-ఏ, 83 (2), 327 అధికరణలను సవరించాల్సి ఉంటుంది. లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభలను గడువు కంటే ముందే రద్దు చేయడానికి వీలుగా వాటి పదవీకాలంలో మార్పులు చేయాలి. 'ఒకేసారి ఎన్నికలు' అనే పదాన్ని చేర్చడానికి ఆర్టికల్ 327ను సవరించాలి.

మూడో బిల్లు అటకెక్కినట్లేనా?

శాసనసభలను కలిగిన మూడు కేంద్ర పాలిత ప్రాంతాలు పుదుచ్చేరి, ఢిల్లీ, జమ్మూకాశ్మీర్‌లో పరిపాలనకు సంబంధించిన మూడు చట్టాలను సవరించేందుకు మూడో ...6లో

రేపు లోక్‌సభలో జమిలీ బిల్లు 13లో.

129వ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టనున్న కేంద్రమంత్రి మేఘ్వాల్

కమ్యూనిస్టులకు మంచి రోజులు రాబోతున్నాయి

దోపిడీవర్గాలకు శంకరగిరి మాన్యాలు తప్పవు

- పెట్టుబడిదారీ కబంధ హస్తాల్లో మోడీ ప్రభుత్వం
- కుల మత విశ్వాసాల పెంపుదల కోసమే సనాతన ధర్మం : బహిరంగ సభలో సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు
- అచ్చంపేటలో సీపీఐ(ఎం) నాగర్ కర్నూల్ జిల్లా మహాసభ ప్రారంభం



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి/అచ్చంపేట

"కేరళలో వరదలు వచ్చి వందల కోట్ల ఆస్తి, ప్రాణ నష్టం జరిగితే అక్కడ ఉన్నది కమ్యూనిస్టు ప్రభుత్వమన్న కారణంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆర్థిక సాయం నిలిపేసింది. పెట్టుబడిదారీ కబంధహస్తాల్లో ఇరుక్కుపోయిన మోడీ లాంటి నాయకులు శంకరగిరి మాన్యాలు పట్టడం ఖాయం. కులమత విశ్వాసాలను పెంచి పోషించి మరింత కాలం రాజకీయ పబ్బం గడుపుకోవడానికే కాషాయ నేతలు సనాతన ధర్మాన్ని ప్రచారం చేస్తున్నారు" అని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవి.రాఘవులు అన్నారు. సీపీఐ(ఎం) నాగర్‌కర్నూల్ జిల్లా మహాసభ శనివారం నల్లమల ప్రాంతమైన అచ్చంపేటలో అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ నుంచి బహిరంగ సభ ప్రాంతం వరకు కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బహిరంగ సభలో ...6లో

ఐసీయూలో అద్వానీ

నిలకడగా ఆరోగ్యం : అపోలో వైద్యులు



న్యూఢిల్లీ : బీజేపీ అగ్రనేత, మాజీ ఉప ప్రధాని ఎల్‌కే అద్వానీకి ఐసీయూలో చికిత్స అందిస్తున్నట్టు అపోలో ఆస్పత్రి వైద్యులు తెలిపారు. శుక్రవారం రాత్రి అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు ఆయన్ని ఢిల్లీలోని ...13లో

భారత శతకోటీశ్వరులపై
మరిన్ని పన్నులు విధించాలి



ఆదాయాల్లో అసమానతలపై ఫ్రెంచ్ ఆర్థికవేత్త థామస్ పికెటీ

న్యూఢిల్లీ: భారత్‌లోని ప్రజల మధ్య అత్యధిక స్థాయిలో ఆదాయ అసమానతలు ఉన్నాయని ఫ్రెంచ్ ఆర్థికవేత్త, 'క్యాపిటల్ ఇన్ 21వ సెంచరీ' ...13లో

మోడీని తొలగించండి

మణిపూర్‌లో ప్రభుత్వ ప్రేరేపిత హింసను ఆపేయండి

3లో..



ఢిల్లీలో కుకీ బీజేపీ ఎమ్మెల్యేల నిరసన

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఆగ్రహం



నోటిఫికేషన్ ఇచ్చిన ఆర్నెల్లలో ఫలితాలు

యూపీఎస్సీకి దీటుగా ఉద్యోగాల భర్తీ

జనవరిలో యాక్షన్‌ప్లాన్ ప్రకటిస్తాం

మార్చి నాటికి గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఫలితాలు

18, 19 తేదీల్లో ఢిల్లీ పర్యటన

నేటినుంచి గ్రూప్-2 పరీక్షలు

అరగంట ముందే 5లో..

పరీక్షా కేంద్రాల గేట్లు మూసివేత : టీజీపీఎస్సీ చైర్మెన్ బుర్రా వెంకటేశం

చిరుత దాడిలో
మహిళకు గాయాలు

ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలంలోని డెడ్రా గ్రామంలో ఘటన






నవతెలంగాణ-బజార్‌హత్నూర్

చిరుత పులి దాడిలో మహిళ గాయపడ్డారు. ఈ సంఘటన శనివారం ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలంలోని డేడ్రా గ్రామంలో జరిగింది. స్థానికులు, అటవీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. డెడ్రా గ్రామానికి చెందిన అర్కా భీమాబాయి బహిర్భూమికి వెళ్లిన సమయంలో చిరుతపులి దాడి చేసింది. స్థానికులు కేకలు ...13లో

సివిల్ సర్వీసులలో భారీగా ఖాళీలు

గాడి తప్పుతున్న పాలనా వ్యవస్థ



న్యూఢిల్లీ : దేశాన్ని ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల కొరత పట్టిపీడిస్తోంది. దేశంలో 1,316 ఐఏఎస్, 586 ఐపీఎస్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని సిబ్బంది శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ రాజ్యసభకు తెలియజేశారు. సివిల్ సర్వీస్ అధికారుల కొరత కారణంగా పాలనా వ్యవస్థ గాడి తప్పుతోందని ఓ అధికారి తెలిపారు. 'అధికారుల కొరతతో అనేక మందిపై అదనపు బాధ్యతలు పడుతున్నాయి. కొందరు అధికారులు పలు శాఖలను పర్యవేక్షించాల్సి వస్తోంది. ఫలితంగా పరిపాలనా సంబంధమైన నిర్ణయాలు తీసుకోవడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. అభివృద్ధి పథకాల అమలు నత్తనడక నడుస్తోంది' అని ఆయన చెప్పారు. అధికారిక సమాచారం ప్రకారం మంజూరైన ఐఏఎస్ అధికారుల పోస్టులు 6,858. అయితే ఈ ఏడాది జనవరి 1వ తేదీ నాటికి 5,542 మంది అధికారులు మాత్రమే సర్వీసులో ఉన్నారు. ఖాళీగా ఉన్న పోస్టుల్లో 794 పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేస్తారు. 522 పోస్టులు పదోన్నతుల ద్వారా భర్తీ అవుతాయి. ఐపీఎస్‌ల విషయానికి వస్తే 5,055 పోస్టులు మంజూరు కాగా ప్రస్తుతం 4,469 మంది మాత్రమే సర్వీసులో ఉన్నారు. 209 పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా, 377 పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేస్తారు.

అటవీ శాఖలో ఖాళీగా ఉన్న ఐఎఫ్ఎస్ పోస్టుల విషయానికి వస్తే 1,042 ఖాళీగా ఉన్నాయి. వీటిలో 503 పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా, 539 పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేస్తారు. 2022లో నిర్వహించిన సివిల్ సర్వీస్ పరీక్షల్లో 75 మంది ఐఏఎస్ అధికారులు నియమితులయ్యారు. వీరిలో 45 మంది ఓబీసీలు, 29 మంది ఎస్సీలు, 13 మంది ఎస్టీలు, 75 మంది జనరల్ కేటగిరీ అధికారులు ఉన్నారు. అదే విధంగా ఐపీఎస్ అధికారుల్లో 83 మంది జనరల్, 53 మంది ఓబీసీలు, 31 మంది ఎస్సీలు, 13 మంది ఎస్టీలు నియమితులయ్యారు. ఈ ఏడాది ఐఎఫ్ఎస్‌లో 43 మంది జనరల్, 51 మంది ఓబీసీలు, 22 మంది ఎస్సీలు, 11 మంది ఎస్టీ అధికారులు నియమితులయ్యారు. ఐఏఎస్‌లలో అత్యధిక ఖాళీలు ఏజీఎంయూటీ కేడర్‌లో ఉన్నాయి. అరుణాచల్ ప్రదేశ్, గోవా, మిజోరం, అండమాన్ నికోబార్ దీవులు, చండీగఢ్, డామన్ దయ్యూ, లక్షద్వీప్‌లో ఈ ఖాళీలు ఉన్నాయి. ఏజీఎంయూటీ కేడర్‌లో అత్యధికంగా 130 ఖాళీలు ఉండగా బీహార్‌లో 115, మహారాష్ట్రలో 89, కేరళలో 79, ఉత్తరప్రదేశ్‌లో 78 ఖాళీలు ఉన్నాయి.

తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు
మరో పోరాటం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు మరో పోరాటం చేయాల్సిన అవసరం ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వజూపిన రూ.1 కోటి నగదు, ప్లాట్‌ను తిరస్కరించిన ప్రముఖ కవి నందిని సిద్ధారెడ్డిని శనివారం ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వమే తెలంగాణ ...13లో



ఢిల్లీలో తగ్గిన ఉష్ణోగ్రతలు

ఢిల్లీ: శనివారం ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రత సాధారణం కంటే 8 డిగ్రీల సెల్సియస్ వద్ద స్థిరపడిందని వాతావరణ కార్యాలయం తెలిపింది. గురువారం నగరంలో కనిష్ట ఉష్ణోగ్రత 4.5 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోవడంతో ఈ శీతాకాలంలో కనిష్ట ఉష్ణోగ్రతను నమోదు చేసింది. ఇదిలా ఉండగా, సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (సీపీసీబీ) ప్రకారం, ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఎక్యూఐ) ఉదయం 'పూర్ కేటగిరీ'లో కొనసాగింది. సీపీసీబీ ప్రకారం, ఢిల్లీలో శనివారం ఉదయం 7 గంటలకు ఎక్యూఐ 212గా ఉంది. ఢిల్లీలోని అలీపూర్, ఆనంద్ విహార్, బవానా , చాందినీ చౌక్‌లలో ఎక్యూఐ వరుసగా 205, 249, 278 మరియు 168గా నమోదైంది. ద్వారకలో సెక్షన్ 8 ఎక్యూఐ 212, నెహ్రూ నగర్‌లో 247, ఐజీఐ ఎయిర్‌పోర్ట్ (టి3) 247, రోహిణి 253, పూసా 242, ముండ్కా 264 వద్ద నమోదయ్యాయి. గరిష్ట ఉష్ణోగ్రత 23 డిగ్రీల సెల్సియస్ వద్ద స్థిరపడే అవకాశం ఉందని వాతావరణ కార్యాలయం పేర్కొంది.

కేంద్ర మాజీ మంత్రి ఇళంగోవన్ కన్నుమూత



చెన్నై : తమిళనాడు కాంగ్రెస్ నేత, కేంద్ర మాజీ మంత్రి ఈవీకేఎస్ ఇళంగోవన్ (73) శనివారం కన్నుమూశారు. ఆయన గతకొంతకాలంగా ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్నారు. నవంబర్ 13వ తేదీన ఎంఐఓటీ హాస్పిటల్‌లో చేరారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య కుమారుడు ఉన్నారు. 2023 ఫిబ్రవరిలో జరిగిన ఉప ఎన్నికల్లో .. ఈరోడ్ ఈస్ట్ నియోజకవర్గం నుంచి ఆయన అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆయన కుమారుడు తిరుమగన్ ఇవెర మృతిచెందిన నేపథ్యంలో అక్కడ ఉప ఎన్నిక నిర్వహించారు. ద్రావిడ ఉద్యమ నేత పెరియార్ ఈవీ రామస్వామి సోదరుడి మనవడే ఇళంగోవన్. చిన్న వయసులోనే ఇళంగోవన్ రాజకీయాల్లోకి వచ్చారు. 1984లో ఆయన తొలిసారి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 2004లో లోక్‌సభకు ఎన్నికయ్యారు. మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో ఆయన కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రిగా చేశారు. తమిళనాడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కూడా చేశారు.

సామూహిక లైంగికదాడి

- నెట్టింట వైరల్ • 8మంది నిందితులు అరెస్టు

చిరుపుంజి : దేశంలో లైంగికదాడి ఘటనలు ఆందోళనకరంగా మారాయి. ఓ యువతిని సామూహికంగా దారుణానికి పాల్పడమే కాదు.. ఆ ఘటన దృశ్యాలను సెల్ ఫోన్‌లో చిత్రీకరించి సోషల్ మీడియాలో షేర్ చేసిన ఉదంతం అసోంలో గత నెల జరిగింది. అయితే ఈ దృశ్యాలు పోలీసుల కంటపడటంతో వెంటనే 8మంది నిందితులను అరెస్టు చేశారు. దయచేసి ఈ దృశ్యాలను ఎవ్వరూ వైరల్ చేయొద్దు అని పోలీసులు అందరికీ విజ్ఞప్తి చేశారు. పోలీసుల కథనం మేరకు ..అసోం రాష్ట్రంలో గువాహటీలోని ఓ ఆలయ పరిసరాల్లో గత నవంబరు నెల 17వ తేదీన ఓ యువతిపై సామూహిక లైంగికదాడి జరిగింది. ఆ దశ్యాలను సెల్‌ఫోన్‌లో చిత్రీకరించిన నిందితులు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేశారు. అవికాస్తా వైరల్‌గా మారి పోలీసుల దష్టికి వెళ్లడంతో లైంగికదాడికి పాల్పడిన 8 మంది నిందితులను ఆరెస్టు చేశారు. మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు. అయితే, బాధితురాలు ఎవరు అనే విషయం తెలియాల్సి ఉంది. నిందితుల వయస్సు 18 నుంచి 23 ఏళ్ల మధ్య ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈ ఘటన సమయంలో నిందితులు మద్యం మత్తులో ఉన్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఈ సందర్భంగా ఆ వీడియోను సామాజికమాధ్యమాల్లో షేర్ చేయొద్దని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

ప్రతి గంటకు నీట మునిగి 30 మంది మృతి

డబ్ల్యూహెచ్‌ఓ నివేదిక



జెనీవా : గత కొన్ని సంవత్సరాలుగా నీటి ప్రమాదాల వల్ల మరణాలు ఎక్కువగానే సంభవిస్తున్నాయి. నీట మునిగి మృతి చెందారనే వార్తలు తరచూ వింటూనే ఉన్నాం. ఈ నేపథ్యంలో ఒక్క 2021 సంవత్సరంలో ప్రపంచవ్యాప్తంగా మూడు లక్షలమంది నీటిలో మునిగి చనిపోయినట్లు తాజాగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూహెచ్‌ఓ)నివేదిక తెలిపింది. ఈ లెక్కల్నిబట్టి చూస్తే.. బహుశా ప్రతి గంటకు 30 మంది నీటి ప్రమాదాల వల్ల చనిపోయారని డబ్ల్యూహెచ్‌ఓ అంచనా వేసింది. ఈ మేరకు శుక్రవారం (డిసెంబర్ 13) డబ్ల్యూహెచ్‌ఓ విడుదల చేసిన నివేదిక వెల్లడించింది. ప్రత్యేకించి తక్కువ ఆదాయం, మధ్యస్థ ఆదాయం గల దేశాల్లో ఈ ప్రమాదాలు 92 శాతం సంభవించాయని ఈ నివేదిక స్పష్టం చేసింది. ఇక 2021లో ఆగ్నేయాసియా దేశాల్లో (భారత్‌తో సహా)83 వేల మరణాలు సంభవించాయి. ఇవి మొత్తం మరణాలలో 28 శాతంగా ఉందని ఈ నివేదిక పేర్కొంది.

శుక్రవారం జెనీవాలో జరిగిన సమావేశంలో డబ్ల్యూహెచ్‌ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయసస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ నివేదికపై మాట్లాడారు. నీటి ప్రమాదాలపై దేశాలు అవగాహన పెంచుకోవడానికి, నివారణ వ్యూహాలకు సంబంధించి మార్గనిర్దేశం చేయడానికి, నీటి ప్రమాదాల కేసుల్ని ట్రాక్ చేయడానికి ఈ నివేదిక ఉపయోగపడుతుందని ఆంధోమ్ అన్నారు.

2000 సంవత్సరంలో ప్రపంచవ్యాప్తంగా భారత్‌తో సహా 139 దేశాల్లో నీటి ప్రమాదాలతో చనిపోయేవారి శాతం 38 శాతం తగ్గింది. 2000 కంటే.. 2021లో అంటే గడచిన ఇరవై ఏండ్లలో ఈ మరణాల నివారింపులో పురోగతి ఉన్నప్పటికీ.. వివిధ దేశాల మధ్య అసమానత ఉంది. యూరోపియన్ దేశాల్లో ఈ ప్రమాదాల్లో మరణించే వారి శాతం 68 శాతం, ఆగ్నేయాసియా దేశాల్లో 48 శాతం తగ్గినట్టు నివేదిక తెలిపింది.

ముఖ్యంగా చిన్నారులు, యువతే ఈ ప్రమాదాల్లో ఎక్కువగా చనిపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయసున్న చిన్నారుల మరణాల శాతం దాదాపు 24 శాతం ఉంది. ఇక 5-14 సంవత్సరాల మధ్య వయసులో గలవారు 19 శతం, టీనేజ్ అండ్ యూత్ 15-29 మధ్య వయసుగలవారు 14 శాతంగా ఉంది. భారత్‌లో 26 శాతం (30-44 మధ్య వయసు), 25 శాతం (18-29 వయసు), 17 శాతం (45-59 వయసు), 12 శాతం (0-13 వయసు), 10 శాతం (14-17), 10 శాతం (60 ఏండ్లకు పైబడినవారు)గా ఉంది.

ఎన్టీఆర్‌కు భారతరత్న సాధిస్తా

- వజ్రోత్సవ వేడుకల్లో ఏపీ సీఎం చంద్రబాబు
- 'తారక రామం' పుస్తకావిష్కరణ



విజయవాడ : నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్)కు భారతరత్న సాధిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కృష్ణా జిల్లా పెనమలూరు మండలం పోరంకిలో ఎన్టీఆర్ లిటరేచర్-సావనీర్ అండ్ వెబ్ సైట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలో ఆయన హాజరై ప్రసంగించారు. వేదికపై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 2025 ఎన్టీఆర్ క్యాలండర్, ఎన్టీఆర్ సినీ ప్రస్థానంపై రూపొందించిన 'తారక రామం' పుస్తకాన్ని ఏపీ సీఎం చంద్రబాబుతోపాటు మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్మరణీయుడుగా నిలిచిపోతారన్నారు. ఆయన స్ఫూర్తితో స్వర్ణాంధ్ర విజన్-2047 కల సాకారం చేసుకుందామన్నారు.సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్‌ది చెరగని ముద్ర అని కొనియాడారు. జాతీయ భావాలతో ప్రాంతీయ పార్టీ నడిపిన ఏకైక వ్యక్తి అని అన్నారు. చదువు కోసం విజయవాడకు రావడం, తల్లికి సాయంగా పాలు అమ్మడం, గుంటూరుకు వెళ్లి చదువుకున్న విషయాలు తనతో పంచుకునేవారని గుర్తు చేసుకున్నారు. 1945లో మద్రాసు రైలు ఎక్కాక ఎన్టీఆర్ జైత్ర యాత్ర ప్రారంభమైందన్నారు. నెలవారీ జీతం కోసమే ఆయన మొదట ఆలోచించారని,ఎన్టీఆర్‌కు ఎల్‌వి ప్రసాద్, నాగిరెడ్డి, చక్రపాణి సహకారంతో సినీ అవకాశాలు వచ్చాయన్నారు. సాంఘిక, పౌరాణిక, జానపద, చారిత్రక పాత్రల్లో ఆయన నటించి ప్రాణం పోశారని వివరించారు. 300 సినిమాల్లో నటించారని, సినీ రంగంలో ఆయన పోషించిన ఏ పాత్ర గొప్పతనం దానిదేనని తెలిపారు. పాత్రలో పరకాయ ప్రవేశం చేసేవారన్నారు. సినిమాలో 24 ఫ్రేమ్స్ చూపించిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని తెలిపారు. చిన్నరైతు బిడ్డ నుంచి తెలుగు సినీ చరిత్రలో ఎవరెస్టు శిఖరంగా ఎదిగి, పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే ముఖ్యమంత్రి కావడం చరిత్రలో ఎక్కడా జరగలేదన్నారు. ఇటు వెండితెర, అటు రాజకీయాలను ఏలిన ఏకైక నాయకుడు దేశ చరిత్రలో ఒక్క ఎన్టీఆర్ మాత్రమేనని పేర్కొన్నారు. మహిళలకు మొదటిసారి ఆస్తి హక్కు కల్పించింది ఆయనేనన్నారు. కూడు, గూడు, గుడ్డ నినాదం అమలు చేశారని తెలిపారు. రాజకీయాల్లో మహిళలకు రిజర్వేషన్లకు నాంది పలికారన్నారు. మండల వ్యవస్థ తీసుకొచ్చి పాలనా వికేంద్రీకరణకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. స్థానిక సంస్థల్లో ప్రత్యక్ష ఎన్నికలకు శ్రీకారం చుట్టారని, కిలో రూ.2 బియ్యం పథకం తెచ్చారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ మొదటి సినిమా మనదేశం విడుదలై 75 సంవత్సరాలు పూర్తయిందని తెలిపారు. ఎన్టీఆర్ తొలిసారి నటించిన మనదేశం చిత్రం విడుదలైన 75 ఏళ్లు అయిందని గుర్తు చేశారు. ఎన్టీఆర్ మొదటి సినిమా హీరోయిన్ కృష్ణవేణి 102 సంవత్సరాల వయసులోనూ ఈ వేడుకకు హాజరు కావడం ఎంతో గొప్పవిషయమన్నారు. అచ్చ తెలుగుదనానికి, ఆత్మగౌరవానికి అర్థం ఎన్టీ రామారావు అని పేర్కొన్నారు. రంగం ఏదైనా ఆయన అడుగు పెట్టిన ప్రతిదీ సువర్ణ అధ్యాయమేనని అన్నారు. చరిత్ర ఉన్నన్నాళ్లు ఆయన ఉంటారని పేర్కొన్నారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదలకు, కార్యదక్షతకు ఎన్టీఆర్ మారుపేరన్నారు. తెలుగు భాష ఔన్నత్యానికి రామారావు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ జయప్రద, సినీనటి ప్రభ, ఎన్టీఆర్ కుమారులు మోహనకృష్ణ, రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ అధ్యక్షులు టిడి. జనార్ధన్, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన సినీ ప్రముఖులను జ్ఞాపికలను అందించి సత్కరించారు.

ఆధార్ ఫ్రీ అప్‌డేట్..

- మరోసారి గడువు పెంపు

న్యూఢిల్లీ : ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు ముగియనున్న వేళ భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (ఉడాయ్) కీలక నిర్ణయం తీసుకుంది. ఈ గడువును మరోసారి పెంచుతున్నట్లు 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేసింది. 2025 జూన్ 14వ తేదీ వరకు.. అంటే ఏకంగా ఆరు నెలలు గడువు పెంచింది. దీంతో ఆధార్ కార్డులో చిరునామా మార్పులు చేసుకోవాలనుకునేవారు వెంటనే ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌డేట్ చేసుకోవచ్చు. యుఐడిఎఐ నిబంధనల ప్రకారం... ప్రతి పదేళ్లకోసారి ఆధార్‌కు సంబంధించిన వివరాలను అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. దీనికోసం ఆయా రుజువు పత్రాలు సమర్పించాలి. ఉచిత సేవలు 'మై ఆధార్' పోర్టల్ ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయి. పేరు, పుట్టిన తేదీ, చిరునామా వంటి మార్పులు చేర్పులు చేసుకోవచ్చు. ఉచితం గడువు ముగిశాక మునుపటిలాగే ఆధార్ కేంద్రాల్లో రూ.50 చెల్లించి అప్‌డేట్ చేసుకోవచ్చు.

15,547 కోట్ల యూపీఐ లావాదేవీలు



న్యూఢిల్లీ : యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ), ఈ ఏడాది జనవరి నుంచి నవంబర్ వరకు రూ.223 లక్షల కోట్ల విలువ గల 15,547 కోట్ల లావాదేవీలను పూర్తి చేసినట్లు ఆర్థిక మంత్రిత్వశాఖ శనివారం వెల్లడించింది. భారత్‌కు సంబంధించిన డిజిటల్ చెల్లింపుల విప్లవం ఇతర దేశాలకు కూడా వేగంగా విస్తరిస్తోంది. ప్రస్తుతం యూపీఐ... యూఏఈ, సింగపూర్, భూటాన్, నేపాల్, శ్రీలంక, ఫ్రాన్స్, మారిషస్ వంటి కీలక మార్కెట్లలో పనిచేస్తోంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) ద్వారా 2016లో ప్రారంభమైన యుపిఐ, ఒక మొబైల్ అప్లికేషన్‌తో బహుళ బ్యాంకు ఖాతాలను ఏకీకృతం చేయడం ద్వారా దేశానికి సంబంధించిన చెల్లింపుల వ్యవస్థలో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చింది. ఈ సిస్టం ద్వారా ఇబ్బందులు లేకుండా నిధుల బదిలీ, వ్యాపారులకు చెల్లింపులు, పీర్-టు-పీర్ లావాదేవీలను అనుమతినిస్తుంది. 2024, అక్టోబర్‌లో యుపిఐ (1,658 కోట్ల ఆర్థిక లావాదేవీలతో) రూ.23.49 లక్షల కోట్ల విలువ గల లావాదేవీలను ప్రాసెస్ చేసింది. 632 బ్యాంకులు యుపిఐ ప్లాట్‌ఫామ్‌కు అనుసంధానం కలిగి ఉన్నాయి.

దక్షిణ మధ్య రైల్వేకు ఆరు జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డులు



న్యూఢిల్లీ: దక్షిణ మధ్య రైల్వే (ఎస్‌సీఆర్) ఆరు జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డులు కైవసం చేసుకుంది. కేంద్ర విద్యుత్ శాఖ పరిధిలోని 'బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫీషియెన్సీ' నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీపాద్ వై.నాయక్ 'నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్' అవార్డులను ప్రదానం చేశారు. 2024లో అత్యుత్తమ ఎనర్జీ కన్జర్వేషన్ పద్ధతులను అవలంబించినందుకు ఈ అవార్డులను అందించారు. దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ బ్రిజ్ మోహన్ మీనాతో పాటు, రైల్వే చీఫ్ ఎలక్ట్రికల్ జనరల్ ఇంజినీర్ విష్ణుకాంత్, గుంతకల్ డివిజినల్ రైల్వే మేనేజర్ విజయ్ కుమార్ అవార్డులను అందుకున్నారు.

అవార్డులు, మెరిట్ సర్టిఫికెట్లు అందుకున్న రైల్వే డివిజన్లు ఇవే..

- హాస్పిటల్ సెక్టార్ విభాగంలో గుంతకల్ డివిజినల్ రైల్వే ఆస్పత్రి
- రైల్వే స్టేషన్ల విభాగంలో రేణిగుంట రైల్వే స్టేషన్ (ప్రథమ స్థానం)
- రైల్వే స్టేషన్ల విభాగంలో జమ్మికుంట రైల్వే స్టేషన్ (ద్వితీయ స్థానం)
- హాస్పిటల్ విభాగంలో లాలాగూడలోని సెంట్రల్ హాస్పిటల్‌కు మెరిట్ సర్టిఫికెట్
- రైల్వే స్టేషన్ల విభాగంలో హైదరాబాద్ రైల్వే స్టేషన్‌కు మెరిట్ సర్టిఫికెట్
- రైల్వే స్టేషన్ల విభాగంలో నిజామాబాద్ రైల్వే స్టేషన్‌కు మెరిట్ సర్టిఫికెట్

ఉద్యమ కాలం నాటి తెలంగాణ తల్లినే ఆరాధిస్తాం



- తెలంగాణ తల్లి విగ్రహాలను ప్రతి గ్రామంలోనూ ప్రతిష్టిస్తాం : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉద్యమకాలం నాటి నుంచి ఉన్న తెలంగాణ తల్లినే తాము ఆరాధిస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాలను గ్రామ గ్రామానా ప్రతిష్టించే కార్యక్రమం చేపడతామన్నారు. బతుకమ్మ అగ్రవర్ణాల పండుగ అన్న వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని తెలంగాణ జాతికి కాంగ్రెస్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ జాగృతి సంస్థ హైదరాబాద్ సోమాజి గూడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ.. తెలంగాణ తల్లిపై ప్రేమ లేనందునే సీఎం రేవంత్‌రెడ్డి రూపం మార్చారని విమర్శిం చారు. తల్లి చేతిలో బతుకమ్మను చూస్తే తెలంగాణ సమాజాన్ని చూసినట్టుంటుందన్నారు. మన అస్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో రేవంత్ రెడ్డి ఎక్కడా లేరని విమర్శించారు. సమావేశంలో వచ్చిన సూచనలు, సలహాల ఆధారంగా పలు తీర్మానాలు ఆమోదించామని చెప్పారు.

ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ.. బతుకమ్మ పూర్తిగా బహుజన కులాల పండుగ అన్నారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణపై జరిగిన దాడి కన్నా ఇప్పుడు ఎక్కువగా జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కోదండరామ్‌ను జేఏసీ చైర్మెన్‌ను చేసింది, కేసీఆర్‌ను నాయకుడిని చేసింది తెలంగాణ తల్లే అని వివరించారు. ఎమ్మెల్సీ వాణిదేవి మాట్లాడుతూ.. శిల్ప శాస్త్రం ప్రకారం కేసీఆర్ తెలంగాణ తల్లి విగ్రహాన్ని తయారు చేయించారని తెలిపారు. తెలంగాణ తల్లి గొప్పగా ఉండాలి.. కానీ బీదగా ఉండొద్దన్నారు. కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వి.ప్రకాశ్ మాట్లాడుతూ.. చేతి గుర్తు కోసం తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను మాయం చేశారని ఆరోపించారు. బీసీ కమిషన్ మాజీ చైర్మెన్ వకుళాభరణం కృష్ణమోహన్ మాట్లా డుతూ.. తెలంగాణ తల్లి ఒక ప్రతిమ కాదు సంస్కృతిక వైభవానికి ప్రతీక అని అన్నారు. తెలంగాణకు కాంగ్రెస్ ప్రభుత్వం గొప్ప పేరు తేకున్నా పర్వాలేదు కానీ ఉన్న వైభవాన్ని తొలగిం చొద్దని సూచించారు. తెలంగాణ సాంస్కృతిక ఉద్యమానికి ఎమ్మెల్సీ కవిత నాయకత్వం వహించాలని ప్రతిపాదించారు. ప్రముఖ రచయిత్రి గోగు శ్యామల మాట్లా డుతూ.. తెలంగాణ తల్లి అంటే రాష్ట్ర అస్తిత్వమని చెప్పారు. బ్రాహ్మణ పరిషత్ మాజీ చైర్మెన్, రిటైర్డ్ ఐఏఎస్ కేవీ రమణాచారి మాట్లాడుతూ.. దేవతామూర్తిలా ఉన్న తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం దారుణమన్నారు. తెలంగాణ తల్లి రూపకర్త బీవీఆర్ చారి మాట్లాడుతూ.. మనిషి శరీర నిర్మాణానికి వెన్నుపూస ఎంత ముఖ్యమో రాష్ట్రానికి బతుకమ్మ చిహ్నం అంతే ముఖ్యమని తెలిపారు. తెలంగాణ తల్లి దేవతా మూర్తిగా ఉండాలని కేసీఆర్ భావించారని, కేసీఆర్ సుదీర్ఘంగా చర్చలు జరిపి.. ఎంతో ఆలోచించి తెలంగాణ తల్లి రూపాన్ని తయారు చేయించారని వివరించారు. జమాతే ఇస్లామీ హింద్ అధినేత హమీద్ మహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ.. ఉద్యమంలో నుంచి పుట్టిన తెలంగాణ తల్లిని మార్చడం సరికాదన్నారు.

ఆమోదించిన తీర్మానాలు: "ఒక చేతిలో జొన్నకర్ర, మరొక చేతిలో బతుకమ్మ ఉన్న తెలంగాణ తల్లి వైభవంపై పద్యాలు, కవితలు రచించి పుస్తకాలు వెలువరిస్తాం. నోట్ బుక్స్, రైటింగ్ ప్యాడ్స్ అన్నింటిపై తెలంగాణ తల్లిని ముద్రించి పిల్లలకు ఇచ్చే ప్రయత్నం చేస్తాం. తెలంగాణ తల్లికి ఆరాధనతో కార్యక్రమం మొదలుపెట్టే సంప్రదాయాన్ని ఇక ముందూ కొనసాగిస్తాం. ప్రస్తుతం రేవంత్ రెడ్డి రూపొందించిన విగ్రహానికి కాంగ్రెస్ మాతగా నామకరణం చేస్తూ తీర్మానం" అని కవిత వివరించారు.

బొగ్గు నాణ్యతా ప్రమాణాలు పాటించండి

- జీఎంలకు సింగరేణి సీఎమ్‌డీ ఆదేశాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



బొగ్గు నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూనే, రోజుకు కనీసం 2.7 లక్షల టన్నుల ఉత్పత్తి, రవాణాను మార్చి 31వ తేదీ వరకు సాధించాలని అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లకు (జీఎం) సింగరేణి సీఎమ్‌డీ ఎన్ బలరామ్ ఆదేశించారు. శనివారం హైదరాబాద్ సింగరేణిభవన్ నుంచి ఆయన అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమీక్షా సమావేశం నిర్వహించారు. లక్ష్యాల సాధనలో వెనుకబడి ఉన్న ఏరియాలు ఛాలెంజింగ్‌గా పనుల్ని చేపట్టాలని చెప్పారు. బొగ్గు నాణ్యత తగ్గితే వినియోగదారుల విశ్వాసాన్ని కోల్పోతామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగియటానికి ఇంకా 108 రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందనీ, ఈ సమయాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎప్పటికప్పుడు రైల్వే అధికారులతో సంప్రదిస్తూ వినియోగదారులకు సకాలంలో బొగ్గు అందచేయాలని సూచించారు. విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత రాకుండా, తగినంత బొగ్గును అందజేయాల్సిన బాధ్యత సింగరేణిపై ఉందన్నారు. సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణరావు, జి.వెంకటేశ్వర్‌రెడ్డి, హైదరాబాద్ జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ ఎస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ కొరియా అధ్యక్షుడి అభిశంసన

- అధికారాలు, విధులు నిలిపివేత
- అధ్యక్ష అధికారాలను స్వీకరించిన ప్రధాని

సియోల్ : దక్షిణ కొరియా అధ్యక్షులు యూన్ సుక్ యోల్‌పై శనివారం ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానం పార్లమెంట్‌లో ఆమోదం పొందింది. జాతీయ అసెంబ్లీ ఈ తీర్మానాన్ని 204-85తో ఆమోదించింది. అభిశంసన తీర్మానం ఆమోదం పొందడంతో యూన్ సుక్ యోల్ అధ్యక్ష అధికారాలు, విధులను తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రధానమంత్రి హన్ డక్ సూ అధ్యక్ష అధికారాలను స్వీకరించారు. యూన్‌ను అధ్యక్షుడిగా తొలగించాలా.. లేదా అధికారాలను పునరుద్ధరించాలా అనే విషయాన్ని రాజ్యాంగ న్యాయస్థానం నిర్ధారించనుంది. అయితే దీని కోసం న్యాయస్థానానికి 180 రోజుల గడవు ఉంటుంది. అదే విధంగా ఒకవేళ యూన్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తే నూతన అధ్యక్షున్ని ఎన్నుకోవడానికి 60 రోజుల్లో జాతీయ ఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుంది. శనివారం తీర్మానం ఆమోదం పొందడంతో అభిశంసనకు గురైన మూడో దక్షిణ కొరియా అధ్యక్షుడిగా యూన్ నిలిచారు.



ర్యాలీలో పాల్గొన్న పోతినేని సుదర్శన్‌రావు, ఇతర నాయకులు



సీపీఐ(ఎం) హన్మకొండ జిల్లా 2వ మహాసభలో మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, వేదికపై నేతలు

పోరాటాలే మార్గం..

హామీలు నెరవేర్చని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- ఎమ్మెల్యేలు లేకున్నా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అనేక సమస్యలు పరిష్కారం
- ఎర్రజెండా నాయకత్వంలోనే భూపోరాటాలు : రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని
- హసన్‌పర్తిలో పార్టీ హనుమకొండ జిల్లా మహాసభ, భారీ ప్రదర్శన

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చే పరిస్థితిలో లేవని, ఎర్రజెండా నాయకత్వంలో పోరాడితేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సీపీఐ(ఎం) హన్మకొండ జిల్లా రెండో మహాసభ శనివారం హసన్‌పర్తి మండల కేంద్రంలో ప్రారంభమైంది. తొలుత ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శుభమస్తు గార్డెన్‌లో జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి అధ్యక్షత జరిగిన బహిరంగ సభలో తమ్మినేని ప్రసంగించారు. అంతర్జాతీయ రాజకీయాలను వివరించారు. హన్మకొండ నగరంలో జరిగిన భూ పోరాటం అత్యంత కీలకమైనదన్నారు. భూ పోరాటం ఇంకా ముగియలేదని, మనం వేసిన గుడిసెలను నాశనం చేయడానికి నాటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం, పోలీసులు తీవ్రంగా శ్రమించారని అన్నారు. ఎర్రజెండా నాయకత్వంలో పోరాడి గుడిసెలను కాపాడుకోగలిగారన్నారు. ఈ పోరాటంలో ఎంతో మంది నాయకులు జైలు పాలయ్యారని, దాడులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఇంకా అక్రమ కేసులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్బంధాలను ఎదుర్కొని ఈ పోరాటాలను కొనసాగిస్తున్న అందరికీ అభినందనలు తెలిపారు.

సీపీఐ(ఎం)కు ఎమ్మెల్యేలు, ఎంపీలు లేకపోయినా పోరాటాలతోనే సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. నాడు వైఎస్ రాజశేఖరరెడ్డి అధికారంలోకి రాకముందు గుడిసెవాసులందరికీ పట్టాలిస్తామని చెప్పి సీఎం అయ్యాక పట్టించుకోకపోవడంతో మళ్లీ భూ పోరాటం చేశామని గుర్తు చేశారు.

అందులో భాగంగానే ముదిగొండలో జరిగిన పోరాటంలో ఏడుగురు అమరవీరులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పోరాటం నేపథ్యంలోనే 70 ఎకరాలలో పట్టాలకు సంబంధించి జీవోలను సాధించినట్టు తెలిపారు.

కేంద్ర విధానాల పట్ల అప్రమత్తత అవసరం : పోతినేని సుదర్శన్‌రావు



కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల పట్ల అప్ర మత్తంగా వుండాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. 10 ఏండ్ల పాలనలో మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగించారన్నారు. నూతన ఆర్థిక విధానాల అమలు అనంతరం 20 ఏండ్ల తరువాత కూడా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. అంతర్జాతీయ రాజకీయాలను పరిశీలిస్తే పలు దేశాల్లో కమ్యూనిస్టులు అధికారంలోకి వస్తున్నారన్నారు. ఎర్రజెండా నాయకత్వమే సమస్యలను పరిష్కరిస్తోందన్నారు. ఈ సభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవరెడ్డి, జి.ప్రభాకర్‌రెడ్డి, ఎం.చుక్కయ్య, రాగుల రమేష్, వాంకుడోతు వీరన్న, గొడుగు వెంకట్, గుమ్మడిరాజుల రాములు, డి.తిరుపతి, దీప, మంద సంపత్, ఓరుగంటి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన బీఆర్‌ఎస్

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని తమ్మినేని అన్నారు. కుటుంబపాలనతో ప్రజలు విసిగిపోయారని, కోట్లాది రూపాయల అవినీతి జరిగిందని అన్నారు. కేసీఆర్ వైఫల్యాలే ఆయన్ను ఓడించాయన్నారు.

లగచర్ల ఫార్మాసిటీ రద్దు ఎర్రజెండా విజయమే..

సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్ల ఫార్మాసిటీ రద్దు ఎర్ర జెండా విజయమేనని తమ్మినేని తెలిపారు. లగచర్లకు ముందు వికారాబాద్‌లో ఫార్మాసిటీ కోసం 30 వేల ఎకరాలను నాటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సీపీఐ(ఎం) రైతులను సమీకరించి పోరాటం చేయడంతో అది ముందుకు సాగలేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక తన నియోజకవర్గంలోని లగచర్లలో 3 వేల ఎకరాల్లో ఫార్మాసిటీ నిర్మాణానికి జీవోలిచ్చారని చెప్పారు. దీన్ని అక్కడి గిరిజన రైతులు వ్యతిరేకించారన్నారు. సీపీఐ(ఎం), వామపక్షాల పోరాటంతోనే ఫార్మా సిటీని ప్రభుత్వం వెనక్కు తీసుకుం దని గుర్తు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ రూ.7.50 లక్షల కోట్లు అప్పు చేసి పోయాడనే సాకుతో.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం సరికాదన్నారు. ఈ ఏడాదిలో సీఎం రేవంత్‌రెడ్డి రూ.8 వేల కోట్ల అప్పు చేశారని చెప్పారు. గతంలో మునుగోడు ఉప ఎన్నికలో వామపక్షాల మద్దతు అడిగిన సందర్భంలో పోడు వ్యవసాయానికి పట్టాలిస్తేనే మద్దతిస్తామని చెప్పడంతో కేసీఆర్ ప్రభుత్వం 4 లక్షల ఎకరాల పోడుకు పట్టాలిచ్చిందని గుర్తు చేశారు.

'ఉపాధి' వేతనాలు పెంచాలి

పార్లమెంటరీ ప్యానెల్ సిఫారసు



న్యూఢిల్లీ : దేశంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ) కింద తక్కువ వేతనాలను పార్లమెంటరీ ప్యానెల్ ఎత్తి చూపింది. ఉపాధి వేతనాలను పెంచాలని సూచించింది. ప్రస్తుత ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ఇది ఉండాలని వివరించింది. ఈ మేరకు గ్రామీణాభివృద్ధి విభాగాన్ని కోరింది. "పట్టణమైనా, గ్రామమైనా.. ద్రవ్యోల్బణం, జీవన వ్యయం అనేక రెట్లు పెరిగింది. ఇది అందరికీ సుస్పష్టం" అని వివరించింది. ఇప్పటికీ, ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ కింద నోటిఫై చేసిన వేతన రేట్ల ఆధారంగా చాలా రాష్ట్రాల్లో రోజుకు దాదాపు రూ.200 అనేది.. అవే రాష్ట్రాల్లోని ఆధిక లేబర్ రేట్లకు తగ్గట్టుగా లేదని పార్లమెంటరీ ప్యానెల్ వివరించింది. గ్రామీణాభివృద్ధిపై కాంగ్రెస్ ఎంపీ సప్తగిరి శంకర్ ఉలక నేతృత్వంలోని ప్యానెల్ ఈ విషయాలను లేవనెత్తింది. దీనివల్లే పలు రాష్ట్రాల్లో వేతనాల్లో అసమానతలు మరొక ఆందోళనకరమైన అంశమని ప్యానెల్ నివేదిక పేర్కొన్నది. స్త్రీ, పురుషులకు సమాన పనికి, సమాన వేతనాన్ని అందించాలని రాజ్యాంగంలోని ఆర్టికల్ 39 క్లాజ్ (డి)ని ఉటంకించింది. పని దినాల సంఖ్యను 100 నుంచి 150కి పెంచాలని సూచించింది. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ కింద వేతనాలను గత ఏప్రిల్‌లో సవరించారు. ఇది పలు రాష్ట్రాల్లో నాలుగు నుంచి పది శాతం మధ్య పెంపును చూసింది. ఈ పథకం కింద హర్యానాలో అధికంగా రూ.374, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్‌లలో అత్యల్పంగా రూ.234గా లభిస్తున్నాయని ప్రభుత్వ నోటిఫికేషన్ ఒకటి వివరిస్తున్నది. కరోనా లాంటి విపత్కర సమయంలో అనేక రంగాలు కుదేలయ్యాయి. అలాంటి సమయంలో పని దొరకక ఇబ్బందులు పడుతున్న గ్రామీణ భారతాన్ని ఉపాధి హామీ పథకం కొంత వరకు ఆదుకోగలిగింది. ఎంతో మందికి ఉపాధిని చూపెట్టింది. కరోనా మహమ్మారి వంటి కష్ట కాలం లోనూ జీవితాన్ని నెట్టుకురావటానికి తోడ్పాటు నందించింది. వలసకార్మికులకు దారిని చూపెట్టింది. అయితే, కేంద్రంలో మోడీ సర్కారు అధి కారంలోకి వచ్చినప్పటి నుంచీ ఈ పథకాన్ని చిన్న చూపు చూస్తున్నది మోడీ సర్కారు. బడ్జెట్‌లో కోతలు, చెల్లింపుల్లో ఆంక్షలు, తక్కువ పని దినాలు, వేతనాలు వంటివి ఈ పథకం మీద ఆధారపడే లక్షలాది మందిని ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తున్నాయని సామాజికవేత్తలు కొన్ని గణాంకాలను ఉటంకి స్తున్నారు. కేంద్రంలోని మోడీ సర్కారు ఈ విషయంలో ఇప్పటికైనా సానుకూల వైఖరితో వ్యవహరించాలని, పార్లమెంటరీ ప్యానెల్ సూచన లను పాటించి వేతనాలను పెంచాలని సూచిస్తున్నారు.

సినిమా వాళ్లకు చట్టాలు వర్తించవా?

బీసీ సంక్షేమ సంఘం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సినిమా వాళ్లకు చట్టాలు వర్తించవా అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. ప్రముఖ నటులు అల్లు అర్జున్ అరెస్ట్ సక్రమమేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సినిమా చూడడానికి వెళ్లిన మహిళ ప్రాణాలను బలి తీసుకున్న వారిని చట్ట ప్రకారం అరెస్ట్ చేస్తే పెద్ద బొబ్బలు పెడుతున్న రాజకీయ పార్టీల నాయకులు, సినిమా నటులు, ఆమె చనిపోయినప్పుడు ఎందుకు ఖండించలేదని నిలదీశారు. దేశంలో పేదవారికి ఒక చట్టం, ధనవంతులకు ఇంకో చట్టం ఉంటుందా? చెప్పాలని డిమాండ్ చేశారు. మరో నటుడు మోహన్‌బాబు కవరేజీ కోసం వెళ్లిన మీడియా వ్యక్తిపై అకారణంగా దాడి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. చట్ట ప్రకారం ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



సీపీఐ(ఎం) పంజాబ్ రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక

కార్యదర్శిగా సుఖ్విందర్ సింగ్ సెఖోన్

ఘనంగా 24వ రాష్ట్ర మహాసభలు

న్యూఢిల్లీ : సీపీఐ(ఎం) పంజాబ్ రాష్ట్ర కార్యదర్శిగా సుఖ్విందర్ సింగ్ సెఖోన్ తిరిగి ఎన్నికయ్యారు. సీపీఐ(ఎం) 24వ పంజాబ్ రాష్ట్ర మహాసభ జలంధర్‌లోని దేశ్ భగత్ యాద్గార్ హాల్‌లో జరిగింది. సీనియర్ ప్రతినిధి సీతాల్ సింగ్ సంఘా జెండాను ఆవిష్కరించారు. సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు నీలోత్పల్ బసు, అశోక్ ధావలే ఆధ్వర్యంలో ప్రతినిధులు అమరవీరుల స్తూపం వద్ద నివాళు లర్పించారు. ఈ మహాసభలో 23 జిల్లాలలోని 21 జిల్లాలతో పాటు చండీగఢ్ (కేంద్ర పాలిత ప్రాంతం) నుంచి మొత్తం 239 మంది ప్రతినిధులు, పరిశీలకులు పాల్గొన్నారు. ఆహ్వాన కమిటీ చైర్మెన్, అడ్వకేట్ గురిక్వాల్ సింగ్ ధిల్లాన్ స్వాగతోపన్యాసం చేశారు. కామ్రేడ్స్ భూపిందర్ సాంబర్, బుద్ధదేవ్ భట్టాచార్య ఇతర నాయకులకు నివాళులర్పిస్తూ గురుదర్శన్ సింగ్ ఖాస్పూర్ సంతాప తీర్మానాన్ని సమర్పించారు.

సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ ధావలే మహాసభను ప్రారంభిస్తూ గొప్ప స్వాతంత్ర్య సంగ్రామం నుంచి ఖలిస్తానీ వేర్పాటువాదులపై పోరాటం, ఢిల్లీలో సంవత్సరం వరకు సాగిన చారిత్రాత్మక రైతుల ఉద్యమం వరకు పంజాబీ ప్రజల పోరాట, త్యాగాల అద్భుతమైన చరిత్రను వివరించారు. ప్రస్తుత అంతర్జాతీయ, జాతీయ సవాళ్లను ఆయన వివరించారు. సామ్రాజ్యవాదం, జియోనిజానికి వ్యతిరేకంగా పోరాటాన్ని ఉధృతం చేయాలని, అలాగే కార్పొరేట్ అనుకూల, మతతత్వ నయా ఫాసిస్ట్ ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ పాలనకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అందుకోసం ప్రజల బహుళతర పోరాటాలు, అన్ని వామపక్ష, లౌకిక శక్తుల బలమైన ఐక్యత, సీపీఐ(ఎం), వామపక్షాల స్వతంత్ర బలాన్ని పెంపొందించుకోవడం అత్యంత ప్రాముఖ్యమైనదని అన్నారు. మోడీ పాలనలోని నయా ఉదారవాద విధానాల ఫలితంగా పంజాబ్, దేశంలోని రైతులు, కార్మికులు, ప్రజల సమస్యలు తీవ్రమవుతున్నాయని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు నీలోత్పల్ బసు అన్నారు. పంజాబ్ ప్రజా వాస్తవాలను గుర్తుచేసుకుంటూ, పార్టీ కార్యకర్తలు క్షేత్రస్థాయిల్లోకి వెళ్లి పనిచేయాలని సూచించారు. సభాక్తతో కూడిన ఈ సమయంలో గ్రామీణ ప్రజలకెక్కి ఆ ఎర్ర జెండా అని, తమ పోరాటాలు, భావజాలం అనేక రెట్లు బలోపేతం కావాలని ఆయన ప్రతినిధులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యుడు సుఖ్విందర్ సింగ్ సెఖోన్ రాజకీయ, నిర్మాణ నివేదికను ప్రవేశపెట్టారు. చర్చలో 34 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. కొన్ని చేర్పుల తర్వాత నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించారు. రైతులు, వ్యవసాయ కార్మికులకు రుణమాఫీ, కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ)కు చట్టబద్ధమైన హామీ, ఉపాధి ఆధారిత విద్య విద్యార్థి సంఘాల ఎన్నికల పునరుద్ధరణ, ప్రజాస్వామ్య మానవ హక్కుల పరిరక్షణ, మహిళలపై నేరాలు, మాదక ద్రవ్యాల మహమ్మారి తదితర సమస్యలపై పదమూడు తీర్మానాలను మహాసభ ఆమోదించింది. ఈ సమావేశం 36 మంది సభ్యులతో కూడిన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. సుఖ్విందర్ సింగ్ సెఖోన్‌ను మూడోసారి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నారు. నలుగురు సభ్యుల రాష్ట్ర కంట్రోల్ కమిషన్‌ను కూడా ఎన్నుకున్నారు. లెఫ్టినెంట్ సింగ్ తగ్గర్... పంజాబ్‌లోని కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రపై పంజాబీలో ఒక సమగ్ర పుస్తకాన్ని రాశారు. రాష్ట్ర మహాసభలో ఆ పుస్తకాన్ని విడుదల చేశారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- చర్చలకు పిలిచి సమ్మె విరమింపజేయాలి : సీఎం రేవంత్‌రెడ్డికి జూలకంటి లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం నాయకులను చర్చలకు పిలవాలని, సమ్మెను విరమింపజేసేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శనివారం ఆయన లేఖ రాశారు. సమగ్ర శిక్షలో కాంట్రాక్టు విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, పేస్కేల్ ఇవ్వాలని సమ్మె చేస్తున్నారని గుర్తు చేశారు. జిల్లాస్థాయిలో ఏపీవో, సిస్టం అనలిస్టు, టెక్నికల్ పర్సన్లు, ఆపరేటర్లు, డీఎంఎంటీ, మెసెంజర్లు, మండల స్థాయిలో ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ఐఈఆర్‌పీఎస్, మెసెంజర్లు, స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో సీఆర్‌పీలు, పాఠశాల స్థాయిలో పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లు (ఆర్ట్, పీఈటీ, వర్క్ ఎడ్యుకేషన్), కేజీబీవీ/ యూఆర్‌ఎస్‌లలో స్పెషల్ ఆఫీసర్లు, పీజీసీఆర్టీలు, సీఆర్టీలు, పీఈటీలు, ఏఎన్‌ఎం, అకౌంటెంట్లు, క్రాఫ్ట్, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్లు, కుక్, వాచ్ ఉమెన్, స్వీపర్లు, స్కావెంజర్లుగా 18 ఏండ్లుగా అతి తక్కువ వేతనాలకే పనిచేస్తున్నారని వివరించారు. ఎందు గడుస్తున్నా ఒకే వేతనం తప్ప పెరుగుతున్న నిత్యావసరాల అనుగుణంగా వేతనాలను పెంచడం లేదని తెలిపారు. కనీసం ఆరోగ్య కార్డులు, మహిళలకు ప్రసూతి సెలవులు, జీవిత బీమా, చనిపోయిన ఉద్యోగి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా, అర్హులైన వారికి ప్రత్యామ్నాయ ఉద్యోగం వంటి చట్టబద్ధ సౌకర్యాలు అమలు కావడం లేదని పేర్కొన్నారు. వారంతా ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారని వివరించారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వారి సమస్యలను పరిష్కరిస్తామంటూ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వానికి ఎన్ని విజ్ఞప్తులు చేసినా పట్టించుకోకపోవడంతో ఆందోళనతో నిరవధిక సమ్మెకు పూనుకున్నారని తెలిపారు. సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించి వారిని రెగ్యులరైజ్ చేయాలని, పేస్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీమా సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.25 లక్షలు ఇవ్వాలని, ప్రభుత్వ నియామకాల్లో వెయిటేజీ కల్పించాలని కోరారు. రీఎంగేజ్ విధానాన్ని రద్దు చేయాలని, ఇతర న్యాయమైన సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని సూచించారు.

కోల్‌కతాలో మళ్లీ నిరసనలు షురూ..

కోల్‌కతా : ఆర్‌జీకర్ ఆస్పత్రివైద్య విద్యార్థిని లైంగికదాడి, హత్య కేసులో ఇద్దరు కీలక నిందితులకు బెయిల్ ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ కోల్‌కతాలో వివిధ ప్రాంతాల్లో శనివారం నిరసన ర్యాలీలు నిర్వహించారు. వైద్యులు, వామపక్షాలు, కాంగ్రెస్ నేతృత్వంలో ఈ ర్యాలీలు జరిగాయి. ఈ కేసులో న్యాయం చేయడంలో సీబీఐ విఫలమైందని, అలాగే పశ్చిమ బెంగాల్‌లోని టీఎంసీ ప్రభుత్వానికి, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి మధ్య 'మౌన ఒప్పందం' ఉందని విమర్శించారు. రవీంద్ర సదన్ నుంచి నిజాం ప్యాలెస్‌లోని సీబీఐ కార్యాలయం వరకూ కాంగ్రెస్ ర్యాలీ నిర్వహించింది. అభియోగాలు మోపడంలో సీబీఐ అసమర్థత కారణంగానే ఇద్దరు నిందితులకు బెయిల్ వచ్చిందని కాంగ్రెస్ ఆరోపించింది. నిజాం ప్యాలెస్ లోకి ప్రవేశించడానికి కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. కరుణామయి నుంచి సాల్ట్ లేక్‌లోని సీజీఓ కాంప్లెక్స్ వరకూ ఎస్‌యూసీఐ (కమ్యూనిస్టు) కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. కాలేజ్ స్ట్రీట్ ప్రాంతంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. పశ్చిమ బెంగాల్ జూనియర్ డాక్టర్స్ ఫ్రంట్ (డబ్ల్యూబీజేడీఎఫ్) ఆధ్వర్యంలో కరుణామయి నుంచి సాల్ట్ లేక్ ప్రాంతంలోని సీజీఓ కాంప్లెక్స్‌లోని మరో సీబీఐ కార్యాలయం వరకు ర్యాలీ జరిగింది. ఇందులో వందలాది మంది పాల్గొన్నారు. అలాగే ఈ ర్యాలీలో బాధితురాలి తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు. 'మేము న్యాయం కోసం పోరాడుతాం, ఇది మా హక్కు' బాధితురాలి తల్లి స్పష్టం చేశారు. ఆర్‌జీకర్ ఆస్పత్రికి చెందిన జూనియర్ డాక్టర్‌పై దారుణానికి ఒడిగట్టిన కేసులో సదరు ఆస్పత్రి మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్, పోలీసు అధికారి అభిజిత్ మండల్‌కు కూడా శుక్రవారం సీల్దాహ్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. 90 రోజుల వ్యవధిలో వీరిపై ఛార్జిషీట్ దాఖలు చేయడంలో సీబీఐ విఫలం కావడంతో కోర్టు ఈ బెయిల్ మంజూరు చేసింది.

ఓపెన్ ఏఐ వేగు సుచిర్ బాలాజీ అనుమానాస్పద మృతి

శాన్‌ఫ్రాన్సిస్కో : చాట్‌జీపీటీ మాతృసంస్థ ఓపెన్ ఏఐ వేగు సుచిర్ బాలాజీ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. శాన్‌ఫ్రాన్సిస్కోలోని తన నివాసంలో విగతజీవిగా కనిపించారు. నవంబర్ 26వ తేదీన ఆతను మరణించగా, ఆ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ మేరకు తాజాగా అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ప్రాథమిక విచారణ అనంతరం ఇది ఆత్మహత్య అని పోలీసులు భావిస్తున్నారు. ఓపెన్ ఏఐ ఆపరేషన్లు, అనుసరిస్తున్న విధానాలు ఆందోళనకరంగా ఉన్నట్టు గతంలో తన రీసెర్చ్ ద్వారా బాలాజీ వెల్లడించారు.

మోడీని తొలగించండి

- మణిపూర్‌లో ప్రభుత్వ ప్రేరేపిత హింసను ఆపేయండి
- ఢిల్లీలో ఒక బీజేపీ ఎమ్మెల్యే నిరసన
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఆగ్రహం

న్యూఢిల్లీ : మణిపూర్‌లో రావణకాష్టంలా రగులుతున్న హింసను ఆదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాన్ని ఎండగడుతూ ఆ రాష్ట్రానికి చెందిన శాసనసభ్యులు రాజధానిలోని జంతర్ మంతర్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే నిరసన చేపట్టిన ప్రతిపక్ష సభ్యులో, హక్కుల కార్యకర్తలో కాదు...సాక్షాత్తు పాలక బీజేపీకి చెందిన ఎమ్మెల్యేనే. మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో మైనారిటీ కుకీ జాతికి చెందిన ఏడుగురు బీజేపీ ఎమ్మెల్యేల కుటుంబసభ్యులు, వీరందరూ నల్ల మాస్కులు ధరించి నిరసన తెలిపారు. తమ డిమాండ్లు కేంద్రానికి తప్ప అందరికీ తెలిసినవేనని, అవి చాలా స్పష్టంగా ఉన్నాయని ఓ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. గత 19 నెలలుగా కేంద్ర ప్రభుత్వం తమను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 'మోడీని తొలగించండి', 'గిరిజనులు, మైనారిటీల గోడు పట్టదా', 'మణిపూర్‌లో ప్రభుత్వ ప్రేరేపిత కార్యక్రమాన్ని ఆపేయండి' అని రాసివున్న బ్యానర్లను వారు ప్రదర్శించారు. ప్రధాని మోడీని కలుసుకునేందుకు గతంలో అనేక ప్రయత్నాలు చేశామని, అయితే తమ అభ్యర్థనను ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానితో సమావేశమయ్యేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌కు మాత్రమే అనుమతి లభించిందని, అది కూడా కేవలం పదిహేను నిమిషాల పాటు మాత్రమే జరిగిందని వారు తెలిపారు.





సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా మహాసభల సందర్భంగా చౌటుప్పల్‌లో ప్రజానాట్యమండలి వీధి నాటకోత్సవాలు... ప్రసంగిస్తున్న ఉమ్మడి రాష్ట్ర మాజీ కార్యదర్శి దేవి, రాష్ట్ర కార్యదర్శి కట్ట నర్సింహా



విద్వేష 'మూర్తి'

సంపాదకీయం

మన రాజ్యాంగానికి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా పార్లమెంటులో చర్చ జరుగుతోంది. బయటనేమో రాజ్యాంగ ఉల్లంఘనలు, వ్యతిరేక ఆచరణలూ విరివిగా కొనసాగుతున్నాయి. ఈ ఉల్లంఘనలు వ్యక్తులో, కొందరు సంఘ వ్యతిరేకులో చేస్తున్నది కాదు. రాజ్యాంగాన్ని రక్షించాల్సినవారే. మొన్న మొన్నటి వరకూ రాజకీయ నాయకులూ, కొన్ని పార్టీలూ ఈ పనిచేస్తున్నాయనుకున్నాం. కానీ, ఇప్పుడు ఎవరైతే రాజ్యాంగం ప్రకారం ఈ దేశ ప్రజలందరికీ న్యాయం జరిగేట్లు చూడాల్సిన బాధ్యతల్లో ఉన్న న్యాయమూర్తులే ఈ ఉల్లంఘనలకు పాల్పడటం విపరీత పరిణామం. అలహాబాదులో విశ్వహిందూ పరిషత్ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాజ్యాంగ వ్యతిరేక వ్యాఖ్యలు చేశారు.

> **అసలు ఒక మతం కోసం, దాని రక్షణ, సేవ కోసం పనిచేస్తున్న సెక్టేరియన్ సంస్థ నిర్వహించే సమావేశానికి న్యాయమూర్తి హాజరుకావడమే సరికాదు. కోర్టుల్లో, చట్టసభల్లో చర్చించబడుతున్న అంశాలపై బహిరంగంగా న్యాయమూర్తులు మాట్లాడటం న్యాయ విలువలకు సంబంధించిన పెద్ద సమస్య. రాజ్యాంగంపై ప్రమాణం చేసి వచ్చినవారు, లౌకిక, ప్రజాస్వామిక రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా మాట్లాడటం అంటే రాజ్యాంగంపై దాడిగానే భావించాలని, ఇది ఆందోళనకర విషయమని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకరత్ చేసిన వ్యాఖ్య వాస్తవిక ప్రతిస్పందనే.**

ఇది చాలా తీవ్రమైందిగా పరిగణించాల్సి ఉంది. అందుకనే ఆ న్యాయమూర్తిని తొలగించడానికి రాజ్యసభ సభ్యులు, సభ సెక్రటరీ జనరల్‌కు అభిశంసన నోటీసునూ అందించారు.

ప్రధానంగా జస్టిస్ యాదవ్ మాట్లాడిన మాటల్లో ముఖ్యమైనది. "ఈ దేశం, ఇక్కడ నివసిస్తున్న 'మెజారిటీ' కోరికల ప్రకారం నడుస్తుంది. ఇది చట్టం" అన్నాడు. మెజారిటీ కోరికల ప్రకారం న్యాయమూర్తులు, చట్టాలు, న్యాయాలు పనిచేస్తే ఇక రాజ్యాంగం ఎందుకు? న్యాయానికీ మెజారిటీకి సంబంధం ఉందా! ఇది ఒక న్యాయమూర్తికి ఉండాల్సిన ఆలోచనేనా! అప్పుడు బలహీనవర్గాలు, మైనారిటీ వర్గాల హక్కులు, న్యాయం కోల్పోవలసిందేనా! మతమార్పిడులు, యూనిఫారమ్ సివిల్ కోడ్, వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లులు మొదలైన అంశాలపై చర్చించే వీహెచ్‌పీ సమావేశంలో న్యాయమూర్తి ప్రసంగం చేయటమే, న్యాయ వ్యవస్థ విలువలను మంటగలపడమైతే, ఇలాంటి వ్యాఖ్యలు చేయటం మరీ దారుణం.

మెజారిటీ ప్రజల కోసమే పాలనా, న్యాయము కొనసాగాలని కోరుకునే వాళ్లు మతపరంగా ప్రజలలో విషబీజాలను నాటాలనీ, విద్వేషాలను రెచ్చగొట్టాలనీ, విభజించాలనీ ప్రయత్నిస్తున్నారని వేరే చెప్పాల్సిన పనిలేదు.

మెజారిటీ ప్రకారమే ఏ న్యాయమైనా అన్నపుడు, మహాభారత యుద్ధమే గుర్తుకు వచ్చింది. అందులో కౌరవులు వందమంది. పాండవులు ఐదుగురే. వందమంది మెజారిటీ కదా! వారు చెప్పినట్లే పరిపాలన సాగాలంటే రాజ్యం వారికే చెందేది. కానీ కృష్ణుడు పాండవుల పక్షం చేరి న్యాయం కోసం పాటుపడ్డాడని భారత కథ చెప్పే నీతి. భారత రామాయణాలు, భగవద్గీత గురించి తరచూ మాట్లాడే సంఘ్ పరివారం, వీటి నుండి ఏమీ నేర్చుకోరా? మత ఆవలంబకుల సంఖ్యను ఆధారం చేసుకుని న్యాయమూ, పరిపాలన చేయటం, మనం ఏర్పరచుకున్న రాజ్యాంగానికి వ్యతిరేకమయినవి. మెజారిటీ ప్రకారమే నడవాలని మనం ఇక్కడ కోరుకుంటున్నామంటే పక్కన బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై జరుగుతున్న వివక్షతల్ని దాడుల్ని సమర్థిస్తామా? అది ఆటవిక న్యాయమే అవుతుంది. చట్టం బహుసంఖ్యాకులకు అనుకూలంగా పనిచేస్తే అల్ప సంఖ్యాకుల హక్కులకు, స్వేచ్ఛకు, న్యాయానికి అవకాశమే ఉండదని చెప్పటం రాజ్యాంగ విరుద్ధం.

అంతేకాదు, దేశంలోని జస్టిస్ యాదవ్ మాట్లాడుతూ జంతువుల వధను చూస్తూ పెరిగే పిల్లలు సహనం, కరుణ కలిగి ఉండరని మాంసాహారులందరిపైన తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. పర్సనల్ లా పేరుతో పెళ్లిళ్లు, సంప్రదాయాలు అంటే కుదరదనీ మాట్లాడారు. ఈ దేశంలో జంతువులను వధించి విదేశాలకు మాంసాన్ని ఎగుమతి చేస్తున్న వారిలో ఎక్కువమంది మెజారిటీగా ఉన్న మతస్తులే ఉన్నారన్న విషయం జస్టిస్‌కు తెలియకపోవడం విచారకరం. మాంసాహారులు, మాంసం విక్రయించే వాళ్లు కరుణ, సహనం లేని వాళ్లవుతారనే పాఠం ఆ స్థాయి న్యాయమూర్తి నుండి రావడం మన దౌర్భాగ్యం. అసలు ఒక మతం కోసం, దాని రక్షణ, సేవ కోసం పనిచేస్తున్న సెక్టేరియన్ సంస్థ నిర్వహించే సమావేశానికి న్యాయమూర్తి హాజరుకావడమే సరికాదు. కోర్టుల్లో, చట్టసభల్లో చర్చించబడుతున్న అంశాలపై బహిరంగంగా న్యాయమూర్తులు మాట్లాడటం న్యాయ విలువలకు సంబంధించిన పెద్ద సమస్య. రాజ్యాంగంపై ప్రమాణం చేసి వచ్చినవారు, లౌకిక, ప్రజాస్వామిక రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా మాట్లాడటం అంటే రాజ్యాంగంపై దాడిగానే భావించాలని, ఇది ఆందోళనకర విషయమని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకరత్ చేసిన వ్యాఖ్య వాస్తవిక ప్రతిస్పందనే. న్యాయ వ్యవస్థను కూడా మతతత్వంతో నింపుతున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ విద్వేష విభజన ప్రచారానికి కారణం. తరతరాలుగా వస్తున్న మతసామరస్యత, సహనం, భిన్నత్వంలో ఏకత్వం మన భారతీయ వారసత్వం. దీన్ని విచ్ఛిన్నం చేయటమేకాక, రాజ్యాంగాన్ని కూడా ధ్వంసం చేయాలని పూనుకోవడం దుర్మార్గమైనది. రాజ్యాంగం అమలులోకి వచ్చిననాడే సంఘ్ పరివార్‌శక్తులు, అంబేద్కర్ రాజ్యాంగం మాకు సమ్మతం కాదని స్పష్టంగానే ప్రకటించారు. మనుధర్మ శాస్త్రమే మా రాజ్యాంగమనీ సెలవిచ్చారు. అట్లాంటి వారు 75 ఏండ్ల రాజ్యాంగాన్ని భక్షిస్తారు కాని రక్షించలేరు. అందులో భాగమే జస్టిస్ వ్యాఖ్యలు. ప్రజలే దీన్ని తిప్పికొట్టాలి.

జమిలి పాట... రాజ్యాంగానికి పోటు



తెలకపల్లి రవి

పార్లమెంటు ఉభయసభలూ ప్రస్తుతం అతి కీలకమైన రెండు అంశాలను చర్చకు తలపెట్టాయి. ఇందులో ఒకటి నడుస్తుండగా మరొకటి నిర్ణయం కావలసి వుంది. ఇంకొకటి మోడీ ప్రభుత్వం సోమవారం బిల్లురూపంలో తీసుకు రానున్నది. నిజానికి ఈ మూడు పరస్పర సంబంధం లేనివేమీ కాదు. నేడు,రేపు తీసుకుకొస్తామంటున్న మార్పులు, చేర్పులు గానీ రాజ్యాంగ మూలస్ఫూర్తికి పూర్తి విరుద్ధమైనవి. వాటిని జనంతో మింగించేందుకే ఏవో వేడుకలు, ఉత్సవాలు, చర్చలు అంటూ మాయనాటకం నడిపిస్తున్నారు. అదానీకి సంబంధించిన ఆరోపణలతో సహా పలు కీలకాంశాలు దాటవేసేందుకు కూడా ఈ ప్రహసనం తీసుకొచ్చారని చెప్పాలి. మోడీ హయాంలో రాజ్యాంగంపై దాడి గురించి తీవ్ర విమర్శలు వచ్చాయి గనకే ఈ సారి ప్రమాణస్వీకారం తరుణంలో దానికి నమస్కార నాటకంతో ప్రారంభించారు. పార్లమెంటు గోడలపై మాత్రం రాజ్యాంగంలో ఎక్కడా చెప్పని సెంగాల్‌ను ప్రతిష్టించారు.ప్రభుత్వం తరపున లోక్‌సభలో చర్చలో పాల్గొన్న సీనియర్ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ రాజ్యాంగంలో నిబంధనలను గురించి గాక ఏకగ్రీంగా ప్రకటించిన రాజ్యాంగ ప్రతిని ప్రశ్నిం చడంతో మొదలు పెట్టారు.రాముడు సీత విగ్రహాలతో ఏవో మతచిహ్నాలు వుంటేవాటిని లేకుండా చేశారని ఆరెస్సెస్ చిరకాల ఆరోపణలు సభలో వల్లెవేశారు.రాజ్యాంగ నిర్మాతలు కోవిదులైన వారిని గౌరవించకపోగా దాంట్లో భారతీయత ఏమాత్రం లేదని తిట్టిపోసిన ఆరెస్సెస్ భావ ప్రవక్తలైన వినాయక దామోదర సావర్కార్, జనసంఘ్ వ్యవస్థాపకుడైన శ్యాంప్రసాద్ ముఖర్జీ వంటివారి పేర్లు జపించారు. మత రాజకీయాలను ఆనాడే తిరస్కరించిన భగత్‌సింగ్‌ను తమ ఖాతాలో వేసుకుని మాట్లాడారు. ఇందిరాగాంధీ కుటుంబాన్ని విమర్శించే పేరిట నాటి కాంగ్రెస్ నాయకత్వాన్ని స్వాతంత్ర్య పోరాట విలువలను తిరస్కరించే బీజేపీ-ఆరెస్సెస్ బాణీయే ఈ చర్చలో అడుగడుగునా గోచరిస్తున్నది. మరోవైపు కాంగ్రెస్,ఎస్పీ, సీపీఐ(ఎం) తదితర పార్టీలు ప్రజాస్వామ్యం, లౌకిక విలువలు, రాష్ట్రాల హక్కులు, సామాజిక న్యాయం వంటి అంశాలకు హాని కలుగుతున్న తీరును ప్రస్తావిస్తే వారికి మహా కంటగింపుగా వుంటున్నది. అడుగడుగునా అడ్డుతగులుతూ చర్చను రచ్చగా మారుస్తున్నది. కాంగ్రెస్ తరపున వయనాడ్ నుంచి ఎన్నికై వచ్చిన ప్రియాంక గాంధీ తొలి ప్రసంగం కూడా ఈ అంశంపైనే కావడం విశేషం. మొత్తం చర్చకు ప్రధాని మోడీ సమాధానమిస్తారంటున్నారు గనక ఆయన ఏం సుభాషితాలు, ఎలా వుంటాయో వేచిచూడాల్సిందే.

జమిలి జుమ్లా

ఇప్పటికే కేంద్ర క్యాబినెట్ జమిలి ఎన్నికల బిల్లుకు ఆమోదం తెలిపింది గనక సోమవారం నాడు న్యాయశాఖామంత్రి అర్జున్‌సింగ్ మేఘావాల్ దాన్ని సభలో ప్రవేశపెడతారని ప్రకటించారు.ఈలోగా వీలైన ప్రతిచోటా బీజేపీ- ఎన్‌డిఎ నాయకులు దానికి మద్దతు ప్రకటిస్తూ కొత్త కొత్త సిద్ధాంతాలు తీసుకొస్తున్నారు.తెలుగు రాష్ట్రాల వరకూ చూస్తే ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగుదేశం జమిలిని బలపరుస్తున్నదని స్పష్టంగా ప్రకటించారు. ఇప్పుడు బిల్లు ఆమోదించినా 2029లోనే శాసనసభ ఎన్నికలు జరుగుతాయని ఆయన కొత్త సవరణ ప్రకటించారు. మరోవంక దీనిపై స్పష్టమైన వైఖరి తీసుకోని వైసీపీ మాత్రం రాజ్యాంగ కోణం కన్నా తమకు తొందరగా మళ్లీ ఎన్నికలు వస్తాయన్న ఆనందంతో పొంగిపోతున్నది. తెలంగాణలో బీఆర్‌ఎస్ కూడా సూటిగా స్పందించకుండా మరింత స్పష్టత రావాలని చెబుతున్నది. కానీ వాస్తవానికి రేవంత్ సర్కారు గడువుకు ముందే తొలగిపోవాలనే హడావుడి వారిలో తొంగిచూస్తున్నది. ప్రాంతీయ పార్టీలుగా ఈ మూడూ సమాఖ్య విధానానికి, రాజ్యాంగ స్ఫూర్తికీ పూర్తి విరుద్ధమైన ఈ మార్పును గట్టిగా వ్యతిరేకించాల్సింది పోయి ఎన్నికలు రావడం మేలనే తాత్కాలిక దృష్టితో మాట్లాడటం దురదృష్టకరం. చంద్రబాబు బిల్లు ఆమోదించినా ఎన్నికలు రాబోవని నమ్మకంగా చెబుతున్నారంటే మోడీతీరు, ఆరెస్సెస్-బీజేపీ రాజకీయాలు ఆయనకు తెలి యవనా? ఎన్డీయేలో చేరేనాటికే వారి విధానాలు ఇలానే వుంటాయని చంద్రబాబు వంటివారికి బాగా తెలుసు. ఏమైనా అధికారం కోసం మోడీతో రాజీపడి ఆయన హుకుంలను ఆమోదించక తప్పదని తలవంచుతున్నారు. బీజేడీ, అకాలీదళ్, ఎఐడిఎంకె, లోక్‌జనశక్తి వంటివి బలపర్చాయని నివేదిక చెబుతున్నది. బీఆర్‌ఎస్, ముస్లింలీగ్, నేషనల్ కాన్ఫరెన్స్,వైసీపీ, టీడీపీ వంటివి అధికారికంగా సమాధానమివ్వలేదట. డిఎంకె, ఆప్, ఎస్పీ వంటి ప్రాంతీయ పార్టీలతో పాటు కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ, బీఎస్పీ, ఎస్పీ వంటివి గట్టిగా వ్యతిరేకిస్తున్నాయి. చిన్నాపెద్ద కలిపి 32 పార్టీలు బలపరుస్తుంటే 15 వ్యతిరేకిస్తున్నాయని లెక్క చెబుతున్నారు. గతంలో కొంతబలపర్చిన పార్టీలు కూడా ఇప్పుడు వ్యతిరేక వైఖరి తీసుకున్నాయని, దీనిపై నివేదికను ఇచ్చిన కమిటీ అధ్యక్షుడు, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ వెల్లడించారు.గురువారం నాడు ఈ నివేదికను ఆమోదించిన కేంద్ర క్యాబినెట్ ఆ దిశలో ముందుకుపోవాలని నిర్ణయించింది. ఇందుకు సభలో ఎన్డీయే సంఖ్యాబలం సరిపోతుందా? అనేది ఒకటైతే రాజ్యాంగపరంగా ఇది చెల్లుతుందా? అనేది మరొకటి.



> **దేశానికి రాష్ట్రపతి అంటే రాజకీయ పార్టీలకతీతంగా రాజ్యాంగ బాధ్యతలు నిర్వహించినట్టు లెక్క. అలాంటి వారికి తదుపరి కాలంలో మరో బాధ్యత అప్పగించడం గతంలో ఎరగనిది. కానీ మోడీ సర్కారు మాజీ సిజెఐలతో పాటు రాష్ట్రపతులను కూడా రంగంలోకి దింపడం చూస్తున్నాం. 2023లో విడుదల చేసిన ఉన్నత స్థాయి కమిటీ నియామకం ఉత్తర్వు 11019/3/23లో కోవింద్‌కు జమిలి ఎన్నికల నిర్ణయం అమలును చర్చించమన్నారే గాని సిఫార్సు కోసం ఆ కమిటీని వేయలేదు. పైన చెప్పుకున్న రాజ్యాంగ నిబంధనలకు ఇది పూర్తి వ్యతిరేకమైన నిర్ణయం.రాజ్యాంగం 75(3)అధికరణం లోక్‌సభ పదవీకాలాన్ని,164(1) శాసనసభల పదవీ కాలాన్ని విడివిడిగా పేర్కొంటున్నది.**

మాజీ రాష్ట్రపతి సేవలు

దేశానికి రాష్ట్రపతి అంటే రాజకీయ పార్టీలకతీతంగా రాజ్యాంగ బాధ్యతలు నిర్వహించినట్టు లెక్క. అలాంటి వారికి తదుపరి కాలంలో మరో బాధ్యత అప్పగించడం గతంలో ఎరగనిది. కానీ మోడీ సర్కారు మాజీ సిజెఐలతో పాటు రాష్ట్రపతులను కూడా రంగంలోకి దింపడం చూస్తున్నాం. 2023లో విడుదల చేసిన ఉన్నత స్థాయి కమిటీ నియామకం ఉత్తర్వు 11019/3/23లో కోవింద్‌కు జమిలి ఎన్నికల నిర్ణయం అమలును చర్చించమన్నారే గాని సిఫార్సు కోసం ఆ కమిటీని వేయలేదు. పైన చెప్పుకున్న రాజ్యాంగ నిబంధనలకు ఇది పూర్తి వ్యతిరేకమైన నిర్ణయం.రాజ్యాంగం 75(3)అధికరణం లోక్‌సభ పదవీకాలాన్ని,164(1)శాసనసభల పదవీ కాలాన్ని విడివిడిగా పేర్కొంటున్నది. సభ రెండు సమావేశాల మధ్య వ్యవధి ఆరునెలలకు మించి వుండరాదంటున్నది. 83(2) లోక్‌సభ విషయంలోనూ, 172(1)శాసనసభల విషయంలోనూ ఇతరేతరంగా రద్దు కాకపోతే మాత్రమే అయిదేళ్ల పదవీ కాలం అంటున్నాయి తప్ప కాలపరిమితి లేదు.వీటిలో దేనికి దానికి స్వంత అస్తిత్వం ఏర్పాటు ముగింపు రద్దు అవకాశాలున్నాయి.83వ అధికరణం లోక్‌సభ కాలపరమితిని, 85 రద్దు అవకాశాన్ని చెబితే 172వ అధికరణం శాసనసభ గడువునూ 174రద్దునూ చెబుతున్నాయి. రాష్ట్రాలకు అద నంగా 356 కింద రాష్ట్రపతి రద్దు చేసే మరో అధికరణం వుంది. ఆ తర్వాత ఆరుమాసాల లోపు మరోసభ సమావేశం కావాలని వుంది. దీని అర్థమేమి టంటే రాజ్యాంగ నిర్మాతలు కృత్రిమంగా సభలను పొడగించాలని గానీ, ప్రజల ఆమోదం లేకుండా పాలన నడిపించాలని గానీ ఎంతమాత్రం కోరు కోలేదు. పైగా 1967 వరకూ లోక్‌సభ, శాసనసభల ఎన్నికలు ఒకేసారి జరిగాయంటే దానికి కారణం కాంగ్రెస్ గుత్తాధిపత్యం వుండటమే.తర్వాత కాలంలోనూ ప్రతిపక్ష ప్రభుత్వాలను కేంద్రం నిరంకుశంగా రద్దుచేయడం వల్లనే రెంటికీ మధ్య అంతరం వచ్చింది. భవిష్యత్తులో కూడా ప్రభుత్వాలు, కూటములు అయిదేళ్లు తప్పక కొనసాగుతాయనే గ్యారంటీ వుందా?కానీ ఆ పేరిట కృత్రిమంగా పొడగించడం అంటే ప్రజల ఆమోదం లేని పాలన రుద్దడమే.

అంతా ఒకే పెత్తనమా?

ఒకే దఫా ఎన్నికల వల్ల రూ. 5వేల కోట్లు ఆదా అవుతాయని, జీడీపీ పెరుగుతుందని తాడూ బొంగరం లేని కథలు చెబుతున్నారేగానీ బాధ్యత లేని పాలన వల్ల ఎన్ని వేల కోట్లు దారితప్పుతాయో వేరే చెప్పాలా? ఒక చిన్నఇంట్లో అందరి పెండ్లిళ్లు, అందరి చదువులు ఒకేసారి జరగవు గానీ ఇంత పెద్ద దేశంలో అన్ని ఎన్నికలు ఒకేసారి జరగాలనడం ఏం తర్కం? ఏం ఇంగితం? కేంద్రంలో ప్రభుత్వాలు నాలుగుసార్లు కూల్చిపోయాయి. మరో రెండుసార్లు ముందే ప్రధాని ఎన్నికలకు వెళ్లారు. మరి ఇలాంటి సమయాల్లో అన్ని రాష్ట్రాల్లో అనవసరంగా సభల రద్దు ఖర్చు తగ్గిస్తుందా, పెంచుతుందా?ఈ దేశాన్ని రాష్ట్రాల కలయిక అని రాజ్యాంగం చెబుతుందే గానీ కేంద్రీకృత ఏకరూప అని చెప్పడం లేదే? ప్రపంచ బ్యాంకు లేదా అంతర్జాతీయ పెట్టుబడి చెప్పే ప్రపంచీకృత విధానాలు ఒకే విధంగా అమలు చేసే ఏకీకృత మార్కెట్‌గా రుద్దడం కోసమే దీనిపై ఇంత హడావుడి. ఆదే విధంగా ఏకరూప మెజార్టీ మతతత్వ నిరంకుశత్వంతో రాష్ట్రాలను మండలాల స్థానిక సంస్థల స్థాయికి దించే సంఘపరివార్ కుట్ర కూడా. అందుకే మలిదశలో స్థానిక సంస్థల ఎన్నికలను కూడా ఈ పరంపరలో కలపడమంటే అర్థం అదే. ఒకే పన్ను, ఒకే రేషన్, ఒకేచట్టం, ఒకే విద్య, ఒకే మతం, ఒకే బీజేపీ, ఒకే మోడీ అన్నదాని పరాకాష్ట. వీరు ఇది అధ్యక్ష తరహా పాలనను రుద్దే ప్రయాణంలాంటిదే. అలా రాజ్యాంగం రెండుసార్లు మార్చుకున్న శ్రీలంక వంటి ఇరుగుపొరుగు దేశాలు కూడా మళ్లీ వెనక్కు రావలసి వచ్చింది. ప్రపంచంలో భారత దేశంలా ఇన్ని భాషలు, విభిన్నతలు గల దేశాలు వే ళ్లమీద లెక్కపెట్టదగినన్ని కూడా లేవు. అటు మార్కెట్, ఇటు మతతత్వం అవసరాల కోసం ఆరాటపడటమే గానీ చిన్నవీ పెద్దవీ కలిపితే 28 రాష్ట్రాలు గల ఈ దేశంలో ఇది ఆచరణ సాధ్యం కూడా కాదు. స్థిరత్వం జపం వాస్తవంలో మరింత అస్థిరతకూ మరింత ఆర్థిక భారానికి దారితీస్తుంది. 15 రాజ్యాంగ సవరణలు చేయాలి. రాష్ట్రాల్లోనూ ఆమోదించాలి. ఇందుకు లోక్‌సభలో 362 కావలసివుంటే 299 ఎంపీల మద్దతు మాత్రమే వుంది. ఎటూ చేరనివారు 19. ఇక రాజ్యసభలో 164 మంది మద్దతు కావాలంటే 125 బలం మాత్రమే వుంది.24 మందిది ఆటూ ఇటు కాని మధ్యే మార్గం. ఈ పొందికలో తుదిఫలితం ఏంటనేది ఒకటైతే రాష్ట్రాలలో చాలాచోట్ల ఎన్డీయే అధికారంలో లేదు.కనుక పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందడం కూడా గగనమే. అందుకే పార్టీలను తిప్పుకునే పథకాలు, కుట్రలూ కూడా జరుగుతాయి.ఏమైనా రాష్ట్రాల హక్కులనూ ప్రజల ఎన్నుకునే హక్కును కూడా కాపాడుకోవడం ఇక్కడ కీలక సవాలు.

జగదీప్ ధంకర్

ఇక రాజ్యసభ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం నోటీసు కూడా ఈ పరిణామాల కొనసాగింపే. ఎందుకంటే రాజ్యసభ మౌలికంగా రాష్ట్రాల సభ.(రాజ్యం అంటేరాష్ట్రం)కానీ జగదీప్ ధంకర్ వచ్చాక రాజును మించిన రాజభక్తుడిలా మోడీని మించి ఆరెస్సెస్‌ను కీర్తించడం, ప్రతిపక్షాల పీకనొక్కడం నిత్యకృత్యమైంది.దీన్ని నిరసించిన ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గేతో సహా ప్రతివారితో వాదనలు పెట్టుకుని అవమానిస్తున్నారు. కనుకనే అనివార్యంగా ఆయనపై అవిశ్వాసం నోటీసునిచ్చాయి.దానిపైన కూడా తగాదా పెట్టుకోవడం ధంకర్‌కే చెల్లింది. అయితే ఆ తీర్మానాన్ని అనుమతిస్తారా లేక ఏవో సాకులతో నిరాకరిస్తారా? అనే సందేహాలున్నాయి. లౌకిక ప్రతిపక్షాలు మోడీ సర్కారు కుట్రలకూ, ఒత్తిళ్లకు తలవంచకుండా ఐక్యంగా నిలబడితే ఈ కుట్రలను ఛేదించడం సాధ్యమవు తుంది. ఏమైనా పార్లమెంటు ఎన్నికల తర్వాత రాజకీయంగా తీవ్రమవుతున్న ఘర్షణనే పార్లమెంటు ప్రతిబింబిస్తున్నదని చెప్పాలి. ■

నిటారుగా...



జంధ్యాల రఘుబాబు
9849753298

వానరులనుండి మానవులుగా మారే క్రమంలో నిటారుగా నిలబడడం ఒక ముఖ్య ఘట్టం. అలా నిలబడడం జరిగాకనే తమ ముందరి కాళ్లు చేతులుగా మారాయన్న సంగతి మరువరాదు. దాని వెనుక ఎన్నోఏండ్ల శ్రమ, పట్టుదల ఉన్నాయి. ఏ అతీతశక్తి వల్లనో, దేవుడి దయ వల్లనో మానవులుగా అవతరించలేదన్నది డార్విన్ చెప్పిన సూత్రం. దాన్నే స్టీఫెన్ హాకింగ్ లాంటి అపర మేధావులు కూడా. ఎ.ఐ వల్ల కూడా కాదని ఇప్పుడు చెప్పుకోవచ్చు. ఆ ఎ.ఐ నే కాదు దేవుడిని సృష్టించింది కూడా మనిషేనని మరువరాదు. ఇప్పుడు ఆ దేవుడిని ఎ.ఐని కూడా సమృద్ధిగా వాడుకుంటే కాని కాలం గడవని కాలం.

'ఆయన ఎత్తిన తల దించడండి, ముక్కుసూటిగా పోతాడండి, ఆయన వ్యక్తిత్వం నిటారుగా ఉంటుందండి' అన్న మాటలు దండిగా వింటూ ఉంటాం. ఇదంతా కూడా నిటారుగా నిలబడ్డం వచ్చాకనే వచ్చాయన్నది మరచిపోకూడదు. ఇప్పుడంటే మెటోలూ, మెట్రో లైనర్లు, ఎక్స్‌ప్రెస్సులు, ఓలాలు, ఊబర్లు వచ్చాయి కాని రోడ్డు రవాణా సంస్థ బస్సులు, సెట్విన్ బస్సులు మాత్రమే ఉన్నకాలంలో మనం నిటారుగా నిలబడితేనే మనక్కాస్త స్థలం దొరికేది. పక్క స్టాపులోనో అలాంటివి ఇంకా రెండో మూడో పోయినా కనో చిక్కే అవకాశమున్న సీటు పట్టుకోవడా నికి వంగి రెడీగా ఉండేవాళ్లు తప్ప నిలబడ్డ వాళ్లందరూ నిటారుగా నిలబడాల్సిందే. లేకపోతే పడిపోవడమో, పడిపోవడానికి స్థలం లేకపోతే పక్కనున్న ప్యాసెంజర్లతో తిట్లు తినడం జరుగుతుంది. అలా నిటారుగా నిలబడడానికి కారణం మన వెన్నెముక. అసలు మనిషి వెన్నెముకే మిగతా జంతువుల వెన్నెముకలతో పోలిస్తే చాలా బలహీనమైనదని చెబుతారు. అలాంటి వెన్నెముక గల మనుషులు నిటారుగా నడవగలిగారంటే గొప్ప విషయమే మరి. జీవితంలోని చాలా సందర్భాల్లో అలా నిటారుగా నిలవగల టడం మరింత గొప్ప విషయం. 'మేము ఓడిపో యినా కాని, కష్టకాలంలో ఉన్నా కాని నిటారుగా నిలబడ్డ ధైర్యం మాది' అని ఒకాయనంటే 'మీకంటే నిటారుగా ఉంటాం భై కుతుబ్ మీనార్ లాగా, ఈఫిల్ టవర్ లాగా' ఉంటామని బుకాయించవచ్చు. ముందే అనుకున్నట్టు మీరే కాదు 'మేము కూడా నిటారుగా నిలబడ్డాము' అని ఇంకొకరంటే, ఆ... మాకన్నీ తెలుసులే మీరు బ్రిటిష్ వారికి వంగి వంగి సలాములు చేసినప్పుడు ఈ నిటారు ఎక్కడికి పోయింది అంటే మాత్రం అవతలవైపు నుండి ఉష్..గప్‌చుప్ అని మెల్లగా జారుకోవచ్చు. జారుకునే ముందు మీరు ఫలానా మోసగాళ్లను దేశమెలా దాటించారో మాకూ తెలుసు అనంటే, ఆ మాకూ తెలుసు అలాంటి మీ లిస్టు మా దగ్గర కూడా ఉంది అన్నాక ఎముక లేని నాలుక నిటారుగా నిలబడదని వీళ్లా జారుకోవచ్చు.



కరువురోజుల్లో నా సంసారాన్ని నేను ఎలాగో లాక్కొచ్చాను అన్నాడట ఓ ప్రబుద్ధుడు. నీ సంసారాన్ని నీవు నడపడం కూడా ఓ పెద్ద విషయమా అనుకొనుంటారు అతని చుట్టూ ఉన్న వాళ్లు. నిన్నెలా కాపాడుకుంటావో నీ సంసారాన్ని కూడా అలాగే కాపాడుకోవడం మానవుల కనీస బాధ్యత. దాన్ని ఏదో గొప్పగా చేసి, గొప్పగా చెప్పి, ఇంకెంతగానో గొప్పగా అందరి ముందూ తనని తాను చిత్రించుకోవడం చూస్తే నవ్వొస్తుంటుంది ఆయా సందర్భాల్లో. ఉద్యోగం రాక ముందు నేనెంత కష్టపడ్డానో అని ఒకరు చెబితే, ఉద్యోగమొచ్చినాక తానెంత క్రమశిక్షణగా ఉన్నదీ ఇంకొకరు చెబుతారు. ఇంకొందరు తామెన్ని ఉద్యోగాలు చేసిందీ, ఎన్ని కష్టాలు పడ్డదీ కథలు కథలుగా చెబుతారు, అఫ్ కోర్స్ వినేవాళ్లుంటే ముందు చేయవలసింది చూడు, చేసింది తరువాత చెబుదువు అని వాళ్ల బాస్ అనొచ్చు. అసలు మా బాస్ ఇంకా పూర్తి కాని పనుల గురించే మాట్లాడుతాడు కాని అయిపోయిన పనుల గురించి, నేను బాగా చేసిన పనులగురించి ఒక్కమాటా అనడు అని వాపోతుంటారు. ఈ ప్రపంచం ఎప్పుడూ ముందుకే పోతుంటుంది కాని ఏ ఆదిత్య మూడొందల అరవై తొమ్మిది మాదిరిగా వెనక్కిపోదని మొదట గ్రహించాలి.

ఇక కష్ట కాలం గురించి కూడా కొన్ని మాటలు. ఎన్నికల్లో ఓడిపోయిన వాళ్లు, అధికారానికి దూరంగా ఉన్నవాళ్లు చెప్పే మాటే ఇది. 'ఇప్పుడు మనం కష్టకాలంలో ఉన్నాము' అని. ఒక అర్థం కాని విషయమే మిటంటే అధికారంలో లేని విషయం బాధాకరమే కాని అది కష్టకాలమెలా అవుతుంది అని మా మిత్రుడితో మాట్లాడుతూ అనుకున్నాము. అధికారమే పరమావధిగా పనిచేసే వాళ్లు ఆ అధ్కారాన్ని కోల్పోయి తాము కష్ట కాలంలో ఉన్నామని చెబుతుంటారు. ఈ కష్టకాలంలో మమ్మల్ని ఆదరించిన ప్రజలకు తప్పకుండా మళ్లీ అధికారంలోకి వచ్చాక మేలు చేస్తామని, ప్రజలు కూడా ఆ "మేలు" తమకు చేయాలని, అంటే తమను తిరిగి పైన కూచో బెట్టుకునే బాధ్యత తీసుకోవాలనీ చెబుతుంటారు. పాపం వాళ్లు నిజంగా ఎంత కష్టపడుతున్నారు అని కన్నీళ్లత్తుకునే జనం కూడా మన చుట్టూ ఉన్నారు. 'నువ్వు నాకు నచ్చావ్' లో సునీల్ లాగా, 'అవుతారు సార్ మీరు ముఖ్యమంత్రి తప్పకుండా అవుతారు' అన్నా అనొచ్చు.

అయినా నిజాం నవాబుపై పోరాటం చేసేటప్పుడు నిటారుగా నిలబడిందెవరు, ఆ తరువాత కూడా ప్రజాపక్షం వహించింది, వహిస్తున్నది ఎవరు అన్న విషయాలు మాత్రం అందరికీ తెలుసు. అసలు వాళ్లజెండా, అజెండా ఎప్పుడు ప్రజల వైపే నిటారుగా నిలబడుతుంది అని కూడా అందరికీ తెలుసు. ■

కేరళలో 'బాల' వికాసం



భూపతి వెంకటేశ్వర్లు
9490098343

పాఠశాలలంటే? ఏడంతస్తుల భవనాలు, ప్రహరీ గోడలు, ఖరీదైన స్కూల్ యూనిఫామ్స్ కాదు. మానవ జీవితాలను తీర్చిదిద్ది, జాతి భవిష్యత్తును రూపొందించే జీవన నిలయాలు, చైతన్య కేంద్రాలు. మానవీయ విలు వల్ని పాదుకొలిపే ఆధునిక దేవాలయాలు. అలాంటి విద్యా విధానం కేరళ రాష్ట్రంలో ప్రత్యక్షంగా అధ్యయనం చేశాం.అక్టోబర్ 30,31న కోజికోడ్‌లో కేరళ బాల సంఘం ఏడో రాష్ట్ర మహాసభల సందర్భంగా సౌహార్ద సందేశకులుగా వెళ్లాము. అక్కడ ప్రపంచమంతా ఒకే కుటుంబమనే విశ్వజనీన భావనకు పట్టం కడతారు. చదువులే కాదు, ఆటాపాటలతో పాటు జీవిత పాఠాలను నేర్పుతారు. తరగతి గదుల్లోనే నిజమైన పౌరులను తీర్చిదిద్దుతారు.

మనిషి తత్వం, ప్రేమతత్వం, సోదరత్వం తోటివారికి తోడ్పడాలన్న ధృఢసంకల్పంతో ఏర్పడినదే కేరళ బాలసంఘం. స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, జాతీయోద్యమ స్ఫూర్తితో ఉచిత ఆహారం, బస్సు సౌకర్యం, కుల, మత, ప్రాంత, భాష లింగ వివక్ష లేని ప్రపంచ శాంతి, ప్రకృతి పర్యావరణ ఎజెండాగా, ఆకలి, అనారోగ్యం, పేదరికం, నిరుద్యోగం, సంపూర్ణ అక్షరాస్యత దిశగా.. బాలల హక్కుల్ని వివరిస్తూ అడుగులు వేసింది. పల్లెల్లో ఉన్న ప్రతి పిల్లవాడికి భరోసా అయ్యింది. బాల సంఘం కేరళ మొత్తం విస్తరించింది. 14 జిల్లాలలో 210 ఏరియాలలో 2,279 గ్రామాలలో 31,258 యూనిట్స్‌లో 13 లక్షల బాలలతో విస్తరించింది.

హరిపోటర్ నుండి అంతరిక్షం వరకు, గౌతమ బుద్ధుని నుంచి మహాత్మాగాంధీ వరకు, మాంటిస్సోరి నుండి గిజుబాయి వరకు ఎందరో మహనీయుల బాటలో బాల బాలికలను తీర్చిదిద్దుతున్నారు. అక్కడ పెద్దలు పిల్లలతో స్నేహం చేస్తారు. పిల్లలు చెప్పింది శ్రద్ధగా వింటారు. పిల్లల అభిప్రాయాలను తల్లిదండ్రులు పెద్దలు ఆచరించే సాంప్రదాయం వారి సంస్కృతిలోనే ఉంది. ఆంగ్లభాషతో పాటు అన్య భాషలు ఎన్ని నేర్చినా.. పాలనలో బోధనలో మాతృభాషపై మమకారం తగ్గలేదు.

కేరళ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ 2013లోనే ఉనికిలోకి వచ్చింది. బాల కార్మిక రహిత రాష్ట్రంగా బాల కార్మికుల అక్రమ రవాణాపై పోరాడేందుకు బాలల సంరక్షణ యూనిట్ ఏర్పడి, అక్రమ రవాణా, పిల్లలు యాచకత్వం, అర్ధాంతరంగా చదువు ఆపేసిన విద్యార్థుల సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరిం చింది. డ్రాపౌట్స్ లేకుండా చూసే బాధ్యత చైల్డ్ హెల్ప్ డెస్క్, రెస్క్యూ ఫోర్స్ సహాయం సమన్వయంతో అధికారులు 24 గంటలు షిఫ్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారు. బాల కార్మికుల జాడ కోసం వారానికి మూడు రోజులు తనిఖీలు నిర్వహిస్తారు. బాల్యం ఒక హక్కు, పిల్లల చదువుల ప్రాధాన్యతపై తల్లిదండ్రులకు



అవగాహన కలిగించి "బాల్యం బడిలోనే" ఉండాలి. కేరళ సమాజాన్ని ఒప్పించి తీర్మానం చేశారు. పాఠశాల మాత్రమే పిల్లలను పట్టించుకునే ఏకైక సంస్థగా గుర్తించింది. పిల్లల సర్వతోముఖా వికాసానికి తగినట్టుగా పాఠశాలలను అభివృద్ధి చేసింది. అంతర్జాతీయ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దారు. చదువుతోపాటు ఆటాపాటలు ఉంటాయి. ఆట స్థలాలు లేని స్కూల్స్‌కి అనుమతులుండవు. ప్రతి పాఠశాలలో పిఈటి, డ్రామా, స్క్రిప్ట్, డాన్స్ టీచర్ తప్పకుండా ఉండాలి. స్మార్ట్‌రూమ్స్ ఆధునిక విజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు శిక్షణా తరగతులు ప్రణాళిక ప్రతి బిడ్డకు ఉపయోగపడాలి. సమాజం భాగస్వామ్యం కాకుండా కేవలం ప్రభుత్వ కృషి ఫలితాలివ్వదు. అందుకే అన్ని రంగాల్లో ప్రజల భాగస్వామ్యంతోనే ప్రణాళికలు అమలు జరుగుతాయి.

పిల్లల మనోధైర్యానికి మార్షల్ ఆర్ట్స్ ప్రాచీన నృత్యాలు, అర్థం కాని పాఠ్యాంశాలను కళారూపాల ద్వారా అర్థం చేయిస్తారు. ఆటాపాటలు నిత్యజీవితంలో భాగమే. 'సమగ్ర' అనే పోర్టల్ ద్వారా కేరళ విద్యాశాఖ వెయ్యికి పైగా ప్రభుత్వ పాఠశాలలను డిజిటల్ పాఠశాలలుగా మార్చి 45 వేల స్మార్ట్ రూమ్స్‌ను నిర్మించారు. లిటిల్ కైట్స్, ఐటి క్లబ్బులను, యూనిమేషన్స్, షార్ట్ ఫిలిమ్స్, సైబర్ భద్రత వంటి అంశాల్లో అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి విద్యార్థికి మధ్యాహ్నం భోజనం గుడ్డు, వారానికి ఒకరోజు చికెన్ మూడువేల మంది పిల్లలు ఒకేసారి కలిసి భోజనం చేసే డైనింగ్ హాల్, పేరెంట్స్ విజిటింగ్ హాల్, అతిపెద్ద కిచెన్, ఆధునిక సంగీత వాయి ద్యాల శిక్షణలు, ప్రతి స్కూల్లో ఇండోర్ స్టేడియం, విద్య ఒకటే కాదు, బహుళ వైవిధ్య శిక్షణలతో, ఏ విద్యార్థికి ఏ రంగంలో ఆసక్తి ఉంటే? ఆ రంగంలో తమ ప్రతిభాపాటవాలు, ఉపాధి అవకాశాలు ఒక్కమాటలో చెప్పాలంటే? ఒక నిరుపేద విద్యార్థికి అంతర్జాతీయ స్థాయి విద్య ఉచితంగా అందుతుంది.

"వేనల్‌తుంబికల్" (వీధి నాటకాలు) ప్రతి సంవత్సరం ఏప్రిల్, మే నెలలో 210 బృందాలు నాలుగువేల మంది బాల కళాకారులు బాలల సామాజిక సమస్యలపై లక్షలాది మందితో ప్రదర్శనలిచ్చి పెద్దలకు సైతం చైతన్యం కల్పిస్తారు. ఆటాపాటల్లో సత్తా చాటుతున్న వారిని చిన్న వయస్సులోనే చేరదీసి ప్రోత్సహిస్తున్నారు. శిక్షణలిచ్చి విశ్వ క్రీడల్లో విజేతలుగా నిలబెడుతున్నారు. వేసవి సెలవుల్లో సమ్మర్ క్యాంప్‌లు, శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించే లక్ష్యంతో పనిచేస్తున్నారు.

మలయాళంలో బాల సాహిత్యా అకాడమీ ఏర్పడి, రచనలు, ముద్రణలు అక్కడి నుంచి వెలువడుతాయి. పుస్తక పఠనం, ప్రతి ఇంట్లో లైబ్రరీ, క్యాంపెయిన్ నిర్వహించి పఠనాసక్తిని పెంచుతారు. బాలల కార్యక్రమంలో కుటుంబాలు, పెద్దలు పాల్గొంటారు. రాజ్యాంగ పీఠికను చదివించడం బాలల అసెంబ్లీ, పార్లమెంటు కార్యక్రమాలు, లౌకిక, మానవత్వ, సమతా మమతల పండుగలు, వన భోజనాలు నిర్వహిస్తారు. సూర్య, చంద్ర గ్రహణాలు మూఢనమ్మకాలను సవాల్ చేస్తూ.. పదివేల మంది పిల్లలు రోడ్లు మీదికొచ్చి గ్రహణాన్ని వీక్షించారు. సైన్స్ వండర్ షోలతో కొత్త విషయాల్ని నేర్పిస్తారు. ఈ ప్రపంచం పిల్లలదే, ఎదగడానికి ఎల్లలు లేవు. విజ్ఞాన ఆధారిత సమాజ నిర్మాణంలో కేరళ ప్రణాళికాబద్ధంగా ముందడుగు వేస్తున్నది. ■

నేను ఎక్కడికీ పోలేదు

- ఇంట్లోనే ఉన్నానన్న మోహన్‌బాబు



నవతెలంగాణ-సిటీబ్యూరో

పోలీసులకు అందుబాటులో లేకుండా నటుడు మంచు మోహన్‌బాబు అజ్ఞాతంలోకి వెళ్లిపో యారంటూ వస్తున్న వార్తలపై ఆయన స్పందించారు. తాను ఎక్కడికీ పారిపోలేదని, వైద్యుల పర్యవేక్షణలో ఇంట్లోనే ఉన్నానని వెల్లడించారు. జల్‌పల్లిలోని తన ఇంటి దగ్గర జర్నలిస్టుపై దాడి ఘటనకు సంబంధించి హత్యాయత్నం కేసులో స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసేందుకు పోలీసులు ప్రయత్నించగా మోహన్‌బాబు అందుబాటులో లేరంటూ సోషల్‌మీడియాలో ప్రచారం సాగింది. ఈ నేపథ్యంలో మోహన్ బాబు స్పందించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. తన ముందస్తు బెయిల్ తిరస్కరించినట్టు వార్తలు వస్తున్నాయని, అందులో ఎలాంటి నిజమూ లేదన్నారు. తాను ప్రస్తుతం ఇంట్లో వైద్య సంరక్షణలోనే ఉన్నానని, వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు వార్తలు రాయొద్దని మీడియాను కోరుతున్నానని పేర్కొన్నారు.

ఐటీని ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరిస్తాం

- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఐటీ)ని తెలంగాణలోని ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరించనున్నట్టు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ప్రముఖ గ్లోబల్ ఐటీ, ఇంజినీరింగ్ సొల్యూషన్స్ సంస్థ టెక్‌వేవ్ హైదరాబాద్‌లోని ఐటీ పార్క్‌లో ఏర్పాటు చేసిన గ్లోబల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఐటీ రంగాన్ని హైదరాబాద్ వెలుపల రాష్ట్రంలోని టైర్-2, టైర్-3 నగరాలతో పాటు జిల్లా కేంద్రాల్లో విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలిపారు.

ప్రపంచ దిగ్గజ కంపెనీ అయిన టెక్‌వేవ్ తన పెట్టుబడులను తెలంగాణలో పెట్టడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఫలితంగా హైదరాబాద్‌లో 2,400, ఖమ్మంలో 500 మందికి ఉద్యోగాలు లభించాయని పేర్కొన్నారు. ఆవిష్కరణలు, నైపుణ్య రంగాల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా సమతుల్య వృద్ధి కోసం చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి జయేశ్‌రంజన్, తెలంగాణ ఐటీ సలహాదారు సాయికృష్ణ, టెక్‌వేవ్ కంపెనీ వ్యవస్థాపకులు జి.దామోదర్‌రావు, ఉపాధ్యక్షులు చంద్రారావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు జీతాలేవి?

- మాజీ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

డిసెంబరు నెలలో 14 రోజులు గడిచినా ఇప్పటి వరకు నవంబర్ అంగన్‌వాడీలకు జీతాలు ఇవ్వక పోవడమేంటని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. ఒకటో తేదీ నాడే ఉద్యోగులకు జీతాలు అంటూ గప్పాలు కొట్టిన సీఎం రేవంత్‌రెడ్డి 39,568 మంది అంగన్వాడీ టీచర్లు, ఆయాలు జీతాలు రాక ఆవేదన చెందుతున్న పరిస్థితిపై సమాధానం చెప్పాలని నిలదీశారు. 10 నెల్లుగా అంగన్వాడీ కేంద్రాలకు అద్దెలు కూడా చెల్లించని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో సాధించిన ఘనత ఇదేనన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయులను, ఉద్యోగులను సైతం ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. హైకోర్టు ఉత్తర్వులు ఉంటే తప్ప హక్కుగా రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా వారిని, వారి కుటుంబాలను క్షోభకు గురి చేస్తున్నదన్నారు. ఉద్యోగులందరికీ సకాలంలో జీతాలు చెల్లించి మాట నిలుపుకోవాలని రేవంత్ ప్రభుత్వానికి సూచించారు.

నమస్కారం పెట్టలేదని సంక్షేమ శాఖ అధికారిణి ఆగ్రహం

- పారామెడికల్ విద్యార్థిని జుట్టు పట్టుకుని దాడి



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

బీసీ బాలికల సంక్షేమ వసతి గృహంలో ఓ విద్యార్థిని గుడ్ ఈవినింగ్ చెప్పలేదని.. సంక్షేమ శాఖ అధికారిణి విచాక్షణారహితంగా కొట్టారు. ఈ ఘటన సూర్యాపేటలోని వసతి గృహంలో జరిగింది. శుక్రవారం సాయంత్రం బీసీ సంక్షేమ శాఖ అధికారి అనసూయ హాస్టల్ విజిట్‌కి వచ్చారు. ఆ సమయంలో పారామెడికల్ మొదటి సంవత్సరం విద్యార్థిని మొబైల్ చూస్తూ అధికారి వచ్చింది గమనించలేదు. దాంతో ఆగ్రహానికి గురైన అధికారిణి 'నేను వచ్చినా చూడవా.. నమస్కారం పెట్టవా" అంటూ విద్యార్థిని జుట్టు పట్టుకొని విచక్షణారహితంగా చితకబాదారు. తోటి విద్యార్థులు వద్దని వారించారు. పక్కన రూమ్‌లో ఉన్న వార్డెన్ వచ్చి ఆ అధికారిణి అక్కడి నుంచి తీసుకెళ్లారు. గాయపడిన విద్యార్థినిని సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై విద్యార్థి సంఘాల నేతలు ఆందోళన చేపట్టాయి. విద్యార్థినిపై దాడి చేసిన బీసీ సంక్షేమ శాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నోటిఫికేషన్ ఇచ్చిన ఆర్నెల్లలో ఫలితాలు

టీజీపీఎస్సీ చైర్మెన్ బుర్రా వెంకటేశం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)కి దీటుగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఆధ్వర్యంలో నియామకాల ప్రక్రియను చేపడతామని టీజీపీఎస్సీ చైర్మెన్ బుర్రా వెంకటేశం అన్నారు. జనవరి చివరిలోపు యాక్షన్‌ప్లాన్‌ను ప్రకటిస్తామని చెప్పారు. దాని ప్రకారం ఉద్యోగాల భర్తీని పారదర్శకంగా చేపడతామని వివరించారు. ఒక పరీక్ష మాత్రమే ఉంటే నోటిఫికేషన్ ఇచ్చిన ఆర్నెల్లలో, ప్రిలిమ్స్, మెయిన్స్ ఉంటే ఆరు నుంచి తొమ్మిది నెలల్లో ఫలితాలు ప్రకటిస్తామన్నారు. ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ ఉంటే తొమ్మిది నుంచి 12 నెలల్లో ఫలితాలు ఇస్తామని అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని టీజీపీఎస్సీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం నుంచి గ్రూప్-2 పరీక్షలు ప్రారంభమవుతాయనీ, పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని వివరించారు. రాష్ట్రంలో 18 శాఖల్లో 783 పోస్టుల భర్తీకి 2022, డిసెంబర్ 29న గ్రూప్-2 నోటిఫికేషన్‌ను టీజీపీఎస్సీ విడుదల చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,51,943 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని చెప్పారు. 1,368 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. 49,848 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తారని వివరించారు. ఇప్పటి వరకు 75 శాతం మంది అభ్యర్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని చెప్పారు. 783 పోస్టులకు పరీక్ష జరుగుతున్నదనీ, ఒక్కో పోస్టుకు 70 మంది పోటీ పడుతున్నారనీ, ఆ ఒక్క పోస్టూ తనదేననే విశ్వాసంతో రాయాలని కోరారు. ఎలాంటి అపోహలకు గురికావొద్దనీ, మెరిట్ వచ్చేలా రాయాలనీ, ఉద్యోగం వారిదేనని అన్నారు. ఓఎంఆర్‌ను అభ్యర్థులు పరిశీలించాలని సూచించారు. బయోమెట్రిక్ లేకుండా అభ్యర్థులు పరీక్ష రాసేందుకు అవకాశం లేదన్నారు. 2015లో గ్రూప్-2 నోటిఫికేషన్ ఇచ్చినపుడు 2019లో భర్తీ అయ్యిందనీ, నాలుగేండ్ల సమయం పట్టిందని వివరించారు. ఈసారి తక్కువ సమయంలోనే భర్తీ చేస్తున్నామని అన్నారు. టీజీపీఎస్సీని, అభ్యర్థుల సామర్థ్యాన్ని నమ్మకోవాలనీ, ప్రశాంతంగా పరీక్ష రాయాలని కోరారు. 58 స్ట్రోరేజీ పాయింట్లలో ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నాపత్రాలను ఉంచామని చెప్పారు. అభ్యర్థులు పరీక్ష రాసే సమయంలో తప్ప చీఫ్ సూపరింటెండెంట్ (సీఎస్), టీజీపీఎస్సీ చైర్మెన్‌గా ఉన్న తనతో సహా ఎవరికీ ఏ ప్రశ్నలు ఉన్నాయో తెలియదని స్పష్టం చేశారు. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే పరీక్షా కేంద్రాల గేట్లను మూసివేస్తామన్నారు. అభ్యర్థులు గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. వాటర్ బాటిళ్లను అనుమతించబోమన్నారు.

కేరళ పీఎస్సీలో 2 వేల మంది ఉద్యోగులు

కేరళ పీఎస్సీలో రెండు వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని బుర్రా వెంకటేశం వివరించారు. టీజీపీఎస్సీలో 180 మంది మాత్రమే పనిచేస్తున్నారని చెప్పారు. తమిళనాడు పీఎస్సీ చైర్మెన్‌ను జనవరిలో టీజీపీఎస్సీని అధ్యయనం చేసేందుకు రావాలని ఆహ్వానించామన్నారు. మహారాష్ట్ర, యూపీ, కర్నాటక పీఎస్సీ చైర్మెన్లు కూడా వస్తామన్నారని అన్నారు. గతేడాది 13 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇచ్చామనీ, విజయవంతంగా పరీక్షలను నిర్వహించామని వివరించారు. యూపీఎస్సీ ఏటా ఐదు వేల ఉద్యోగాలనే భర్తీ చేస్తుందన్నారు. అందులోనూ ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ వంటి ఉన్నతస్థాయి ఉద్యోగాలకే పరీక్షలు నిర్వహిస్తుందని గుర్తు చేశారు. కానీ టీజీపీఎస్సీ ఎక్సైజ్ కానిస్టేబుల్ నుంచి గ్రూప్-1 వరకు అన్ని స్థాయిలకు సంబంధించిన ఉద్యోగాల భర్తీని చేపడుతుందని వివరించారు. అయితే దీనివల్ల ఏమైనా ఇబ్బందులు, గందరగోళం వస్తుందా?, యూపీఎస్సీ తరహాలో చేయొచ్చా? అనేది పరిశీలించాలన్నారు. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఫలితాలను మార్చి నాటికి ప్రకటిస్తామని చెప్పారు. తాము సిలబస్ మాత్రమే ఇస్తామనీ, ప్రామాణిక పుస్తకాల గురించి ప్రకటించబోమని స్పష్టం చేశారు. సీబీఆర్టీ ద్వారా 28 వేల మందికి మాత్రమే పరీక్ష నిర్వహించే అవకాశముందన్నారు. గ్రూప్-2 సీబీఆర్టీ ద్వారా నిర్వహిస్తే ఎక్కువ విడతల్లో జరపాల్సి వస్తుందనీ, దానివల్ల ఇబ్బందులు వస్తాయని అన్నారు. టీజీపీఎస్సీ బలోపేతం చేసేందుకు 80 మంది ఉద్యోగులను డిప్యూటేషన్ కింద తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీజీపీఎస్సీ సభ్యులు యరబాది రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

టీజీపీఎస్సీ బలోపేతానికి చర్యలు

టీజీపీఎస్సీ బలోపేతానికి పకడ్బందీ చర్యలు చేపడతామని బుర్రా వెంకటేశం చెప్పారు. జవాబుదారీతనాన్ని, అభ్యర్థుల్లో నమ్మకాన్ని పెంపొందిస్తామన్నారు. అందులో భాగంగా ఈనెల 18,19 తేదీల్లో ఢిల్లీ పర్యటన చేపడుతున్నామని వివరించారు. 18న ఉదయం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) చైర్మెన్ ప్రీతి సుదన్‌తో, సాయంత్రం చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ (సీఐసీ) సమారియాతో సమావేశమవుతామని అన్నారు. 19న ఉదయం స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) ఎస్ గోపాలకృష్ణన్‌తో, సాయంత్రం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) చైర్మెన్ ప్రదీప్‌కుమార్ జోషితో సమావేశమవుతామని చెప్పారు. యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ, ఎన్టీఏ చేపడుతున్న విధానాలపై సమగ్రంగా అధ్యయనం చేస్తామన్నారు. నోటిఫికేషన్లు, రాతపరీక్షల నిర్వహణ, ధ్రువపత్రాల పరిశీలన, ఇంటర్వ్యూలు, ఉద్యోగాల భర్తీ వంటి అంశాలను పరిశీలిస్తామని అన్నారు. సంస్థాగత మార్పులు చేసుకోవాల్సిన అవసరముందని చెప్పారు. వచ్చేనెల చివరిలోపు యాక్షన్‌ప్లాన్‌ను రూపొందించి ప్రభుత్వానికి పంపించి ప్రకటిస్తామన్నారు. దాని ఆధారంగా ఉద్యోగాల భర్తీ ప్రక్రియను చేపడతామని చెప్పారు. ఇంకోవైపు టీజీపీఎస్సీలో ఉండే బలాలు, బలహీనతలపైనా అధ్యయనం చేస్తామన్నారు. ఏయే విషయాల్లో పురోగతి సాధించాలో పరిశీలిస్తామని అన్నారు.

అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల నా కలల పంట

కాలేజీ అభివృద్ధికి, ఉద్యోగ ఖాళీల భర్తీకి కృషి : మంత్రి తుమ్మల



ఘనంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలు

నవతెలంగాణ-అశ్వారావుపేట

వ్యవసాయ కళాశాల ఓ రైతుగా నా కలల పంట అని, 35 ఏండ్ల కిందట రైతుల ప్రయోజనాల్ని దృష్టిలో ఉంచుకుని స్థాపించిన ఈ కళాశాల వ్యవసాయ విద్యాపరంగా ప్రపంచ పరపతి సాధించిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అయినా స్థానిక రైతులకు ఎలాంటి ప్రయోజనం జరగలేదని, ఈ లోటును భవిష్యత్‌లో పూడ్చేందుకు, రైతులకు ప్రయోజనకరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటై 60 వసంతాలు అయిన సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ జె.హేమంత్ కుమార్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన వజ్రోత్సవాలకు తుమ్మల హాజరై మాట్లాడారు. ఈ కళాశాల అభివృద్ధికి, ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడానికి, రైతులు సాగుచేసే పంటలకు పరిశోధనాలయంగా తీర్చిదిద్దడానికి తన శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ.. వ్యవసాయ అనుబంధ రంగాల పరిశ్రమలు నెలకొల్పాలని మంత్రిని కోరారు. ప్రసంగం కొనసాగిస్తూనే ప్రజా కవి జయరాజు రచించిన "పచ్చని చెట్టును నేను" అనే గీతాన్ని ఆయన ఆలపిం చారు. ఉద్యాన విశ్వ విద్యాలయం వైస్ చాన్స్‌లర్ రాజిరెడ్డి మాట్లాడుతూ.. జీవవైవిధ్యంతో కూడిన వంగడాలను సృష్టించడంతోనే వ్యవసాయ సంక్షోభాన్ని అధిగమించే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా వ్యవసాయ, ఉద్యాన యూనివర్సిటీలు సంయుక్తంగా పరిశోధనలు చెయ్యాల్సి ఉందని చెప్పారు. ఇందుకోసం కార్యాచరణకు ప్రభుత్వాలు సహకరించాలని కోరారు. వ్యవసాయ విశ్వవిద్యా లయం డీన్ అగ్రికల్చర్ జె.సత్యనారాయణ మాట్లాడుతూ.. ఎంతో ప్రతిష్ట కలిగినది వ్యవసాయ విశ్వవిద్యాలయానికి పేరుందని, అదే క్రమంలో అశ్వారావుపేట కళాశాలకు ప్రతిష్ట ఉందని హర్షం వ్యక్తం చేశారు.

ముందుగా జ్యోతి ప్రజ్వలన అనంతరం విశ్వవిద్యాలయం గీతాన్ని, తెలంగాణ గీతాలను వినిపించారు.

ఈ ఉత్సవాలను డీన్ ఆఫ్ అగ్రికల్చర్ జె.సత్యనారాయణ, వైస్ చాన్స్‌లర్ సాంకేతిక సలహాదారు గోపాల క్రిష్ట మూర్తి పర్యవేక్షించారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన 13 స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి.గోపి, కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఐటీడీఏ పీఓ బి.రాహుల్, ఆయిల్ ఫెడ్ జనరల్ మేనేజర్ టి.సుధాకర్ రెడ్డి, డీఎస్పీ సతీష్ కుమార్, ఐఐఓపీఆర్ ప్రధాన శాస్త్రవేత్తలు ఎం.వీ ప్రసాద్, కె.రామచంద్రుడు, సుజయ్ బయోటిక్స్ ఎండీ లక్ష్మీ ప్రసాద్, రవి హైబ్రిడ్స్ ఎండీ ఎం.రవి, వైరా వ్యవసాయ పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త కె.రుక్మిణి దేవి, వైరా, కొత్తగూడెం కేవీకే శాస్త్రవేత్తలు రవి, లక్ష్మినారాయణ, ఆలపాటి రామచంద్ర ప్రసాద్, మొగళ్ళపు చెన్నకేశవ రావు, చల్లగుండ్ల నరసింహారావు, గురునాథరెడ్డి, ఈనాడు విలేకరి పాశం రామారావు, అలుమిని అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ పాల్గొన్నారు.

గురుకులాలకు గ్రీన్‌చానల్ ఫండ్స్

(మొదటిపేజీ తరువాయి)

మంది గొప్పగా రాణించారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలలో సంపూర్ణ విశ్వాసం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయానికి వచ్చిందన్నారు. విద్యా వ్యవస్థను సమూల ప్రక్షాళన చేసి, ప్రమాణాలు పెంచాలన్న ధృఢ సంకల్పంతో ముందుకు వెళ్తోందన్నారు. 'ఇటీవల ఫుడ్ పాయిజన్‌తో బాలిక మరణించడం బాధాకరం.. ఆ తల్లిదండ్రులు ఎంత బాధపడి ఉంటారో మనం అర్థం చేసుకోవాలి.. పిల్లల పట్ల శ్రీమంతుడుకి, పేదవాడికి ఒకే రకమైన ప్రేమ ఉంటుంది. మనల్ని నమ్మి వాళ్లు హాస్టళ్లకు పంపితే.. ఎంత బాధ్యతగా ఉండాలో ఒక్కసారి ఆలోచన చేయాలి. ఇది మన గౌరవ ప్రతిష్టలను పెంచేదా.. తగ్గించేదా..? ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది' అని అధికారులకు సూచించారు.

రాష్ట్రంలోని 26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 23 లక్షల మంది విద్యార్థులు చదువుతుంటే, 11 వేల ప్రయివేట్ పాఠశాలల్లో 33 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. 8 ఏండ్ల నుంచి డైట్ చార్జీలు, 16 ఏండ్లుగా కాస్మొటిక్ చార్జీలను పెంచలేదన్నారు.

ప్రజా ప్రభుత్వం అన్నీ పరిశీలించి 40 శాతం మేరకు డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ చార్జీలను పెంచిందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ దశ, దిశను మార్చి తెలంగాణ పునర్నిర్మాణంలో విద్యార్థులను భాగస్వాముల్ని చేయాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నైపుణ్యం లేకపోవడం వల్లే రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే టాటా సంస్థతో కలిసి 75 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేశామన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా నిరుద్యోగులకు నైపుణ్యాలను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. మన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ దేశానికే ఆదర్శమన్నారు. 2028 ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. కార్పొరేట్‌కు ధీటుగా ప్రతి నియోజకవర్గంలోనూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. విద్యార్థులు రాష్ట్ర సంపద.. నాణ్యమైన విద్యతోపాటు మౌలిక వసతులు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పారు.

మన ప్రజాస్వామ్యం చాలా గొప్పది

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ... "భారతదేశ గతమెంతో ఘనమైనది. 75 ఏండ్ల రాజ్యాంగ యాత్ర ఒక గొప్ప ప్రయాణం. రాజ్యాంగ నిర్మాతల దీర్ఘకాలిక దృక్పథం, సహకారంతో మనం ముందుకు సాగుతున్నాం. ఇది సంబురాలు జరుపుకోవాల్సిన క్షణం. 1950లోనే భారతదేశం ప్రజాస్వామ్యం దేశం అవుతుందని నమ్మలేదు. దేశ ప్రజాస్వామ్యం, దేశ గణతంత్రం చాలా గొప్పది. మన ప్రజాస్వామ్యం ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది. అందుకే భారత్‌ను ఇప్పుడు ప్రజాస్వామ్య మాతగా పిలుస్తున్నారు. సవాళ్లను అధిగమించి.. భారత రాజ్యాంగం మనలను ఇక్కడి వరకు తీసుకువచ్చింది. ప్రజల మధ్య ఐకమత్యం దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది. భిన్నత్వంలో ఏకత్వం మనదేశ గొప్ప విధానం. బానిస మనస్తత్వంతో ఉన్నవాళ్లు దేశాభివృద్ధికి ఆటంకం కలిగించారు. కొందరు స్వార్థపరుల వల్ల అనేక కష్టాలు పడ్డాం. మన ఐక్యత దెబ్బతీసేందుకు కొందరు విషబీజాలు నాటారు. పేదలకు ఇబ్బంది లేకుండా 'వన్ నేషన్.. వన్ రేషన్ కార్డు' తెచ్చాం" అని మోడీ అన్నారు. దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిదని చెప్పారు. మహిళలకు అన్ని రంగాల్లో గౌరవం దక్కాలన్నారు. రాజ్యాంగం మహిళలకు అన్ని విధాలుగా అండగా ఉన్నదని చెప్పారు. దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చాలని అన్నారు.

కాంగ్రెస్‌పై ప్రధాని విమర్శలు

రాజ్యాంగంపై చర్చను కూడా మోడీ ప్రతిపక్ష కాంగ్రెస్‌పై విమర్శలకు ఉపయోగించుకున్నారు. కాంగ్రెస్‌కు చెందిన ఒక కుటుంబం రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిసారీ రాజ్యాంగ సిద్ధాంతాలను బలహీనపరుస్తూ వచ్చిందని విమర్శించారు. భావ ప్రకటనా స్వేచ్ఛకు కళ్లెం వేస్తూ, అసమ్మతిని అణిచి వేసేందుకు రాజ్యాంగ సవరణలు తెచ్చిందన్నారు. "1975లో అత్యవసర పరిస్థితి (ఎమర్జన్సీ) విధించారు. యావద్దేశాన్ని ఒక జైలుగా మార్చారు. రాజ్యాంగ హక్కులను ఊడలాక్కున్నారు. మీడియాను నోరెత్తనీయలేదు. ప్రజాస్వామ్య ప్రక్రియ మొత్తం అణిచివేతకు గురైంది. కాంగ్రెస్ పార్టీపై పడిన ఈ మరక ఎప్పటి తొలగిపోదు" అని తెలిపారు.

ప్రజలకు మేం అభయమిస్తే...మీరు వారి బొటనవేళ్లను నరుకుతున్నారు : రాహుల్ గాంధీ

ప్రజలకు మేం అభయమిస్తుంటే, మీరు వారి బొటనవేళ్లను నరుకుతున్నారని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చ సందర్భంగా కేంద్రంపై ఆయన విమర్శలు సంధించారు. ప్రజలకు తాము అభయముద్ర గురించి చెబుతుంటే.. ప్రభుత్వం మాత్రం వారి బొటనవేళ్లను నరుకుతామంటోందని చెప్పారు. ఏకలవ్యుని బొటనవేలు తీసుకుని ద్రోణుడు అతడిని విలువిద్యకు దూరం చేసినట్టే.. ప్రభుత్వం ప్రజలను అభివృద్ధికి దూరం చేస్తోందని విమర్శించారు. "సైన్యంలోకి అగ్నివీర్ వ్యవస్థను ప్రవేశపెట్టినప్పుడే మీరు దేశ యువత బొటనవేళ్లను నరికేశారు. ఏకంగా 70 పరీక్షల పేపర్ లీకేజీలు జరిగినప్పుడే మీరు దేశ యువత బొటన వేళ్లను తెగగొట్టారు. అదానీకి ధారావి ప్రాజెక్టును అప్పగించినప్పుడు ఇక్కడి చిన్న, మధ్య తరహా వ్యాపారుల బొటనవేళ్లను కోసేశారు. దేశంలోని నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు, రక్షణ పరిశ్రమను అదానీకి అప్పగించినప్పుడు దేశంలో నిజాయితీగా పనిచేసే వ్యాపారుల వేళ్లు కత్తిరించారు. ఇప్పుడు కూడా మీరు ఢిల్లీ బయట దేశ రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగిస్తున్నారు. లాఠీచార్జి చేస్తున్నారు. ఇంతకంటే దారుణం ఏముంటుంది? రైతులు మిమ్మల్ని కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ) కల్పించాలని కోరుతున్నారు. మీరు మాత్రం అదానీ, అంబానీలకు లాభాలు కట్టబెట్టి రైతుల బొటన వేళ్లను నరికేశారు" అని రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "మేం దేశ ప్రజలకు అభయముద్ర గురించి చెబుతున్నాం. భయం వద్దు, ధైర్యంగా ఉండాలంటూ అభయమిస్తున్నాం. మీరు మాత్రం వారి బొటన వేళ్లను నరికేస్తాం అంటున్నారు. మీకూ, మాకు ఉన్న తేడా అదే" అని ఆయన అన్నారు.

'ఆధునిక భారతావనికి రాజ్యాంగం ఒక డాక్యుమెంట్'

రాజ్యాంగం ఆధునిక భారతావనికి సంబంధించిన ఒక డాక్యుమెంట్ అని, అయితే అందులో ప్రాచీన భారతీయ విలువలు, ఆలోచనలు ఉన్నాయని రాహుల్ గాంధీ అన్నారు. రాజ్యాంగానికి, మనుస్మృతికి మధ్య పోరాటం జరుగుతోందన్నారు. మనుస్మృతి సిద్ధాంతాలను అనుసరించి రాజ్యాంగం ఉండాలని సావర్కర్ విశ్వసించారనీ, మనుస్మృతి రాజ్యాంగానికి అతీతమైనదని తన రచనల్లో చాలా స్పష్టంగా ఆయన పేర్కొన్నారని చెప్పారు. "సావర్కర్ రాజ్యాంగాన్ని విమర్శిస్తే, మీరు రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడుతున్నారు. మీ నాయకుడి మాటలను మీరు సపోర్ట్ చేస్తారా?" అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. రాజ్యాంగం తెరిచినప్పుడు అంబేద్కర్, మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ ఆలోచనలు, వారి మాటలు అందులో కనిపిస్తాయన్నారు. మన రాజ్యాంగం ఆలోచనల సమాహారమనీ, జీవిత తత్వశాస్త్రం, మన సంస్కృతికి సంబంధించిన ఆలోచనలు రాజ్యాంగంలో ప్రతిబింబిస్తాయని చెప్పారు.

రాజ్యాంగ పరిరక్షణ ఆలోచనతోనే 'ఇండియా' బ్లాక్

నేరానికి పాల్పడిన వారు వీధుల్లో తిరుగుతుంటే, బాధితురాలిది మాత్రం ఇంట్లోంచి కదల్లేని పరిస్థితి అని రాహుల్ అన్నారు. రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ రక్షణ కల్పిస్తోందని, కానీ బీజేపీ మాత్రం దానిపై దాడి చేస్తూనే ఉన్నదని ఆరోపించారు. కలిసికట్టుగా రాజ్యాంగ పరిరక్షణ ఆలోచనతోనే 'ఇండియా' బ్లాక్ ఏర్పాటైందన్నారు. ప్రస్తుతం రాజకీయ సమానత్వం లేదనీ, దేశంలోని సంస్థలన్నింటినీ గుప్పిట్లో పెట్టుకున్నారనీ, సామాజిక సమానత్వం లేదని, ఆర్థిక సమానత్వం అంతకంటే లేదని రాహుల్ విమర్శించారు. ఆ కారణంగానే కులగణనతో తాము ముందుకు వెళుతున్నామని చెప్పారు. తద్వారా కొత్త తరహాలో రాజకీయాలు జరగనున్నాయనీ, 50 శాతం రిజర్వేషన్ గోడలు బద్దలుకొడతామని స్పష్టం చేశారు.



హైదరాబాద్‌లోని జుబ్లీహిల్స్ నివాసంలో కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి తన వివాహానికి ఆహ్వానించిన ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు

చిత్ర సీమకు కాంగ్రెస్‌కు విడదీయరాని బంధం

- చట్టం ముందు అందరూ సమానమే : టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలుగు చిత్ర సీమకు కాంగ్రెస్ పార్టీకి విడదీయరాని బంధం ఉందని టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ గుర్తు చేశారు. అల్లు అర్జున్ మామ తమ పార్టీకి చెందిన నాయకుడేనన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి, అల్లు అర్జున్ కుటుంబానికి బంధుత్వం ఉందని చెప్పారు. అయినా, చట్టానికి ఎవరూ అతీతులు కాదనీ, చట్టం ముందు అందరూ సమానమేనన్నారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. పుష్ప-2 సినిమా విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో సామాన్యురాలు ప్రాణాలు కోల్పోయిందనీ, ఆమె కొడుకు చావు బతుకుల్లో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో ఫిలిమ్ స్టూడియోలను నిర్మించుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భూములు ఇచ్చి వెసులుబాటు కల్పించిందని తెలిపారు. అందువల్లే చిత్రసీమ మద్రాస్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిందన్నారు. బీజేపీ నేతలు చరిత్ర తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. బీఆర్ఎస్ నేతలు రౌండ్ టేబుల్ సమావేశం ఎందుకు పెడుతున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసిందన్నారు. పదేండ్లలో కేసీఆర్, కవిత, హరీశ్‌రావు, కేటీఆర్‌లకు తెలంగాణ తల్లి విగ్రహం మీద ధ్యాస ఎందుకు లేదని ప్రశ్నించారు. ఈ-కార్ రేసింగ్ స్కాంలో నిధుల గోల్‌మాల్ జరిగినట్టు అధికారులు గుర్తించారనీ, అందులో ముఖ్యంగా కేటీఆర్ అక్రమాలకు పాల్పడినట్టు తేలితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పదేండ్లల్లో భారీగా నిధులు

- మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్



నవతెలంగాణ-హైదరాబాద్

పదేండ్ల కాలంలో నరేంద్రమోడీ ప్రభుత్వం తెలంగాణ అభివద్ధికి దాదాపు రూ. 10 లక్షల కోట్లు ఖర్చు పెట్టిందని భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పనితీరుతో తెలంగాణ ప్రగతి, ప్రతిష్ట తిరోగమనంలో ఉన్నాయని వ్యాఖ్యానించారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ వస్తే మోసపోయి గోసపోడతామని 2023 అసెంబ్లీ ఎన్నికల్లోనే చెప్పామని అభిప్రాయపడ్డారు. మాటల గారడీ, కల్లబొల్లి మాటలు, ఆరు అబద్ధాలు, 66 మోసాలతో కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని గుర్తు చేశారు. గల్లీలో తిట్లు, ఢిల్లీలో మెట్లు, దేవుడి మీద ఒట్లు అన్న చందంగా రేవంత్ రెడ్డి పాలనా తీరు ఉందని ఆరోపించారు. ఏడాది పాలనలో 24 సార్లు సీఎం రేవంత్ ఢిల్లీకి వెళ్లి గిన్నిస్ రికార్డ్ సష్టించారని విమర్శించారు. ఇప్పుడేమో తాము పబ్లిసిటీ చేసుకునేందుకు పైసలివ్వాలని కేంద్రాన్ని అడుగుతున్నారని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి రూ. 2.40 లక్షల కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులు కావాలంటూ దరఖాస్తు పెట్టారని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివద్ధి శూన్యమన్నారు. సెమీ కండక్టర్ పరిశ్రమ ఏర్పాటు చేయడంతో పాటు రాయితీలు ఇవ్వడం, ట్రాన్స్‌పోర్ట్ ట్రెయినింగ్ సెంటర్, సింగరేణికి ఎలాంటి బిడ్లు లేకుండా బొగ్గు గనులు కట్టబెట్టడం, వరంగల్ డెవలప్‌మెంట్‌కు రూ. 4,170 కోట్లు, ఆర్ఆర్ఆర్‌కు నిధులు, హైదరాబాద్ మెట్రో ఫేజ్- 2 తోపాటు హైదరాబాద్, వరంగల్ నగరాల్లో అండర్ గ్రౌండ్ సీవరేజీ, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్లాన్, సింగరేణి సంస్థకు బొగ్గు గనుల కేటాయింపు, మూసీ పునరుజ్జీవనం కోసం మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నుంచి నీటి మళ్లింపునకు రూ. 7,440 కోట్లు, వరంగల్ బైపాస్ రోడ్డు నిర్మాణం, భారతమాల ప్రాజెక్టుకు నిధులు, టీ-ఫైబర్, వరద నష్టం కింద రూ. రూ. 11,713 కోట్లు ఇవ్వాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని రేవంత్‌రెడ్డి కోరారని చెప్పారు. ఈ సమావేశంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ , మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సమత, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కండ్లల్లో కారం చల్లి.. గొడ్డలితో నరికి..

- దేవరాంపల్లిలో వ్యక్తి దారుణ హత్య

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని దేవరాంపల్లిలో దారుణ హత్య జరిగింది. ఓ వ్యక్తి కొడుకుతో కలిసి బైక్‌పై వెళ్తుండగా దారికాసిన దుండగులు కండ్లల్లో కారం చల్లి.. గొడ్డలితో నరికి చంపారు. ఈ ఘటన శనివారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి.. దేవరాంపల్లి గ్రామానికి చెందిన మారుపాక సారయ్య(50) కొడుకుతో కలిసి బైక్‌పై వెళ్తుండగా దుండగులు అడ్డగించారు. సారయ్య కండ్లల్లో కారం పొడి చల్లి గొడ్డలితో నరికి చంపారు. కాగా, సారయ్య కొడుకు పారిపోయి వారి నుంచి తప్పించుకున్నాడు. విషయం తెలుసుకున్న కాటారం సీఐ నాగార్జునరావు, కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేష్ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. భూ తగాదాలతోనే హత్య జరిగినట్టుగా ప్రచారం జరుగుతుండగా.. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కేసు దర్యాప్తులో ఉంది.

జమిలీ అంత ఈజీ కాదు

(మొదటిపేజీ తరువాయి)

బిల్లును రూపొందించారు. లోక్‌సభ, ఇతర రాష్ట్రాల శాసనసభల గడువుతో సమానంగా వీటికి కూడా పదవీకాలాన్ని నిర్ణయించడమే ఈ బిల్లు ఉద్దేశం. 1991వ సంవత్సరపు నేషనల్ క్యాపిటల్ టెర్రిటరీ ఆఫ్ ఢిల్లీ యాక్ట్, 1963వ సంవత్సరపు గవర్నమెంట్ ఆఫ్ యూనియన్ టెర్రిటరీస్ యాక్ట్, 2019వ సంవత్సరపు జమ్మూకాశ్మీర్ రీఆర్గనైజేషన్ యాక్ట్...ఈ మూడింటినీ సవరించాల్సి ఉంటుంది. ప్రస్తుతానికి లోక్‌సభకు, రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు ఉద్దేశించిన ముసాయిదా బిల్లుకు మాత్రమే కేంద్ర క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. రాజ్యాంగంలో 324-ఏ అధికరణను చేర్చడం ద్వారా మున్సిపాలిటీలు, పంచాయతీలు సహా స్థానిక సంస్థలన్నింటికీ జమిలి ఎన్నికల విధానాన్ని వర్తింపజేయాలని రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ సిఫార్సు చేసింది. అయితే ఈ అంశాన్ని ప్రభుత్వం వాయిదా వేసింది. ఎందుకంటే రాష్ట్ర శాసనసభల్లో కనీసం సగమైనా ఇందుకు అంగీకరించాల్సి ఉంటుంది.

ఆ సంఖ్యాబలం ఏది?

లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభ ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ ఒకే ఓటరు జాబితాను ఉపయోగిస్తున్నందున ఉమ్మడి ఓటర్ల జాబితా లేదా స్థానిక సంస్థల ఎన్నికల బిల్లును ప్రస్తుతానికి క్యాబినెట్ ఆమోదించిన బిల్లులో ప్రస్తావించలేదు. అయితే ఈ బిల్లుల ఆమోదం అంత సులభంగా జరిగేలా కనిపించడం లేదు. కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన బిల్లుల ఆమోదానికి పార్లమెంటులో సాధారణ మెజారిటీ సరిపోతుంది. కానీ రాజ్యాంగ సవరణ బిల్లు గట్టెక్కాలంటే ఉభయ సభల సభ్యుల్లో మూడింట రెండు వంతుల మంది ఆమోదం తెలిపాల్సి ఉంటుంది.

బీజేపీ మిత్రపక్షాలైన టీడీపీ, ఐక్య జనతాదళ్, లోక్ జనశక్తి పార్టీ (రాం విలాస్ పాశ్వాన్) ప్రభుత్వ ప్రతిపాదనకు మద్దతు తెలిపినప్పటికీ అవసరమైన మెజారిటీ సాధించాలంటే ప్రతిపక్ష ఇండియా కూటమితో పాటు వైసీపీ, బీఆర్ఎస్, బీజేడీ మద్దతు కూడా అవసరమవుతుంది. ఎన్డీఏకు లోక్‌సభలో ప్రస్తుతం 293 మంది సభ్యుల మద్దతు ఉంది. మూడింట రెండు వంతుల మెజారిటీ రావాలంటే 361 మంది సభ్యులు అవసరమవుతారు. ఇండియా కూటమికి 235 మంది ఎంపీలు మద్దతు ఇస్తున్నారు. ఇక రాజ్యసభలో అధికార పక్షానికి 122 మంది సభ్యులు ఉన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తే ఈ సంఖ్య పెరగవచ్చు. 243 మంది సభ్యులున్న రాజ్యసభలో మూడింట రెండు వంతుల సంఖ్యాబలం లభించాలంటే 162 మంది ఎంపీలు మద్దతు ఇవ్వాల్సి ఉంటుంది.

ప్రతిపక్షాల ఆగ్రహం

అధికార బీజేపీ, దాని మిత్రపక్షాలు జమిలి ఎన్నికలకు సై అంటుంటే అనేక సమాఖ్య స్ఫూర్తికి, ప్రజాస్వామ్య విలువలకూ విరుద్ధమైన ఈ విధానాన్ని వామపక్షాలు మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్నాయి. ప్రతిపక్ష పార్టీలు నై అంటున్నాయి. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ జమిలి ఎన్నికలు అంటేనే నిప్పులు చెరుగుతోంది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ కూడా ఇది రాజ్యాంగ వ్యతిరేకమని, సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్రజాస్వామికమైన ఈ ప్రతిపాదన ఆచరణ సాధ్యం కాదని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ విమర్శించారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, ఆప్ నేత భగవంత్ మాన్, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్ జమిలి ఎన్నికల ప్రతిపాదనను గట్టిగా వ్యతిరేకించారు. బిల్లుపై మరింత స్పష్టత అవసరమని బీఆర్ఎస్ అభిప్రాయపడింది. కాగా కేంద్ర ప్రతిపాదనపై ఎన్నికల కమిషన్ మాజీ ప్రధానాధికారి ఎస్‌వై ఖురేషీ కూడా ఆందోళన వ్యక్తం చేశారు.

వేములపల్లి సత్యవతి గొప్ప సంస్కరణవాది

- ఐద్వా సంతాపం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రముఖ అభ్యుదయ రచయిత, సంస్కరణ వాది వేములపల్లి సత్యవతి (92) మృతి అభ్యుదయవాదులకు తీరని లోటని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పేర్కొన్నారు. హైదరాబాద్‌లో శనివారం సత్యవతి కన్నుమూశారు. ఆమె మృతికి ఐద్వా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీలు సంతాపం తెలిపాయి. నల్గొండ జిల్లా బీబీనగర్‌లో పుట్టిన ఆమె, తెలంగాణా సాయుధ రైతాంగ పోరాట ప్రభావంతో తాపీ రాజమ్మతో కలిసి కమ్యూనిస్టు పార్టీ అనుబంధ సంఘాల్లో పని చేశారని మల్లు లక్ష్మి తెలిపారు. హిందీ పండిట్ చదివిన ఆమె హైదరాబాద్‌లోని పలు పాఠశాలల్లో హిందీ టీచర్‌గా పని చేశారని పేర్కొన్నారు. ప్రముఖ హేతువాది, రచయిత పోట్లూరి వెంకటేశ్వరరావుతో వివాహం జరిగిందనీ, వారికి ఇద్దరు కుమారులున్నారని తెలిపారు. మహిళల పత్రికలు చైతన్య మానవి, భూమిక, మాతృక తదితర పత్రికలకు వ్యాసాలు, సంస్కర్తల జీవిత చరిత్రలను రాసేవారని గుర్తు చేశారు. మహిళలపై జరుగుతున్న హింస సంఘటనలపై స్పందించి పలు సందర్భాలలో విశ్లేషణాత్మక రచనలు చేశారని తెలిపారు. మల్లు స్వరాజ్యంతో చాలా ఆప్యాయంగా ఉండేవారని గుర్తు చేశారు. సత్యవతి భౌతికకాయానికి లక్ష్మితోపాటు ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు ఆర్ అరుణజ్యోతి, ఉపాధ్యక్షులు కెఎన్ ఆశాలత, టీ జ్యోతి, డి ఇందిర, బి హైమావతి, వినోత నివాళులర్పించారు.

సెల్‌ఫోన్ చార్జింగ్ పెడుతుండగా విద్యుద్ఘాతం


(ఫైల్)

- బాలుడు మృతి

నవతెలంగాణ - చెన్నారావుపేట

సెల్‌ఫోన్ చార్జింగ్ పెడుతుండగా విద్యుత్ షాక్ తగిలి బాలుడు మృతిచెందాడు. ఈ ఘటన వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని జల్లి గ్రామంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సంపంగి రమేష్ - లలిత దంపతుల కుమారుడు రాజేష్ ప్రభుత్వ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. శనివారం ఇంట్లో సెల్‌ఫోన్ చార్జింగ్ పెడుతుండగా విద్యుత్ షాక్ తగిలి పడిపోయాడు. వెంటనే నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా బాలుడు అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు నిర్ధారించారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ లోపంతోనే ఈ సంఘటన జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. బాలుడి తండ్రి రమేష్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రాజేష్ రెడ్డి తెలిపారు.

అర్ధరాత్రి 8 ఇండ్లల్లో దొంగల బీభత్సం

- నగదు, బంగారం చోరీ



నవతెలంగాణ-అచ్చంపేట

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం బోల్గట్‌పల్లి గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి 8 ఇండ్ల తాళాలు పగలగొట్టి దొంగలు నగదు, బంగారం దోచుకెళ్లారు. ఉదయాన్నే వ్యవసాయ పొలం నుంచి ఇంటికి వచ్చి చూసిన కుటుంబ సభ్యులు.. పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు గ్రామానికి వెళ్లి పరిశీలించారు. దొంగతనానికి గురైన ఇండ్లలో చెల్లాచెదురుగా పడి ఉన్న పెట్టే, పగలగొట్టిన బీరువాను పరిశీలించారు. మూడావత్ శివ, మూడవత్ భీముడు, శీలం సంజీవ, మూడవ భీమ్లా, శ్రీను, ప్రభాకర్ ఇండ్లల్లో 4 తులాల బంగారం, 30 తులాల వెండి, లక్ష 30 వేల నగదు చోరీ జరిగినట్టు బాధితులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. జిల్లా కేంద్రం నుంచి క్లూస్ టీంను రప్పించి.. వివరాలు సేకరించారు.

నాసిరకం భోజనం పెడితే కఠిన చర్యలు

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

- జిల్లాల్లో 'కామన్ డైట్' ప్రారంభ కార్యక్రమాల్లో పాల్గొన్న స్పీకర్, మంత్రులు
- విద్యార్థులతో కలిసి భోజనం







నవతెలంగాణ- విలేకరులు

విద్యార్థులకు నాసిరకం భోజనం పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో విద్యార్థులకు నాసిరకం భోజనం పెట్టి.. కనీసం పట్టించుకోకుండా.. ఇప్పుడు భోజనం బాగా లేదంటూ సిగ్గు లేకుండా హాస్టల్ చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాలు, హాస్టళ్లలో కామన్ డైట్ ప్రారంభ కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి అక్కడే భోజనం చేశారు.

ఖమ్మం జిల్లా బోనకల్ మండల కేంద్రంలో గల మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో కామన్ డైట్‌ను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. పిల్లలు మేధస్సుతో పెరిగితే దేశానికి ఎంతో ఉపయోగకరమన్నారు. ప్రపంచ స్థాయిలో విద్యార్థులను మేధావులుగా తయారు చేసేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులు ఇంటి దగ్గర ఉన్నప్పుడే తల్లిదండ్రుల బాధ్యత అని, పాఠశాలలకు వచ్చిన తర్వాత ఉపాధ్యాయుడిదేనని చెప్పారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా సంక్షేమంపై దృష్టి సారించామన్నారు. ప్రభుత్వం అంటే ప్రజల భవిష్యత్ కోసం పని చేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం గత బీఆర్ఎస్ ప్రభుత్వం వల్లే దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

హైదరాబాద్‌లో..

హైదరాబాద్ షేక్‌పేట సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ బాయ్స్ కళాశాలలో కామన్ డైట్ మెనూను మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టితో కలిసి ప్రారంభించారు. ఆ తర్వాత విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గం మహేంద్ర హిల్స్‌లోని ప్రభుత్వ బాలికల గురుకుల సంక్షేమ పాఠశాలలో ఎమ్మెల్యే శ్రీగణేష్‌తో కలిసి మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కామన్ డైట్ ప్లాన్‌ను ప్రారంభించారు.వికారాబాద్ జిల్లా ఎన్నెపల్లి చౌరస్తాలోని టీజీఎంఆర్ జేసీ మైనార్టీ పాఠశాల, జూనియర్ కళాశాల (గర్ల్స్)లో కామన్ డైట్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభించారు.

ఖానాపూర్‌లో మంత్రి సీతక్క

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని బాలుర ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) కామన్ డైట్ మెనూను ప్రారంభించారు. విద్యార్థులకు పౌష్టికాహార విలువలు కలిగిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అధికారులకు మంత్రి సూచించారు.

కమ్యూనిస్టులకు మంచి రోజులు రాబోతున్నాయి



(మొదటిపేజీ తరువాయి)

రాఘవులు ప్రసంగిస్తూ.. ప్రాంతం ఏదైనా.. పనిచేసే రంగం ఏదైనా వారిని చైతన్యపరిచి సమస్యలపై పోరాటం చేయడమే ఎర్రజెండా పని అని చెప్పారు. ప్రధాని మోడీ అయినా, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడైనా వారు చేసే ఊడిగం పెట్టుబడిదారుల కోసమేనన్నారు. భారత అత్యున్నత ఆస్తిపరుడు అదానీకి రూ. 16 లక్షల కోట్ల ఆస్తి ఉన్నా, ప్రభుత్వాల అండ ఉన్నా కమ్యూనిస్టులకు దోపిడీని ఎదిరించే బలం ఉందన్నారు. పోరాటాలకు పదునుపెట్టే ఏకైక పార్టీ సీపీఐ(ఎం) అని చెప్పారు. తెలంగాణలో సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రేవంత్‌రెడ్డి లగచర్ల రైతుల భూములను అప్రజాస్వామికంగా స్వాధీనం చేసుకోవాలని చూస్తే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేసిన ఉద్యమ ఫలితంగా ఫార్మా కంపెనీ నిర్మాణాన్ని వెనక్కి తీసుకోవడాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పదేండ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారుస్తానని చెప్పి బంగారంగా మార్చుకుని సొంత ఆస్తిగా చేసుకున్నారని విమర్శించారు.

ఈ ప్రాంతంలో 30 ఏండ్లుగా పేదల కోసం పోరాడిన అనేకమంది ప్రాణాలు కోల్పోయారనీ, వారి బాటలో నిలిచి ఉద్యమ బలోపేతం కోసం కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. యురేనియంను వెలికి తీయడానికి బడా పారిశ్రామికవేత్తలతో కేంద్రం ఒప్పందం చేసుకొని నల్లమల నుంచి చెంచులను తరలించే కుట్రలు చేస్తోందని రాఘవులు ఆగ్రహం వ్యక్తం చేశారు. యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. 400 సీట్లు సాధిస్తామన్న బీజేపీకి ఇప్పుడు నితీశ్‌కుమార్, చంద్రబాబు మద్దతు లేకుంటే కేంద్రంలో అధికారంలో ఉండదన్నారు. నేడు ప్రపంచమంతా కమ్యూనిజం, సోషలిజం వైపు చూస్తోందనీ, త్వరలోనే తెలంగాణ రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీలకు పూర్వం వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రత్యేక చట్టం తీసుకురావాలి : సాగర్, జాన్‌వెస్లీ

దేశవ్యాప్తంగా రైతులు కష్టపడి పండించిన పంటలకు మద్దతు ధర అమలు కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలనీ, రైతు ఆత్మహత్యల నివారణ కోసం రుణ విమోచన చట్టం అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సాగర్, జాన్‌వెస్లీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంట మద్దతు ధర కోసం దేశవ్యాప్తంగా రైతు సంఘాలు పోరాటాలు చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర కేంద్ర మంత్రులు ఉన్నా వెనుకబడిన జిల్లాలకు కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంలో విఫలమయ్యారని విమర్శించారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, వెంకట్ రాములు, జిల్లా కార్యదర్శి పర్వతాలు, కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు, దేశానాయక్, గీత, ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు ధర్మానాయక్, నాయకులు శంకర్ నాయక్, నాగరాజు శివకుమార్ పాల్గొన్నారు.



విద్య, వైద్యం ఉచితంగా అందించాలి : ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

విద్య, వైద్యం కోసం సామాన్యులు తమ కష్టార్జితాన్ని మొత్తం ఖర్చు పెడుతున్నారనీ, ప్రభుత్వాలు ఆ రెండు రంగాలనూ ఉచితంగా అందించాలని ఎమ్మెల్సీ, ప్రజా గాయకులు గోరటి వెంకన్న అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమం ద్వారానే తాను ధిక్కార స్వరానికి అలవాటు పడ్డానని చెప్పారు. కమ్యూనిస్టులు పాలకవర్గాలకు ప్రశ్నగా ఉంటారే తప్ప మారాలి తప్ప రాజీపడరని అన్నారు. ఇటీవల శ్రీలంక, నేపాల్‌లో కమ్యూనిస్టు ప్రభుత్వాలు రావడం శుభసూచకమని చెప్పారు. ఇండియా కూటమిలో రాహుల్‌గాంధీ లాంటి వ్యక్తులను కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిలబెట్టడంలో కమ్యూనిస్టులు విజయం సాధించారని తెలిపారు.

లౌకికం.. మన జీవన విధానం

పదేండ్లలో అన్ని వర్గాల్లోకి చొరబడిన మతతత్వం

- సెక్యులర్ రైటర్స్ ఫోరం బలం పెరగాలి : ప్రముఖ రచయిత కల్లూరి భాస్కరం
- మహబూబ్‌నగర్‌లో సమూహ రాష్ట్ర తొలి మహాసభ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

దేశంలో అన్ని మతాలు, వర్గాలు, జాతులకు సమాన స్వేచ్ఛనిచ్చే లౌకికతత్వం విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నారనే భావన సరైంది కాదని, మన జీవన విధానంతో ముడివడిన అంశమని ప్రముఖ రచయిత కల్లూరి భాస్కరం అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని గ్రౌండ్ ఫంక్షన్ హాల్‌లో గుడిపల్లి నిరంజన్ నరేష్ కుమార్ అధ్యక్షతన సమూహ రాష్ట్ర తొలి మహాసభ జరిగింది. 'లౌకిక ప్రజాస్వామిక జీవన సంస్కృతి- సాహిత్యం' అంశంపై కల్లూరి భాస్కర్ కీలక ఉపన్యాసం చేశారు. మతాల పుట్టుక, రాజకీయ పార్టీల స్వార్థం కోసం మతాన్ని ఉపయోగించుకునే విధానంపై వివరించారు. భారతదేశ లౌకిక ప్రజాస్వామిక జీవన సంస్కృతి గత 10 ఏండ్లల్లో ప్రమాదకర పరిస్థితిని ఎదుర్కొంటోందన్నారు. మారుతున్న మన జీవన విధానం, జరుగుతున్న నష్టాన్ని సాహిత్యం రూపంలో సామాన్య ప్రజల వద్దకు చేర్చి.. వివరించడంలో కవులు విఫలమయ్యారనే భావన బలంగా వినిపిస్తోందన్నారు. దేశంలో గురజాడ సాహిత్యం మొదలుకొని విప్లవ సాహిత్యం.. స్త్రీ వాదం, దళితవాదం తదితరాలు చూశామన్నారు. రచయితల వైఫల్యం వల్లే దేశంలో పాలక ప్రభుత్వ మతతత్వ విధానాలు అన్ని వర్గాల్లోకి చొరబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశాన్ని రెండు వర్గాలుగా విడదీసి రాజకీయ లబ్ది పొందేందుకు నేడు పాలకవర్గం బలంగా ఆలోచన చేస్తోందని, సాంకేతిక పరిజ్ఞానంతో యువత ఆలోచనలను కలుషితం చేస్తూ.. రాజకీయ వ్యవస్థను చెడు దారిలో నడిపిస్తోందని ఆరోపించారు. సమాజాన్ని మేల్కొల్పి మంచి మార్గంలో నడిపించే సెక్యులర్ రైటర్స్ ఫోరం బలం మరింత పెరిగి విస్తరించాలని ఆకాంక్షించారు. అనంతరం 'బహుళ అస్తిత్వాలు, సంస్కృతిక జాతీయవాదం- సవాలు' అంశంపై ప్రొఫెసర్ సి.కాసిం, 'లౌకిక ప్రజాస్వామిక జీవన సంస్కృతి- పాలమూరు సమాజం, సాహిత్యం' అంశంపై సతీష్ బైరెడ్డి, కవి, సభ నిర్వహణ సమన్వయం సింగిరెడ్డి నారాయణరెడ్డి ఉపన్యాసించారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన కవులు ఈ మహాసభలో తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆహ్వాన సంఘం నాయకులు ఎం.రాఘవాచారి, వల్లభాపురం జనార్ధన్, ఎస్.జగపతిరావు, కె.లక్ష్మణ్ గౌడ్, వామన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపునకు కృషి

- నిమ్స్ మాజీ డైరెక్టర్ దాసరి ప్రసాద్
- ఆదిలాబాద్‌లో జేవీవీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబురాలు
- ఆకట్టుకున్న సైన్స్ ప్రదర్శనలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి కృషి చేస్తున్నామని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, నిమ్స్ మాజీ డైరెక్టర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ దాసరి ప్రసాద్ అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మూడ్రోజులపాటు నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబురాలు శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని టీటీడీసీలో ఘనంగా ప్రారంభమయ్యాయి. సైన్స్‌తోపాటు జన విజ్ఞాన వేదిక చేస్తున్న కార్యక్రమాలను దాసరి ప్రసాద్ విద్యార్థులకు వివరించారు. ప్రతి ఏడాదిలాగే ఈ సంవత్సరం కూడా పెద్దఎత్తున సైన్స్ సంబురాలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా తయారు చేసిన ఎగ్జిబిట్స్ ఆలోచింపజేస్తున్నాయన్నారు. ఇక్కడ విద్యార్థులు నేర్చుకున్న వాటిని ఇతరులకు కూడా తెలియజేయాలని సూచించారు. రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ మాట్లాడుతూ.. ప్రజల కోసం సైన్స్, భవిష్యత్ కోసం సైన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తాను మూఢనమ్మకాలను నమ్మనని, సైన్స్ అభివృద్ధి కోసం ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని చెప్పారు. విద్యార్థులు తోటి వారికి, అందరికీ సైన్స్ ప్రాముఖ్యతను తెలియజేయాలని సూచించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో తొలిసారిగా రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబురాలు నిర్వహిస్తున్నారు. దీనికి 33 జిల్లాల నుంచి 132 బృందాలుగా 396 మంది విద్యార్థులు, 132 గైడ్ టీచర్లు హాజరయ్యారు. ప్రఖ్యాత శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, మేధావులు, అధికారులు తరలివచ్చారు. విద్యార్థులకు రాత పరీక్ష, ఆక్టివిటీ రౌండ్, క్విజ్, విజువల్ రౌండ్, క్రియేటివ్ రౌండ్, సైన్స్ ప్రయోగాలపై పోటీలు నిర్వహించనున్నారు. ఆయా జిల్లాల్లో నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో ప్రతిభ కనబర్చిన వారిని ఎంపిక చేశారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రయోగాత్మక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో చీఫ్ సైంటిస్ట్ రాధ, జిల్లా సైన్స్ అధికారి రఘురమణ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజు, బీఎన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రవీందర్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉమాకాంత్, పెంటపర్తి ఊశన్న, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



సంక్షోభంలో సంక్షేమ పాఠశాలలు

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు
- నిమ్స్‌లో విద్యార్థినికి పరామర్శ

నవతెలంగాణ-బంజారాహిల్స్

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పాఠశాలలను సంక్షోభంగా మార్చిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో అనారోగ్యం పాలై నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని లీలావతిని శనివారం బీఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ నిర్లక్ష్యం గిరిజన బిడ్డకు శాపంగా మారిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతూ.. విద్యార్థులు ఆస్పత్రుల పాలవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నదని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా కాదు.. కనీసం సొంత జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలను కూడా పట్టించుకోని నిర్లక్ష్యపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విమర్శించారు. ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖల నిర్వహణలో వైఫల్యం కనిపిస్తోందన్నారు. బాధిత విద్యార్థులను చూడటానికి వెళ్తే ప్రతిపక్ష నాయకులను అడ్డుకుంటున్నారన్నారు. తాము ప్రశ్నిస్తే వార్డెన్లు, ప్రిన్సిపల్స్ మీద చర్యలు తీసుకొని చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు. నిధులు విడుదల చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని, పెండింగ్ బిల్లులు క్లియర్ చేయడం లేదని అన్నారు. ఫుడ్ పాయిజన్ కేసులు, కుక్క కాట్లు, పాము కాట్లు, ఎలుక కాట్లు, కరెంటు షాక్‌లు నిత్య కృత్యం అవుతున్నా ప్రభుత్వం ముద్దు నిద్ర వీడటం లేదన్నారు. విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలు నీటి మూటలే అయ్యాయన్నారు. ఇప్పటికైనా కండ్లు తెరిచి గురుకులాల యాత్ర చేపట్టడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. అయితే, గురుకులాల మొక్కుబడి సందర్శన.. ఫొటోలకు పోజులు ఇవ్వడం కాకుండా, విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని సూచించారు. ప్రచారం కోసం కాదు పిల్లల భవిషత్ కోసం ఆలోచించాలని హితవు పలికారు. విద్యార్థులు హాస్టళ్లలో చలికాలం వణుకుతున్నారని, వేడి నీళ్ల లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. బట్టలు కూడా వారికి ఇవ్వలేదని, ఆ సమస్యలు పరిష్కరించాలన్నారు. హాస్టళ్లలో పని చేసే సిబ్బంది వేతనాలు ఇవ్వడం లేదని, గ్రీన్ చానెల్ ఉంటే ఆరు నెలలుగా హాస్టళ్లకు ఎందుకు డబ్బులు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇప్పటి వరకు లీలావతికి ప్రభుత్వం నుంచి ఎలాంటి సపోర్ట్ లేదని, వారి తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్నారన్నారు. లీలావతి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మిగతా విద్యార్థులను అవసరం అయితే నిమ్స్ తరలించి మంచి వైద్యం అందించాలని కోరారు.

ప్రాథమిక విద్యలో జోక్యం చేసుకోండి

- సీఎం రేవంత్‌రెడ్డికి టీఎస్‌పీటీఏ విజ్ఞప్తి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాథమిక విద్యను బలోపేతం చేయడం కోసం జోక్యం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రాథమిక ఉపాధ్యాయుల సంఘం (టీఎస్‌పీటీఏ) రాష్ట్ర కౌన్సిల్ విజ్ఞప్తి చేసింది. ఆదివారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం టీఎస్‌పీటీఏ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ షౌకత్‌అలీ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గడిచిన పదేండ్లలో విద్యారంగంలో జరిగిన విధ్వంసం ఇంకా కొనసాగుతోందని విమర్శించారు. ప్రజా పాలనలో కూడా పరిస్థితి మారకపోతే దానికి అర్థం లేదని తెలిపారు. ప్రాథమిక విద్య పటిష్టంగా ఉండాలంటే దానికి ప్రత్యేకమైన డైరెక్టరేట్ ఉండాలని సూచించారు. విద్యా వ్యవస్థ పటిష్టత కోసం ఏర్పాటు చేసిన విద్యాకమిషన్ దాన్ని నిర్వీర్యం చేసేలా ప్రకటనలు జారీ చేస్తోందని పేర్కొన్నారు. ఏ వ్యవస్థలోనైనా ప్రాథమిక విద్య బలంగానే ఉంటేనే అభివృద్ధి సాధ్యమనీ, ప్రజాస్వామ్యానికి వెన్నెముక లాంటి విద్యకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం దురదృష్టకరమని తెలిపారు. విద్యారంగ సమస్యలపై ముఖ్యమంత్రిని కలవాలంటే పెద్ద ప్రహసనంగా, అసాధ్యంగా మారిందనీ, ఇది రాష్ట్రంలో పనిచేస్తున్న 65 వేల మంది ప్రాథమిక ఉపాధ్యాయులకు ఎంతో ఆవేదనకు గురిచేస్తున్నదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి తక్షణమే సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. గత ప్రభుత్వం హామీ ఇచ్చిన పదివేల హెచ్‌ఎం పోస్టులను తక్షణమే మంజూరు చేసి పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం 317 జీవోను రద్దు చేయాలనీ, 402 జీవో ప్రకారం ఉమ్మడి జిల్లాలో పరస్పర అంగీకారంతో జరిగిన బదిలీలకు సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలని సూచించారు. పెండింగ్ బిల్లులను జాప్యం లేకుండా సీనియార్టీ ప్రకారం చెల్లింపులు జరపడానికి ఆదేశాలివ్వాలని కోరారు. శాసనమండలిలో ప్రాథమిక ఉపాధ్యాయులకు ఆరు నియోజకవర్గాల ఏర్పాటు కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టీఎస్‌పీటీఏ ఉప ప్రధాన కార్యదర్శి ఆర్ రోహిత్ నాయక్, అసోసియేట్ అధ్యక్షురాలు పి సుధారాణి, ఆర్ మంగా, వహిదుల్లా షరీఫ్, ఎన్ రామలింగం, ఎంఎ గఫూర్, డి నరేందర్, డి రాజమౌళి, ఎం కరుణాకర్, సయ్యద్ గౌస్, ఎస్ తిమ్మప్ప, షాహీన్, అన్వర్ అలీ, రాజు, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు రంజిత్‌కు ఫెడరేషన్ పరామర్శ

- ఘటనపై విచారించిన నాయకత్వం



నవతెలంగాణ-హైదరాబాద్

సినీనటుడు మోహన్‌బాబు, అతని అనుచరుల దాడిలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టివి 9 జర్నలిస్టు రంజిత్‌ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) నాయకత్వం పరామర్శించింది. శనివారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ యశోద ఆసుపత్రిని ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు బి. రాజశేఖర్, హెచ్‌యూజే అధ్యక్షులు బి అరుణ్‌కుమార్ తదితరులు సందర్శించారు. ఈ సందర్భంగా రంజిత్ ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. జల్పల్లిలో జరిగిన ఘటన వివరాలను విచారించారు. మోహన్‌బాబు కుమారుడు మంచు మనోజ్ ఆహ్వానం మేరకే జల్పల్లిలోని వారి నివాసానికి వెళ్లామని ఫెడరేషన్ నేతలకు రంజిత్ చెప్పారు. ఇంట్లో నుంచి బయటకు వచ్చిన మోహన్‌బాబును స్పందించాలంటూ లోగోను ముందుకు పెట్టామనీ, ఆయన అదే లోగోను లాక్కుని నాపై దాడి చేశారని రంజీత్ చెప్పారు. తలతోపాటు కంటికి తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. రంజీత్‌కు జరుగుతున్న వైద్యంపై డాక్టర్లతో ఫెడరేషన్ నేతలు అడిగి తెలుసుకున్నారు. అలాగే రంజిత్, ఆయన కుటుంబ సభ్యులకు ఫెడరేషన్ నేతలు ధైర్యం చెప్పారు. త్వరలో కోలుకోవాలని ఆకాంక్షించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం
ఆదివారం డిసెంబర్ 15, 2024 www.navatelangana.com



మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరామ్ కాలనీలోని శ్రీకృష్ణ ఆలయ ప్రాంగణంలో మరాఠా, లింగాయత్ సమాజ్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న అఖండ హరినామ సప్తహ మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ హాజరై శ్రీకృష్ణ, దత్తాత్రేయ స్వామి ఆలయంలో స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ శ్రీధర్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు శాంత్ కుమార్, సంతోష్, బోడ హరికృష్ణ, నాగార్జున, సుమిత్, బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నవతెలంగాణ- బడంగ్‌పేట్

లోక్ అదాలత్‌లో 1055 కేసులు రాజీ

నవతెలంగాణ-హయత్‌నగర్



మెగా జాతీయ లోక్ అదాలత్‌లో మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 1055 కేసులు పరిష్కారం అయ్యాయని హయత్ నగర్ కోర్ట్ 14వ అదనపు జూనియర్ జడ్జి, ఎల్బీనగర్ కోర్ట్ ఆరవ అదనపు జడ్జి శ్రేద్దా సెగల్ అన్నారు. శనివారం హయత్ నగర్ కోర్ట్‌లో మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. రాజీ కాదలచిన కేసుల్లో పరిష్కరం అయ్యే కేసులను కక్షీ దారులు, ఫిర్యాదు దారులు వారి సమయాన్ని వృధా చేసుకోకుండా కేసులు రాజీ అయిన వారికి పోలీసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జడ్జి జయసింహ రావు, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ నందుటి సంతోష్ గౌడ్, బెంచ్ మెంబర్ సరిత, కోర్ట్ సూపరింటెండెంట్ రాములు, న్యాయవాదులు ప్రభాకర్ గౌడ్, రామ్ మోహన్, నాగిరెడ్డి, హేమంత్, వనస్థలిపురం ఏసీపీ కాశీ రెడ్డి, హయత్ నగర్, వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్లు నాగరాజు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు లబ్ది



- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ-నాగోల్ / హయత్‌నగర్

సీఎం సహాయ నిధితో ఎంతో మంది నిరుపేదలు లబ్దిపొందుతున్నారని ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. నాగోల్ డివిజన్ పరిధిలోని త్యాగరాయ నగర్ కాలనీకి చెందిన అలివేలమ్మ మోకాళ్ల నొప్పులకు సంబంధించిన సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు.

ఈ క్రమంలో సీఎం సహాయ నిధి నుంచి 1,00,000(ఒక లక్ష రూపాయలు మంజూరు అయ్యాయి. ఈ మేరకు ఆ చెక్కును ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శనివారం బాధితురాలు భర్త మల్లారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయనిధి ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని కొనియాడారు. పేద ప్రజలకు నాణ్యమైన, అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీఎం సహాయ నిధి అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీఆర్ఎస్ నాయకులు తిలక్ రావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకోవాలి

- ఆరోగ్యానికి, క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి
- రాచకొండ సీపీ సుధీర్ బాబు

నవతెలంగాణ-సిటీబ్యూరో



విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం పౌష్టికాహార ప్రణాళికను అమలు చేస్తూ, వారికి మంచి భవిష్యత్‌ను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. విత్తనం కష్టాలను ఎదుర్కొని బలంగా చెట్టు ఎదిగినట్లుగా, మీరు కూడా కష్టాలను తట్టుకుని గొప్ప స్థాయికి ఎదగాలని సీపీ ఆకాంక్షించారు. తెలంగాణ ప్రభుత్వ గురుకులాలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులను, రాజకీయనాయకులను వసతి గృహాలను సందర్శించాలని ముఖ్యమంత్రి ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో శనివారం అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని బాట సింగారం మహాత్మ జ్యోతిబాపూలే సాంఘిక సమీకృత బాలుర ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన యూనిఫామ్ డైట్ లాంచ్ కార్యక్రమంలో సీపీ ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఎస్‌టీపీ హ్యాండ్ బుక్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు మంచి భోజన సదుపాయాలు అందించేందుకు ముఖ్యమంత్రి ఎనిమిది సంవత్సరాల తర్వాత విద్యార్థి డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచినట్లు తెలిపారు. విద్యార్థులు బలంగా ఉండాలంటే మంచి పౌష్టికాహారం అవసరమని అన్నారు. మంచి పౌష్టిక ఆహారం, ఆరోగ్యం బాగుండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. చిన్న వయసులోనే మంచి ఆహారం తీసుకుంటూ భవిష్యత్‌లో గొప్ప స్థాయిలలోకి చేరి, మంచి ఆఫీసర్లుగా ఎదగాలని విద్యార్థులకు ఆయన సూచించారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఏకరీతి ఆహార ప్రణాళిక ద్వారా విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారాన్ని అందిస్తూ, వారి ఆరోగ్యం కోసం ప్రతి విద్యార్థికి నెల డైట్ ఖర్చును పెంచినట్లు తెలిపారు. ప్రభుత్వం ఈ కార్యక్రమం ద్వారా వెనకబడి ఉన్న వర్గాలకు పౌష్టికాహారం అందించి, వారు మంచి విద్యను అభ్యసించి తమ భవిష్యత్తును మెరుగుపరుచుకునేందుకు అవకాశం ఇస్తోందని అన్నారు.



విద్యార్థులు డాక్టర్, ఐఏఎస్, ఐపీఎస్ కావాలంటే ప్రతి రోజూ పాఠశాలకు హాజరై, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ వంద శాతం అటెండెన్స్‌తో కష్టపడి చదువుకోవాలని అన్నారు. ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలతో సమానంగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని సదుపాయాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో 10/10 జీపీఏ సాధించేందుకు కష్టపడి ఇష్టంగా చదవాలని అన్నారు. సాయంత్రం 10వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని, తల్లిదండ్రులు చదువు ఎంత ముఖ్యం అనే విషయాన్ని గుర్తించి, తమ పిల్లలను పాఠశాలలకు పంపించి, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గ్రూప్-2 పరీక్షకు ప్రత్యేక బస్సులు

- డిపో మేనేజర్ విజయ్

నవతెలంగాణ-హయత్‌నగర్



నేడు, రేపు జరిగే గ్రూప్-2 పరీక్షల కోసం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్టు హయత్‌నగర్-1 డిపో మేనేజర్ విజయ్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ పరీక్షల కోసం వచ్చే అభ్యర్థుల కోసం ఎల్బీనగర్, హయత్‌నగర్ బస్టాండ్‌లలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ కేంద్రాలను ఏర్పాటు చేసి నట్టు పేర్కొన్నారు. అంతేగాక మాజీద్ పూర్ అవంతి, కేవీకే కళాశాలకు...ఎల్బీనగర్ నుండి ఉదయం ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సు, కుంట్లూర్ పల్లవి కాలేజ్ వెళ్లడానికి హయత్ నగర్ నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం గ్రూప్-2 రాసే అభ్యర్థులకు తెలంగాణ ఆర్టీసీ తరుపున ఆల్ ది బెస్ట్ తెలియజేశారు.

ఉరి వేసుకుని గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-హయత్ నగర్



ఉరి వేసుకుని గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. ఇన్‌స్పెక్టర్ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం బండ్లగూడ నుండి గౌరెల్లికి వెళ్లే దారిలో ఇందుకూరి విల్లాస్ పక్కన ఉన్న చెట్ల పొదల్లో గుర్తు తెలియని వ్యక్తి గత రెండు, మూడు నెలల కిందట వైర్‌తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లుగా పోలీసులు గుర్తించారు. కుంట్లూర్‌కు చెందిన సారంగి అలియాస్ వెంకటేష్ ఫిర్యాదుతో శనివారం ఘటనాస్థలానికి క్లూస్ టీమ్‌తో వెళ్లి ఆధారాలు సేకరించి, పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సీనియర్ సిటిజన్లను గౌరవిద్దాం

- సమాజ అభివృద్ధిలో సీనియర్ సిటిజన్ల కృషి ఎనలేనిది
- రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మెన్ మల్‌రెడ్డి రాంరెడ్డి



నవతెలంగాణ - ఎల్బీనగర్

సమాజ అభివృద్ధికి సీనియర్ సిటిజన్లు చేస్తున్న కృషి ఎనలేనిదని, వృద్ధులైన తల్లీదండ్రులను గౌరవంగా చూసుకోవడం పిల్లలు బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మెన్ మల్ రెడ్డి రాంరెడ్డి అన్నారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్‌లో శనివారం నిర్వహించిన సమావేశానికి మల్ రెడ్డి రాంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు ఒక ఎకరా భూమి ఉన్నదని, దానిలో బిల్డింగ్ కట్టడానికి రూ.15 లక్షలు సహాయం చేస్తామని చెప్పారు. వయోవృద్ధులు మరియు తల్లీదండ్రుల పోషణ సంక్షేమం బాధ్యత పిల్లలదే అని అన్నారు. వృద్ధుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.పది లక్షల వరకు అందిస్తున్నట్టు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నట్టు, అదేవిధంగా సీనియర్ సిటిజెన్స్ కూడా ఆర్టీసీ బస్సులో తగ్గిపు ఛార్జిల సౌకర్యం కల్పిస్తున్నట్టు తెలిపారు.

డిప్యూటీ కమిషనర్ జీహెచ్ఎంసీ డాక్టర్ తిప్పర్తి యాదయ్య మాట్లాడుతూ కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి, ఎలక్ట్రిసిటీ, పార్కులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్స్‌కు సహకరిస్తున్నామని చెప్పారు. బీస్తీ దవాఖానాలో స్పెషల్ ట్రీట్మెంట్ చేస్తున్నామని తెలిపారు. ఇంకా అదనపు సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. కాలనీలో వర్షపు నీరు పోవడానికి బాక్స్ డ్రైవ్ నిర్మించాలని, కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు, సీనియర్ సిటిజన్ భవన్‌ను నిర్మించాలని ఉజ్జిని రత్నాకర్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో సంకపల్లి సుధీర్ రెడ్డి, నాగోల్ డివిజన్ కార్పొరేటర్ అరుణ సురేందర్ యాదవ్, మన్సురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, హయత్ నగర్ సర్కిల్ ఆసరా సంఘాల అధ్యక్షులు పార్టీ యాదిరెడ్డి, కార్యదర్శి హరినాథ్ బాబు, డా.నాగేశ్వరరావు, కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ మోహనా చారి, కార్యదర్శి కేవీ నరసింహారెడ్డి, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి.మల్లేష్, కార్యదర్శి ఉజ్జిని రత్నాకర్ రావు, కార్యవర్గ సభ్యులు అయ్యవారి జానకి, మంజుల రెడ్డి డివిజన్ అధ్యక్షురాలు, పన్యాల జైపాల్ రెడ్డి డైరెక్టర్, గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, ఉదయ్, లోకేష్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ- నాగోల్

వృద్ధులైన తల్లీదండ్రులను గౌరవంగా చూసుకోవడం సంతానం బాధ్యత అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. శనివారం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మధురానగర్ కాలనీ 5వ వార్షికోత్సవ ఆత్మీయ సమ్మేళనానికి రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మెన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వయోవృద్ధులు మరియు తల్లీదండ్రుల పోషణ సంక్షేమ చట్టం 2007 మరియు హిందూ దత్తత పోషణ చట్టం 1956 ప్రకారం వృద్ధులైన తల్లీదండ్రుల పోషణ బాధ్యత పిల్లలదే అని అన్నారు. వృద్ధుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని తెలిపారు. కాలనీలో వర్షపు నీరు పోవడానికి బాక్స్ డ్రైవ్ నిర్మించాలని, కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు, సీనియర్ సిటిజన్ భవన్ అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ మధురానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి, మల్లేష్, కార్యదర్శి రత్నాకర్ రావు, ఉపాధ్యక్షులు చక్రధర్, జాయింట్ సెక్రెటరీ ప్రశాంత్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ జగదీశ్వర్‌లు ఎమ్మెల్యే కు మెమోరాండం అందజేశారు.



'విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తున్న ప్రభుత్వం'





నవతెలంగాణ-బడంగ్‌పేట్

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం గురుకుల పాఠశాలల విద్యార్థుల విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న గుర్రంగూడలోని తెలంగాణ రాష్ట్ర మైనార్టీ గురుకుల పాఠశాల బాలుర ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం మెస్, కాస్మోటిక్ చార్జీల పెంపును హర్షిస్తూ కామన్ డైట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ..ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థల పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా పౌష్టికాహారం అందజేస్తుందన్నారు. అనంతరం విద్యార్థులలో కలసి సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ రాజు, డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కమిషనర్ పి. సరస్వతి, కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్, వంగేటి ప్రభాకర్, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ మణిపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ బాలరాజు, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాన్ యాదవ్, నాయకులు వీరకర్ణా రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, మురళీమోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చదువుతో సమాజంలో గౌరవం :ఎస్పీ దేవేందర్ సింగ్

నవతెలంగాణ- బడంగ్‌పేట్



రాష్ట్ర ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారంతో విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని, విద్యార్థులకు విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందని ఎస్పీ దేవేందర్ సింగ్ అన్నారు. శనివారం తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్‌లో కామన్ డైట్ ప్లాన్, కాస్మోటిక్ చార్జీల పెంపుదల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఎస్పీ దేవేందర్ సింగ్, డీఎస్పీ కేవీఎం ప్రసాద్, బాలాపూర్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ పాల్గొని కామన్ డైట్ మెనూను ప్రారంభించారు. తర్వాత విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలను వీక్షించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులకు మెరుగైన విద్య, పౌష్టికాహారం అందితే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటూ, విద్యలో చక్కగా రాణిస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలలో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు గతంలో ఉన్న డైట్‌ను తొలగించి.. ప్రస్తుతం డైట్ చార్జీలను 40%, కాస్మోటిక్ చార్జీలను 200% పెంచడంతో విద్యార్థులకు మంచి ఆహారం అందుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి అధికారులు భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వి. యాదయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లీదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెను ప్రకారం అందించాలి

నవతెలంగాణ-హయత్‌నగర్



ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు మెను ప్రకారం మంచి భోజనాన్ని అందించాలని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. డివిజన్‌లోని వసంత్‌నగర్‌లో ఉన్నటువంటి తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ప్రభుత్వం పెంచిన డైట్ మెనూను శనివారం కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రారంభించారు. తర్వాత విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 8 సంవత్సరాల తర్వాత రెసిడెన్షియల్ స్కూల్స్‌లో భోజన, కాస్మోటిక్స్‌పై నిధులు పెంచడాన్ని అభినందించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్ లో మరిన్ని మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని కోరారు. విద్యార్థులకు మంచి భోజనంతో పాటు, అని రంగాల్లోనూ రాణించే విధంగా ప్రణాళికను రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. నేటి బాలలే రేపటి పౌరులు గనుక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా రెసిడెన్షియల్ స్కూల్స్‌లోని విద్యార్థులను ప్రోత్సహించేందుకు పోటీ పరీక్షలు, స్కూల్ లెవెల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. హాస్టల్‌లో ఎలాంటి సమస్యలున్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. హాస్టల్ విద్యార్థులకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ తహసీల్దార్ జానకి, చీఫ్ ప్లానింగ్ అండ్ స్పెషల్ యూనిఫామ్ డైట్ ఆఫీసర్ సౌమ్య, ఎడ్యుకేషన్ అడల్ట్ స్పెషల్ ఆఫీసర్ నాగ లక్ష్మి, ప్రిన్సిపల్ దేవి రెడ్డి జ్యోతి, విద్యార్థుల తల్లీదండ్రులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- నాగోల్

కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు మంచి భోజనం అందించాలని కొత్తపేట నాగోలు డివిజన్ల కార్పొరేటర్లు నాయి కోటి పవన్ కుమార్, చింతల అరుణ సురేంద్రనాథ్ యాదవ్‌లు అధికారులకు సూచించారు. కొత్తపేట డివిజన్ పరిధిలోని న్యూ నాగోలు కాలనీలో ఉన్న ఎస్టీ ప్రభుత్వ హాస్టల్ నూతన కామన్ డైట్ మెనూను శనివారం డీఎస్‌ఓ వెంకటేశ్వర్లతో కలిసి వారు ప్రారంభించారు. తర్వాత హాస్టల్ గదులు, బాత్రూంలను, తాగు నీటి సదుపాయలను పరిశీలించారు. ఇంకా హాస్టల్లో వున్నటువంటి సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కొత్త మెను ప్రకారం విద్యార్థులకు మంచి భోజనం, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని వార్డెన్ గోపాల్ రెడ్డికి సూచించారు. అనంతరం కార్పొరేటర్ విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సిద్ధు, నాయకులు కొత్త తిరుమల్ వెంకట్ రెడ్డి, గట్టు మహేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి
- రఘు హెూమ్స్ కాలనీలో డ్రయినేజీ నిర్మాణ పనులు ప్రారంభం





నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్‌లోని రఘు హెూమ్స్ కాలనీలో డ్రైనేజీ నిర్మాణం పనులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి శనివారం కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా అభివృద్ధి సంక్షేమానికి కోట్లాది రూపాయల నిధులతో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గూడెపు ఇంద్రసేన, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభన్ యాదవ్, నాయకులు బంగారి మురళీమోహన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్‌లోని మల్లికార్జున నగర్ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి శనివారం స్థానిక కార్పొరేటర్ రామోజీ అమిత శ్రీశైలంచారితో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, నాయకులు రామోజీ శ్రీశైలం, లక్కీశెట్టి మనోహర్, భాను, కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
ఆదివారం | డిసెంబర్ 15, 2024 | www.navatelangana.com

సెయింట్ పాల్స్ హై స్కూల్‌లో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-ఘట్‌కేసర్



ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని అవుషాపూర్‌లో ఉన్న సెయింట్ పాల్స్ హై స్కూల్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పాఠశాల ఆవరణలో మలక్‌పేట్ యశోద ఆస్పత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సెయింట్ పాల్స్ హై స్కూల్స్ డైరెక్టర్ డాక్టర్ కిషోర్ కుమార్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డితో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో 300 పైగా మందికి గుండె, బీపీ, షుగర్, దంతా, చర్మ కంటి, స్త్రీ వ్యాధి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ పాల్స్ హై స్కూల్ డైరెక్టర్‌లు ఎ. శ్రావణ్ కుమార్ రెడ్డి, జి. విజయ్ చంద్ర, యు. వరప్రసాద్, ప్రిన్సిపల్ సుశీల, నాయకులు ఏనుగు మచ్చేందర్ రెడ్డి, జిల్లాల రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలి

నవతెలంగాణ-ఉప్పల్



సమాజ సేవ లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ అన్నారు. శనివారం డివిజన్‌లో చైల్డ్ వికాస్ ఫౌండేషన్ ట్రస్టు పుష్పారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లాంకెట్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ చైల్డ్ వికాస్ ఫౌండేషన్ ట్రస్ట్ పుష్పారెడ్డి మేనేజర్ రమేష్‌లు పేదలకు విద్యా వైద్యం విషయంలో ఎంతో సహకరిస్తున్నారని తెలిపారు. చిల్కానగర్ డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాలకు సహకారించాలని కోరారు. జీహెచ్‌ఎంసీ శానిటేషన్ సిబ్బందికి 100 బ్లాంకెట్లకు పైగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, నాయకులు కోకొండ జగన్, కొండల్ రెడ్డి శ్యామ్, బీజేపీ నాయకులు రామరాజు, అజయ్ గుప్తా, చైల్డ్ వికాస్ ఫౌండేషన్ సభ్యులు అలివేలు, మమత, లక్ష్మి, టీమ్ మెంబర్స్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని కొర్రెముల గ్రామానికి గాలి సత్యనారాయణకు మంజూరైన రూ.49.500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొర్రెముల మాజీ సర్పంచ్ ఓరుగంటి వెంకటేష్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ బొడ్డు నాగార్జున, సంతు స్వామి, తదితరులున్నారు.

ఘనంగా దత్తాత్రేయ స్వామి జయంతి



- పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ షిరిడీ సాయిబాబా దేవాలయం నందు షిరిడీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీదత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డిలు హాజరయ్యారు. వారిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. ఉదయం కాగడ హారతి నిర్వహించి శ్రీదత్తాత్రేయ స్వామికి ప్రత్యేక అభిషేకం, ధునిపూజ, గురు చరిత్ర పారాయణం చేశారు. ఈ సందర్భంగా సంస్థాన్ ట్రస్ట్ వారు దాదాపుగా 2000 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంకాలం స్వామి వారి సేవా పల్లకి ఉంటుందని తెలిపారు. సంస్థాన్ చైర్మెన్ బండారి రాజిరెడ్డి సంస్థాన్ అధ్యక్షులు కె.నాథం చారి, సెక్రటరీ పీవీజీ రాజారావు, బేతి పాండు, కోశాధికారిగా పి.వీరభద్రరావు, టి.సత్యనారాయణ, తదితరులున్నారు.

అనురాగ్ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో 'దయాదానం'



నవతెలంగాణ - పోచారం

హైదరాబాద్ అనురాగ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్, యూనిట్-1 ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో "దయాదానం" అనే సేవా కార్యక్రమం డిసెంబర్ 13, 14 తేదీల్లో విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు మరియు, అధ్యాపకులు కలిసి బట్టలు, స్టేషనరీ, స్వెటర్లు, కిరాణా సరుకులు, దుప్పట్లు సేకరించి వాటిని హైదరాబాద్, ఉప్పల్ పరిసర ప్రాంతంలోని వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాలకు అందజేశారు. 25మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవాభావంతో తన భాద్యతను నిర్వహించారు. 100 మందికిపైగా విద్యార్థులు, అధ్యాపకులు విరాళాలు అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. కాగా ఈ కార్యక్రమాన్ని స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ వారు ప్రారంభించారు.


పున:రుత్పాదక శక్తిపై అధ్యాపకులకు వర్క్‌షాప్

నవతెలంగాణ-జవహర్ నగర్



జవహర్ నగర్‌లోని బిట్స్ పిలానీ క్యాంపస్‌లో శనివారం తెలంగాణ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, హైద్రాబాద్ సెంటర్ ఫర్ రీసెర్చ్ ఎక్సలెన్స్ ఇన్ నేషనల్ సెక్యూరిటీ (క్రెన్స్) సహకారంతో పున:రుత్పాదక శక్తి అవగాహనపై హైదారాబాద్‌కు చెందిన పలు ఉన్నత పాఠశాలలకు చెందిన ఆధ్యాపకులకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా గ్రీన్ ఎనర్జీసెంటర్ ఎడ్, ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డాక్టర్ మధు చంద్రిక చటోపాధ్యాయ హజరైయ్యారు. ఈ సందర్భంగా బిట్స్ పిలానీ అడ్మినిస్ట్రేషన్ ప్రొఫెసర్ పి.యోగీశ్వరీ మాట్లాడుతూ..ఉపాధ్యాయుల ద్వారా పున:రుత్పాదక ఇంధన వనరులపై సమాచారాన్ని విద్యార్థులకు నేరుగా అందించేందుకు ఒక రోజు వర్క్ షాప్ నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సుహర్వేష్, జీఆర్ హెడ్ డిపార్ట్మెంట్ ఆఫ్ కెమికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ యోగోవ్రిద్యూ, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ శబరీష్, జీఆర్ కన్వీనర్లు పరమేశ్వరన్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

క్రిస్మస్ ప్రాముఖ్యతను తెలియజేస్తూ ర్యాలీ



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం కానాను చర్చి, షాలోము చర్చి, ఫెయిత్ హెూప్ లవ్ చర్చిల ఆధ్వర్యంలో వినాయక్ నగర్‌లోని బెథెలు చర్చి నుండి నేరేడ్‌మెట్ వరకు ప్రదర్శన చేస్తూ, పాటలు పాడుతూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పిల్లలకు గిఫ్టులను పంపిణీ చేశారు. కార్యక్రమం పాల్గొన్న ప్రతి ఒక్కరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ ప్రాముఖ్యత గురించి సౌహార్ద సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సుకుమార్, క్రైస్తవ నాయకులు సెర్ల అనిల్, పాస్టర్ ఇశ్రాయిల్, పాస్టర్ వినోద్, బ్రదర్ డెన్ని, ఎస్తేరు, మోజస్, రాజు, యాకూబ్, శాంసన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-సిటీబ్యూరో, ఘట్‌కేసర్





విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన పౌష్టికాహారాన్ని అందించడమే కాకుండా తల్లిదండ్రులకు ఈ సొసైటీలపై నమ్మకాన్ని మరింత పెంపొందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు అన్నారు. ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలు పెంచిన సందర్భంగా శనివారం ఘట్‌కేసర్ మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఫైన్ ఆర్ట్స్ స్కూల్, రెసిడెన్షియల్ స్కూల్‌లో సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను విద్యార్థులు మార్చ్ ఫాస్ట్‌తో గౌరవ వందనం చేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. ప్రభుత్వంపై నమ్మకంతో తమ పిల్లలను దశాబ్దాలుగా ఇక్కడ ఉంచారనీ, వారికి విద్యా భద్రత కల్పిస్తారని భావించే తల్లిదండ్రులు ఇప్పటి నుంచి హైజిన్ పౌష్టికాహారం, యూనిఫామ్, షూస్, సాక్సులు, కాస్మొటిక్ చార్జీలు అందిస్తున్న విషయాన్ని గ్రహించాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి దశాబ్దాలుగా మారకుండా ఉన్న మెస్ చార్జీలను 40 శాతానికి పెంచడంతోపాటు విద్యార్థులకు మెనూ చాట్‌లో నిర్ణయించిన ప్రకారం పౌష్టికాహారాన్ని మాత్రమే అందించాలనీ, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఫ్యాకల్టీకి సూచించారు. నాణ్యతా ప్రమాణాలతో కూడిన పౌష్టికాహారాన్ని అందించేందుకు వంట వారికి ప్రత్యేక శిక్షణను ఇప్పించడంతోపాటు హైజీన్ నిర్వహణ ఎలా చేయాలో నేర్పించడంతోపాటు ఆహారం రుచికరంగా ఎలా వండాలో కూడా నేర్పిస్తారని తెలిపారు. ఇక్కడ చేరే విద్యార్థులకు మంచి చదువు భద్రతతో పాటు పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించి వారి ఆరోగ్యం పట్ల కూడా బాధ్యత వహిస్తున్నట్టు తల్లిదండ్రులు గ్రహించేలా ఫ్యాకల్టీ శ్రద్ధ వహించాలన్నారు. ఇప్పటి వరకు పిల్లలు ఇక్కడ ఏం తింటున్నారో వారి తల్లిదండ్రులకు తెలుసు అనీ, దానికంటే గొప్పగా, అద్భుతంగా కొత్త మెనూలను ప్రారంభిస్తున్నామనీ, ఆ మెనూల ప్రకారం తూచా తప్పకుండా పాటిస్తామని తెలిపారు. పెరిగిన కాస్మొటిక్ చార్జీలను విద్యార్థులకు అందజేస్తామనీ, ఫ్యాకల్టీ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం కొత్తగా ఏర్పాటు చేసిన మెనూతో ప్రత్యేక లంచ్ పిల్లలతోపాటు వారి తల్లిదండ్రులకు కూడా అందిస్తామన్నారు. రాష్ట్రస్థాయిలో అన్ని వసతి గృహాల్లో ఒకే రకమైన పౌష్టికాహారాన్ని అందించేందుకు, అన్ని వసతి గృహాల్లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. ముందుగా వసతి గృహంలోనే తరగతి గదులను వంటశాలను స్టోర్ రూంలను పరిశీలించి సంబంధిత వివరాలను స్కూల్ ప్రిన్సిపాల్స్‌ను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. విద్యార్థులు నాట్యంతో గానంతో అందరిని అలరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ అధికారి వినోద్ కుమార్, ఘట్‌కేసర్ తహశీల్దార్, స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



సైన్స్ ఫెయిర్‌తో సృజనాత్మకత వెలికితీత

- ట్రాఫిక్ ఏసీపీ ఎంవీ శ్రీనివాస్ రావు
- మల్లాపూర్ శ్రీనివాసరావు
- మోడల్ హై స్కూల్‌లో విజ్ఞాన ప్రదర్శనలు

నవతెలంగాణ - చర్లపల్లి



విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీయడానికి సైన్స్ ఫెయిర్ ఎంతో ఉపయోగపడుతుందని మల్కాజిగిరి ట్రాఫిక్ జోన్ ఏసీపీ ఎంవీ.శ్రీనివాసరావు అన్నారు. శనివారం మల్లాపూర్‌లోని శ్రీనివాస రావు మోడల్ హైస్కూల్‌లో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనను స్కూల్ కరెస్పాండెంట్ జి.శ్రీనివాస రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. ఆధునిక కాలంలో సైన్స్ అండ్ టెక్నాలజీ మనుషుల జీవితాల్లో భాగమైందన్నారు. మనం వాడుతున్న ప్రతీ వస్తువు పరిశోధనల ద్వారా ఆవిష్కరించి నవేనని, విద్యార్థులు వినూత్నంగా ఆలోచనలు చేస్తేనే గుర్తింపు వస్తుందన్నారు. న్యూటన్, ఐన్‌స్టీన్, సీవీ రామన్, తదితరులు వినూత్న ఆలోచనలతో గొప్ప శాస్త్రవేత్తలు అయ్యారని గుర్తు చేశారు. ఆవిష్కరణలకు అంతం లేదని, ప్రస్తుతం వాడుతున్న వాటికంటే ఇంకా ఆధునిక, సౌకర్యవంతమైన వస్తువులు వస్తే ఎంతో డిమాండ్ ఉంటుందన్నారు. కార్లు, కంప్యూటర్లు, ఫోన్, ఇంటర్నెట్‌తో పాటు విమానాలు, రాకెట్ల తయారీలో ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. ప్రతీ ఏడాది అడ్వాన్స్ మోడల్స్ వస్తున్నాయన్నారు. మొదట బ్లాక్ అండ్ వైట్ టీవీ స్థానంలో కలర్ టీవీలు వచ్చాయని, ఇప్పుడు ప్లాస్మా, వాల్ పేపర్ టీవీలు వస్తున్నాయన్నారు. గతంలో ల్యాండ్ లైన్ ఫోన్ ఉండేదని, తరువాత కీప్యాడ్ ఫోన్, ఇప్పుడు స్మార్ట్‌ఫోన్, భవిష్యత్తులో ఇంకా ఎంత ఆధునికం అవుతుందో చూడాలన్నారు. ప్రస్తుతం కాలుష్యంతో వాతావరణం దెబ్బతింటోందని, దానిని ఎలా కంట్రోల్ చేయాలనే విషయంలో పరిశోధనలు చేయాలన్నారు. వ్యవసాయ రంగంలో తక్కువ నీటితో పంటలు ఎలా పండించాలి, రైతులకు మంచి దిగుబడులు ఎలా రాబట్టాలనే విధంగా పరిశోధనలు చేస్తూ రైతులకు మేలు చేయాలన్నారు. బాగా చదువుకొని సైంటిస్టులు కావాలని, అందరికీ ఉపయోగపడే ఆవిష్కరణలు చేయాలని కోరారు.



విద్యార్థుల సృజనకు వేదిక విజ్ఞాన మేళా

- కరస్పాండెంట్ శ్రీనివాస్ రావు

ప్రకృతి వైపరీత్యాలను ఎలా గుర్తించాలి. ప్రయాణాల్లో ప్రమాదాలకు గురికాకుండా నివారించేదెలా.. తదితర నమూనాలను తయారుచేసి విద్యార్థులు ప్రదర్శించారని శ్రీనివాసరావు మోడల్ హై స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్ రావు అన్నారు. సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థిని విద్యార్థులు రకరకాల మోడల్స్‌ను తయారు చేసి ప్రదర్శించారు. ప్రధానంగా గగన్‌యాన్ మోడల్, రోబో, హైడ్రాలిక్ బ్రిడ్జి, ట్రాఫిక్ ఎడ్యుకేషన్ మొదలైన మోడల్స్ అందరిని అమితంగా ఆకట్టుకున్నాయన్నారు. ఈ ప్రదర్శనను విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు సమీప కాలనీ వాసులందరూ తిలకించారు. విజ్ఞాన ప్రదర్శనలో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ లక్ష్మీసత్య ఇచార్జిలు, ఉపాధ్యాయ బృందం కె.రాజ్యలక్ష్మి, వి.మురళీకృష్ణ,ఆర్. బ్రహ్మయ్య, జి.ప్రసన్న, బి.అనురాధ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఖరికి నిరసనగా 16,17 తేదీలలో ధర్నా



- సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాయకులు బంగారు నర్సింగ రావు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా డిసెంబర్ 16, 17 తేదీల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమంను జయప్రదం చేయాలని సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాయకులు బంగారు నర్సింగ్ రావు పిలుపునిచ్చారు. తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం గౌరవ వేతనం, పెండింగ్ బిల్లు, గుడ్డుకు అదనంగా డబ్బులు వెంటనే ఇవ్వాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మల్కాజిగిరి ఎంఈఓ సురేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మల్కాజిగిరి తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) నాయకులు వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు బంగారు నర్సింగరావు మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా పిల్లలకి ఇచ్చే మెనూ చార్జీలు పెంచాలన్నారు. పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేసి, మధ్యాహ్న భోజన కార్మికులకు కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ పదివేల రూపాయల వేతనం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజనం పథకాన్ని అక్షయపాత్ర లాంటి స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వకూడదని, గుడ్డుకు అదనంగా డబ్బులు చెల్లించి, గుడ్డు బహిరంగ మార్కెట్లో ప్రస్తుతం ఎనిమిది రూపాయలు ఉన్నదని, కానీ ప్రభుత్వం ఐదు రూపాయలు మాత్రమే ఇస్తుందన్నారు. పాత వాటికి ఇంతవరకు బిల్లులు రావడం లేదని చెప్పారు. పెరిగిన రేట్ల మూలంగా అధిక భారాన్ని మోయాల్సి వస్తుందన్నారు. ప్రతినెలా సకాలంలో బిల్లులు చెల్లించాలని కోరారు. పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్మెంట్ సిస్టం (పిఎఫ్ఎంఎస్) ద్వారా బిల్లులు, జీతాలు చెల్లించాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా ఈ నెల వంట బందు పెట్టి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ ధర్నాలో మల్కాజిగిరి, అల్వాల్ మండల పరిధిలో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికులు, వర్కర్స్, సహాయకులు అందరూ పాల్గొనాలని పిలుపునిచారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ నాయకులు సువర్ణ, చంద్రకళ, శైలజ, మంగ, సుశీల, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయడమే లక్ష్యం

- ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్

నవతెలంగాణ-కాప్రా, చర్లపల్లి





రాష్ట్రంలోని గురుకుల పాఠశాల విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, హౌసింగ్ డిపార్టుమెంట్ ప్రభుత్వ కార్యదర్శి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్ అండ్ ఐజీ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ అన్నారు. శనివారం కుషాయిగూడ పద్మావతి కాలనీలోని కుత్బుల్లాపూర్ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కామన్ డైట్ కార్యక్రమానికి ముఖ్యతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గురుకుల పాఠశాల విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో పాటు ఆరోగ్యంగా ఉండేలా పౌష్టికాహారాన్ని అందజేస్తున్నామని తెలిపారు. గుడ్లు, మాంసాహారం, ఇతర పౌష్టికాహారాలను గతంలో కంటే అదనంగా ఇస్తున్నామన్నారు. కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం భారీగా పెంచిందన్నారు. పౌష్టికాహారంపై 40 శాతం పెంచగా కాస్మోటిక్స్‌పై 200పై శాతం పెంచిందన్నారు. గురుకుల పాఠశాల విద్యార్థుల అవసరాలను గుర్తించి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క డైట్ పెంపు నిర్ణయాన్ని తీసుకున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు బాటలు వేయాలని సూచించారు. తాను కూడా గురుకుల పాఠశాలలో చదివి ఉన్నత స్థాయికి చేరుకున్న విషయాన్ని విద్యార్థులకు తెలిపారు. మేడ్చల్ జిల్లా రిజిస్ట్రార్ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. కుషాయిగూడ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ఎలాంటి సదుపాయాలు కావాలన్నా తాను స్వచ్ఛందంగా అందజేస్తానన్నారు. విద్యార్థులు మంచి విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సునీత రాణి మాట్లాడుతూ..పాఠశాలలో 460 మంది బాలికలు చదువుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల సాధించిన ప్రగతి వివరాలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. అలాగే గురుకుల పాఠశాలలో అందజేస్తున్న విద్య ప్రమాణాలు, సౌకర్యాలపై ప్రదర్శించిన నాటకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అంతకుముందు జ్యోతి బుద్ధ ప్రకాష్ గురుకుల పాఠశాలలోని ఉపాధ్యాయుల హాజరు పట్టిక, తరగతి గదులు, ల్యాబ్, వంటశాల, మరుగుదొడ్లు, హాస్టల్ గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించిన ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు భోజనాలను అందిస్తున్న సిబ్బందికి బహుమతులను అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి గోపాలరావు, మోహన్ రావు, కాప్రా సబ్ రిజిస్ట్రార్ వనజ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అన్నోజిగూడ ప్రాథమిక స్కూల్‌లో అదనపు గది ప్రారంభం

నవతెలంగాణ - పోచారం



పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ ప్రాథమిక పాఠశాలలో కీర్తిశేషులు బోయపల్లి నర్సమ్మ, సత్తిరెడ్డిల జ్ఞాపకార్థంగా రూ.8.50 లక్షలతో ఏర్పాటు చేసిన అదనపు గదిని ఘట్‌కేసర్ రైతు సహకార సంఘం బ్యాంకు మాజీ వైస్ చైర్మెన్ బోయపల్లి మల్లారెడ్డి , మున్సిపల్ చైర్మెన్ బోయపల్లి కొండల్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గొంగళ్ళ మహేష్, సర్వి రవీందర్ గౌడ్, ప్రధానోపాధ్యాయురాలు దొండి బాయి, ఘట్‌కేసర్ రైతు సహకార సంఘం బ్యాంకు మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తి రెడ్డి, నాయకులు శేఖర్ ముదిరాజ్, సామల బుచ్చిరెడ్డి, అబ్బవతిని నరసింహ, ఆకిటి బాల్ రెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్, సుర్వి శ్రీనివాస్, బోయపల్లి అచ్చిరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, రఘురాం రెడ్డి తదితరులున్నారు.

కార్పొరేటర్ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



హనుమంతుడి వ్రతం సందర్భంగా (ఆంజనేయస్వామి, సీతమ్మ అమ్మవారిని లంకలో కనుగొన్నరోజు) మారుతీ నగర్‌లోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం లో ప్రభుగుప్తా, కిరణ్, ప్రవీణ్, ఆదిత్య, సాయి టెక్స్‌టైల్స్ కిరణ్ పాల్గొన్నారు.

విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలి



- రాచకొండ డీసీపీ పద్మజా
- మైనారిటీ స్కూల్‌లో డైట్ మెనూ ప్రారంభం

నవతెలంగాణ-శామీర్‌పేట

విద్యార్థులు శ్రద్ధాసక్తులతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని రాచకొండ డీసీపీ పద్మజా సూచించారు. మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం జగ్గంగూడ గ్రామ పరిధిలోని మైనారిటీ బాలుర పాఠశాలలో శనివారం డైట్ మెనూ ఆవిష్కరించారు. అనంతరం ప్రిన్సిపాల్ కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో డీసీపీ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల అయినప్పటికీ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందించాలన్నారు. మంచి వాతావరణంలో కాలుష్యానికి దూరంగా పాఠశాల ఉందన్నారు. కొత్తగా ప్రారంభించిన మెనూ విద్యార్థుల ఆరోగ్యానికి దోహదపడుతుందన్నారు. అదేవిధంగా మైనారిటీ పాఠశాలలో కిచెన్, డార్మెటరి, అకాడమిక్ బ్లాకును, డైనింగ్ ఏరియాను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మంగతాయారు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

వెస్ట్ శ్రీకృష్ణా నగర్‌లో స్వచ్ఛ భారత్

- పాల్గొన్న మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి డివిజన్ వెస్ట్ శ్రీకృష్ణానగర్‌లో శనివారం నిర్వహించిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీలోని పలు ప్రదేశాలలో పేరుకు పోయిన చెత్తను, మట్టిని ఎత్తించినట్టు తెలిపారు. చెత్తను తీసుకుపోయే రాంకీ సంస్థకు చెందిన వాహనాలు సరైన సమయానికి రావట్లేదని సిబ్బంది తన దృష్టికి తీవడంతో వెంటనే ఫోన్ ద్వారా ఏఎంఓహెచ్‌కు సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు రామకృష్ణ, శశాంక్, రాజు, రాము, బీజేపీ నాయకులు మురళి గౌడ, రవి, తదితరులు పాల్గొన్నారు.



భరత్ నగర్‌లో ఉచిత ఈఎన్‌టీ క్యాంప్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బోరబండ డివిజన్ భరత్ నగర్‌లో ఆశ్రయి ఆకృతి ఎన్జీవో ఆధ్వర్యంలో ఉచిత ఈఎన్‌టీ చెకప్ క్యాంపును శనివారం నిర్వహించారు. బోరబండ కార్పొరేటర్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా పసివుద్దీన్ ఆదేశాల మేరకు.. ఆయన సతీమణి హబీబా సుల్తాన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అన్ని ఏర్పాట్లు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రయ్-ఆకృతి ఎన్‌జీఓ డాక్టర్.శివరాములు, భరత్ నగర్ బస్తీ ప్రెసిడెంట్ సైయ్యద్ ఖాయ్యుమ్, ఆడియోలాజిస్ట్ భార్గవ రావు, మేనేజర్ వెంకట్రామన్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాస గోపరాజు, సైకాలజిస్టులు స్కూలు విద్యార్థులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన అండర్ 24 వెయిట్ కేటగిరీ 1వ రాష్ట్ర స్థాయి తాయ్క్వాండో మీట్ ఇంటర్ స్కూల్ పోటీలలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో రెండో తరగతి చదువుతున్న గడ్డం నిర్వాన్ సిల్వర్ మెడల్ గెలుచుకున్నాడు. ఈ సందర్భంగా కోచ్‌లు భాస్కర్, చిరంజీవిలు పోర్టల్ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన చేసిన నిర్వాన్‌ను అభినందించారు.

నవతెలంగాణ-చర్లపల్లి

వీరస్వామి నగర్ అభివృద్ధికి కృషి



- మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కె.ఎం.ప్రతాప్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

వీరస్వామి నగర్ అభివృద్ధికి కృషి చేస్తానని రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు కె.యం. ప్రతాప్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వీరస్వామి నగర్‌లో సంక్షేమ సంఘం వారు ఏర్పాటు చేసిన కాలనీ ఆర్చి (కమాన్), కమ్యూనిటీ హాల్, కుత్బుల్లాపూర్ సర్కిల్ - 25, జీహెచ్ఎంసీ వారిచే వేయించిన సీసీ రోడ్డును మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం కుత్బుల్లాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కూన వీరస్వామి గౌడ్ వర్ధంతి సందర్భంగా.. ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ వీరస్వామి నగర్‌ను అన్ని విధాల అభివృద్ధి పరిచామన్నారు. పదవి ఉన్నా, లేకున్నా వీరస్వామి నగర్ సంక్షేమ సంఘం వారికి అందుబాటులో ఉంటూ.. తన వంతు సహాయ సహకారాలను అందిస్తానన్నారు. త్వరలో సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో వీరస్వామి నగర్ కమ్యూనిటీ హాల్ స్థలదాత కూన రామ్ చందర్ గౌడ్, అన్నదాన దాతలు కూన రాజ్ కుమార్ గౌడ్, కూన రవికుమార్ గౌడ్, వీరస్వామి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు గార శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు అప్పలనా యుడు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్,కోశాధికారి రామన్న, వీరస్వామి నగర్ బసీవాసులు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు కృషి చేయాలి



- కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి

నవతెలంగాణ-కూకట్‌పల్లి

పార్టీ అభివృద్ధికి నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా కృషి చేయాలని కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా.. కూకట్‌పల్లిలో కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో..ప్రజాపాలన విజయోత్సవంలో ముగింపు కార్యక్రమాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమం, శుక్రవారం రాత్రి మూసాపేటలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ క్రమశిక్షణను ఎవరు ఉల్లంఘించినా అవి నీతికి పాల్పడినా వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించ బోమని హెచ్చరించారు. కూకట్‌పల్లిలో స్థానిక నాయకత్వం బలంగా ఉందని అందరూ సహకరించాలని సూచించారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుంద న్నారు. నియోజకవర్గంలో 4,500 ఇందిరమ్మ ఇండ్లు సిద్ధంగా ఉన్నాయన్నారు. అర్హులైన లబ్ధిదారులకు వీటిని త్వరలోనే కేటాయిస్తామని తెలిపారు. రానున్న కార్పొరేషన్ పంచాయతీ ఎన్నికల్లో తాము ఘన విజయం సాధిం చబోతున్నామని రమేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యకర్తలు రాహుల్ గాంధీ జిందాబాద్ రేవంత్ రెడ్డి జిందాబాద్ కాంగ్రెస్ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షు లు సత్యం శ్రీరంగం, మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంక టేశ్వరరావు, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బీ బ్లాక్ అధ్య క్షులు తూము వేణు, ఏఎంసీ చైర్మెన్ పుష్ప రెడ్డి, బ్లాక్ అధ్యక్షురాలు, అధ్యక్షురాలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ప్రజా సమస్యల పరిష్కారానికి తమ కుటుంబం ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని 130 సుభాష్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కార్పొరేట్ కార్యాలయానికి డివిజన్‌లోని వివిధ కాలనీలకు చెందిన ప్రజలు, సంక్షేమ సంఘం సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, ఆయనను కలిశారు. పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. పలు సమస్యలను స్వీకరించిన సురేష్ రెడ్డి వాటి పరిష్కారం కోసం, కాలనీల అభివృద్ధి కోసం సత్వర చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. పలువురు మాజీ కార్పొరేటర్‌కి పలు శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు అందజేశారు.

అంగరంగ వైభవంగా మహా పడిపూజ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని ఆదిత్యనగర్‌లో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజా మహోత్సవం జరిగింది. అనంతుల సాయి కిరణ్ గంట స్వామి, అనంతుల వెంకన్న సునీత వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో.. మహా పడిపూజ కార్యక్రమం ఆధ్యాత్మికతతో ఆహ్లాద పరిచే, కేరళ పంచవాయిద్యాలతో, భక్తి పారవశ్యంతో అయ్యప్ప భక్తి పాటలతో జంగి రెడ్డి భజన మండలి అయ్యప్ప భక్తులను, సివిల్ స్వాములను భక్తి పార వశ్యంలో తరింపజేశారు. మహా పడిపూజ మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతుల సాయి కిరణ్ గంట స్వామి, అనంతుల వెంకన్న సునీత వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ శ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం బాలాజీ పెరల్స్, ఆదిత్య నగర్, ఆల్విన్ కాలనీలో జరిగింది. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సీఐ.కే నరసింహ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్ర బెల్లి సతీష్ రావు, కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్, కాంగ్రెస్ నాయకురాలు శిరీష సత్తూర్, మాధవరం రామారావు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, చింతపంటి భూమయ్య, సందీప్ ముదిరాజ్, ప్రకాష్ నేత, గోపి చారి, సత్యనారాయణ పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు..

కూకట్‌పల్లి వివేకానంద నగర్ అయ్యప్ప స్వామి దేవస్థానంలో దార సాయి, తరుణ్, మున్నా కన్నె స్వాముల మహా పడిపూజ మహోత్సవం భక్తిశ్రద్ధలతో, అయ్యప్ప స్వామి భక్త మండలి భజన పాటలతో ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి పాల్గొన్నారు. శ్రీ అయ్యప్ప స్వామి దివ్యదర్శనమును చేసుకుని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం దార సాయి తరుణ్, మున్నా కన్నె స్వాములు వారి ఆహ్వానం మేరకు.. పడిపూజలో పాల్గొని వారిని వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆశీర్వదించారు. అనంతరం కృష్ణ, కొండల్ గురు స్వాములను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.



స్టోర్ మెటీరియల్‌ను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలి



- తెలంగాణ ప్రయివేటు ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్టోర్ మెటీరియల్‌ను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని తెలంగాణ ప్రయివేటు ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. శనివారం ఎర్రగడ్డలోని సుందర్‌నగర్ కమిటీ హాల్‌లో తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రయివేటు సెక్టార్‌లో పని చేస్తున్న కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, టీజీఎస్పీడీసీఎల్‌లో కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, వెండర్‌పైన రాష్ట్ర వ్యాప్తంగా స్టోర్‌లో ఉన్న మెటీరియల్‌పై సంకుచితంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ సంఘం అధ్యక్షుడు జీ.సీ.రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ఉత్తర్వులను శిరసా వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాంట్రాక్టర్లకు సూచించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రయివేటు సెక్టార్‌లో పని చేస్తున్న కాంట్రాక్టర్లకు స్పెషలైజేషన్ ఉండా లన్నారు. తాము ప్రయివేటు సెక్టార్‌లో పని చేస్తున్నప్పుడు అక్కడక్కడ ప్రమాదాలకు గురైనప్పుడు గత ప్రభుత్వం తమకు ఎలాంటి సహాయ సహకారాలు అందించలేదనీ, ఇప్పటి ప్రభుత్వంలోనైనా అందుతాయని ఆశిస్తున్నట్టు తెలిపారు. మూడు నెలలుగా ఎల్సీలు లేక చాలా ఇబ్బందులకు గురయ్యామని కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్స్ బోర్డు మాజీ సభ్యుడు నక్క యాదగిరి మాట్లాడుతూ ప్రయివేటు సెక్టార్‌లో గానీ, గవర్నమెంట్ సెక్టార్‌లోగానీ, ఇండస్ట్రియల్‌లో గానీ, కమర్షియల్ కాంప్లెక్స్ లో గానీ, ఏ రంగంలో పని చేసినా కాంట్రాక్టర్ అనే వ్యక్తి తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్స్ ద్వారా లైసెన్స్ పొందాలని కాంట్రాక్టర్లను ఉద్దేశించి అన్నారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డు సభ్యుడు నేమాల బెనర్జీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఆలూరు మహేందర్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నామిని వెంకటేష్ నేత, రాష్ట్ర కమిటీ అడ్వైజర్ వేణుబాబు, తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

తెలంగాణ ప్రయివేటు ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర నూతన కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా జి.సి.రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎ.మహేందర్, పెద్ద పుల్లారావు, ప్రధాన కార్యదర్శిగా ఎం.శ్రీనివాస్‌గౌడ్, సంయుక్త కార్యదర్శిగా నామిని వెంకటేష్ నేత, టీ.వీ.శ్రీనివాస్, బి.వెంకటరెడ్డి, ఆర్గనైజేషన్ సెక్రెటరీ చిన్న పుల్లారావు, భరత్‌రెడ్డి, అశోక్, ట్రెజరీ ప్రదీప్ రెడ్డితోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

'టాస్'లో అడ్మిషన్లుకు దరఖాస్తు గడువు పెంపు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) ఓపెన్ ఎస్ఎస్‌సీ , ఇంటర్ స్పెషల్ అడ్మిషన్ దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగించినట్లు వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్ స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ మండవ శ్రీనివాస్ గౌడ్ శనివారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను మరొక్కసారి చివరి అవకాశంగా డిసెంబర్ 16వ తేదీ వరకు అపరాధ రుసుంతో చెల్లించి అడ్మిషన్స్ పొందవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు వివరాలకు స్టడీ సెంటర్ నెంబర్ 9866134372 కు సంప్రదించాలని సూచించారు. విద్య ద్వారా ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగొన్నతులు, ఉన్నత చదువులు అవసరమైన, కుటుంబ పోషణ తప్పనిసరిగా మారటంతో చదువుకు స్వస్తి..రెగ్యులర్ గా బడికెళ్లని వారికి.. పది, ఇంటర్ వరకు వివిధ కారణాలతో చదువు కొనసాగించలేని వారికోసం ఉజ్వల భవిష్యత్తుకు సార్వత్రిక విద్యాపీఠం ఓపెన్ స్కూల్ విద్యా విధానం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా బాలికలు, మహిళలు, గ్రామీణ యువత, పనులు చేసుకునే మహిళలు, పురుషులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు, ఇతరులకు విద్య అందించడమే దీని ముఖ్య ఉద్దేశం. ఓపెన్ స్కూల్‌లో పదోతరగతి, ఇంటర్ ఉత్తీర్ణులైన వారికి ఇచ్చే సర్టిఫికెట్లు రెగ్యులర్‌గా చదివి పాసైన వారికిచ్చే సర్టిఫికెట్లతో సమాన ప్రాధాన్యాన్ని కలిగి ఉంటుందని వివేకానంద విద్యా మందిర్ హై, స్కూల్ స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ మండవ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాలలో ఓరియంటేషన్ డే



నవతెలంగాణ-దుండిగల్

దూలపల్లిలోని సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, గౌరవ అతిథిగా ఏపీ, తెలంగాణా ఇంటెలిజెన్స్ కమాండింగ్ అధికారి మజ్ కునాల్ సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కష్టపడి చదివితే అద్భుత విజయాలు మీ సొంతమవుతాయని తెలిపారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులందరికీ గౌరవించి ఆసరాగా నిలవాలన్నారు. విద్యార్థులందరూ తమ లక్ష్యాలను చేరుకోవడానికి పక్కాగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.గౌరవ అతిథి మాట్లాడుతూ సామాజిక అభివృద్ధిలో ఇంజనీర్ల ప్రాముఖ్యత గురించి వివరిస్తూ.. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి అంకితభావంతో మెలగాలని తెలిపారు. చేసేపనిపై దృష్టి పెట్టాలని సూచించారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు రక్షణ రంగంలో కాల్పిస్తునటువంటి ఉద్యోగావకాశాలను వివరించారు.

కళాశాల గ్రూప్ డైరెక్టర్.పి.సంతోష్ కుమార్ ప్రసంగంలో సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కాలేజీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సదుపాయాలు, శిక్షణ, ప్లేస్‌మెంట్స్ గురించి తెలిపారు. విద్యార్థులందరినీ వారి లక్ష్యాలను చేరుకోవడం కోసం కష్టపడి పనిచేయాలని సూచించారు. తన స్ఫూర్తి దాయకమైన ప్రసంగంలో విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రులందరూ బాధ్యతగా వహించాలని కోరారు. ఇంజినీరింగ్ కోర్సు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులందరూ ప్లేస్‌మెంట్ ఆఫర్ లెటర్‌తో పాటు బి.టెక్ సర్టిఫికేట్‌తో బయటకు వెళ్తారని కళాశాల 100శాతం ప్లేస్‌మెంట్‌లను సాధించడం కోసం గత 3 సంవత్సరాలుగా ప్లేస్‌మెంట్ డేని జరుపుకుంటుందని చెప్పారు. రోజుకి 2 గంటలు చదువు కోసం వెచ్చించే ఎలాంటి అకడమిక్ సంబంధిత కార్య కలాపాలను వాయిదా వేయవద్దని విద్యార్థులందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.చంద్ర శేఖర్ యాదవ్, డైరెక్టర్ జి.జైకిసాన్ యాదవ్ ,డైరెక్టర్ జి.రాజశేఖర్ యాదవ్, ప్రొఫెసర్, గ్రూప్ డైరెక్టర్ డా.పి.సంతోష్ కుమార్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఫోన్‌ను బాధితురాలికి అప్పగించిన పోలీసులు



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో అమీర్ పేట్ నుంచి బాలానగర్‌కు రాపిడో ఆటోలో మహిళ ప్రయాణించింది. తన మోటారోళ్ల ఏడ్జి 50 ఫోన్‌ను తెలియకుండా ఆటోలో మహిళ మర్చిపోయింది. అనంతరం గమనించిన బాధిత మహిళ మీన వెంటనే బాలానగర్ పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు బాధితురాలి ఫిర్యాదుపై స్పందించిన క్రైమ్ పోలీసులు ఆనంద్ అతని బృందం రాపిడో కాల్ సెంటర్ సహకారంతో ఓ గంట వ్యవధిలో చాకచక్యంగా వ్యవహరించి, ఆటోను గుర్తించి.. బాధిత మహిళకు తన మొబైల్‌ను బాలానగర్ పోలీసులు అప్పగించారు. వెంటనే స్పందించిన పోలీసులు కొద్ది గంటల వ్యవధిలోనే మొబైల్‌ను తిరిగి అందించడంపై మహిళతో పాటు కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఫోన్ ఆచూకీ కోసం కృషి చేసిన బాలానగర్ క్రైమ్ కానిస్టేబుళ్లు ఆనంద్, కృష్ణను సీఐ నర్సింహా రాజు అభినందిచారు. ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లైతే ఈఎంఐఐ వివరాలు, బాధితుడి ఆధార్ కార్డ్ జిరాక్స్ ఇస్తే మొబైల్ ఫోన్ ఆచూకీ తెలుసుకుని బాధితులకు అందజేస్తామని తెలిపారు. భాదితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లలేని పరిస్థితిలో ఉంటే సీఈఐఆర్ పోర్టల్‌లో లేదా మీసేవలో కూడా అప్లై చేసుకోవచ్చునని ఈ సందర్భంగా సీఐ నరసింహ రాజు తెలిపారు.

విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించాలి..



- కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించి జీవితంలో మంచి ఉన్నత స్థితిలోకి వెళ్ళి నలుగురికీ సహాయపడాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ బాలానగర్ క్యాంపస్‌లో జరిగిన విద్యార్థులకు నూతన కామన్ డైట్ ప్లాన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల రెవిన్యూ అధికారి జై స్వామితో కలసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ బాలానగర్‌లోని విద్యార్థులకు కామన్ మీల్ డైట్ ప్లాన్‌ను 40శాతం, కాస్మెటిక్స్ సంభందించి 200 శాతం పెంచటం చాలా సంతోషకరమన్నారు. విద్యార్థులందరూ ఈ సదు పాయాలను ఉపయోగించుకుంటూ.. బాగా చదువుకొని, తల్లిదండ్రులకు టీచర్లకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ వారి సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనులు పరిశీలన

- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మించడం శుభదాయకం : కార్పొరేటర్ రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధి చెరబండ రాజునగర్‌లో (సీఎస్ఆర్) ఫండ్‌లో భాగంగా.. పారిశ్రామిక ప్రాంతంలోని గ్లాండ్ ఫార్మా పరిశ్రమ బాలా నగర్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను నిర్మిం చడం శుభదాయకమని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బాలానగర్ సర్కి ల్ సైట్ సూపర్ వైజర్ వంశీతో కలిసి నిర్మాణంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బాలానగర్ డివిజన్‌కు చెందిన నిరుపేద ప్రజలకు మెరుగైన సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాల అందుబాటులోకి రావడం అభినందనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు యాదగిరి, ఓదయ్య, స్వాతి, ఆర్.శ్రీనివాస్ ముదిరాజ్, ప్రేంకుమార్, రామచంద్ర చారి, రాజు, మహమ్మద్ సోఫీ పాల్గొన్నారు.

మూసీ ప్రక్షాళన, చెరువుల సంరక్షణకు మేధావుల నుంచి మద్దతు..



- ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచన
- హక్కు ఇనిషియేటివ్ సమాలోచన కార్యక్రమంలో సమగ్ర చర్చ
- తీర్మానాలను ప్రభుత్వానికి అందజేయనున్నట్టు హక్కు ఇనిషియేటివ్ డైరెక్టర్ కోట నీలిమ వెల్లడి

నవతెలంగాణ-సిటీబ్యూరో

మూసీని ప్రక్షాళించాలనీ, చెరువులను సంరక్షించాలని రాష్ట్రట ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి మేధావుల నుంచి, పౌర సమాజం నుంచి మద్దతు లభించిందని హక్కు ఇనిషియేటివ్ డైరెక్టర్ కోట నీలిమ చెప్పారు. అయితే సంబంధిత భాగస్వాములందరి నుంచి, ముఖ్యంగా స్థానికంగా నివసించే ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించాలనీ, వాటి ఆధారంగా ప్రభుత్వం విధానాలు రూపొందించాలనీ, నిర్ణయాలు తీసుకోవాలని వారు వెల్లడించినట్టు తెలిపారు. శనివారం ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో 'డెమోలిషన్ ఇన్ హైదరాబాద్' అనే అంశంపై హక్కు ఇనిషియేటివ్ సమాలోచనల కార్యక్రమం నిర్వహించింది. ఇందులో సామాజిక కార్యకర్తలు, న్యాయవాదులు, ప్రొఫెసర్లు, పర్యావరణవేత్తలు సహా వివిధ రంగాల ప్రముఖులు పాల్గొని విలువైన సూచనలు చేశారు. ఈ సూచనల ఆధారంగా హక్కు ఇనిషియేటివ్ మూసీ ప్రక్షాళన, చెరువుల సంరక్షణపై తీర్మానాలను రూపొందించింది. త్వరలోనే ఈ తీర్మానాలను ప్రభుత్వానికి అందజేయనున్నట్టు హక్కు ఇనిషియేటివ్ డైరెక్టర్ కోట నీలిమ వెల్లడించారు. ప్రజా భాగస్వామ్యంతోనే నిర్ణయాలు తీసుకోవాలన్నదీ, విధానాలు రూపొందించాలన్నది ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ విధానమని కోట నీలిమ స్పష్టం చేశారు. అందుకే హక్కు ఇనిషియేటివ్ ప్రజా సమాలోచనల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే ఇలాంటి సమాలోచనల కార్యక్రమాల ద్వారా సమస్యలకు చక్కటి పరిష్కారాలను హక్కు ఇనిషియేటివ్ సాధించిందన్నారు. ముందు ముందు ఇలాంటి సమాలోచనలు కార్యక్రమాలను మరిన్ని నిర్వహించనున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పద్మజ షా, కొడాలి శ్రీనివాస్, దుర్గాప్రసాద్, అశోక్ భాషిన్, పంకజ్ అగర్వాల్, డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ లుబ్నా సార్వత్, డాక్టర్ అనంత్ మరిగంటి, రుబీనా నఫీస్, సుజాత సూరేపల్లి, డాక్టర్ ప్రభు కుమార్, సయ్యద్ బిలాల్, హక్కు ఇనిషియేటివ్ డైరెక్టర్లు రాహుల్ హేమ్నాని, అనూజ్ పార్థీ, సీనియర్ జర్నలిస్ట్ రావికంటి శ్రీనివాస్, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్‌కు చెందిన నందనం కపాకర్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని పీవీ సేవలు చిరస్మరణీయం

- మంచుకొండ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మంచుకొండ ప్రకాశం..

నవ తెలంగాణ-బంజారా హిల్స్

ఆధునిక ఆర్థిక సంస్కరణలతో భారతదేశాన్ని అన్ని రంగాలలో పరుగులు పెట్టించిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సేవలు మరువలేనివని మంచుకొండ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మంచుకొండ ప్రకాశం అన్నారు. శనివారం పంజాగుట్టలోని మంచుకొండ సంస్థల ప్రధాన కార్యాలయంలో పీవీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పీవీ నరసింహారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో సంస్థ నిర్వాహకులతో పాటు సంస్థ ఉద్యోగులు సుమారు 30 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ప్రకాశం మాట్లాడుతూ సమాజ సేవలోనే అంతులేని ఆనందం ఉంటుందన్నారు. తరగని ఆస్తులు సంపాదించినా రాని ఆనందం సేవా కార్యక్రమాల ద్వారా లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తాము సంపాదించినా దాంట్లో తమ వంతుగా ఎంతో కొంత సమాజ సేవకు వెచ్చిస్తే అద్భుతాలు ఆవిష్కృతం అవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీవీ నరసింహారావు ముని మనవరాలు, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మధులిక, మంచుకొండ సంస్థల డైరెక్టర్లు రవికుమార్ సురేందర్, వరుణ్ కుమార్, అరుణ్ కుమార్, ఫౌండేషన్ ప్రతినిధులు శ్రవణ్ కుమార్ ఆదినారాయణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు



17న షెడ్యూలు కులాల ఏకసభ్య కమిషన్ బహిరంగ విచారణ

- ఎస్సీ కులాల సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలి
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎస్సీ కులాల వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ డిసెంబర్ 17న బహిరంగ విచారణ నిర్వహించి వినతులు స్వీకరిస్తుందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్ షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణకు విచారనాత్మక అధ్యయనం కోసం హైదరాబాద్ జిల్లా పరిధిలో బహిరంగంగా విచారణ చేపట్టేందుకు డిసెంబర్ 17న హైదరాబాద్‌కు వస్తున్నారని ఆయన తెలిపారు. హైదరాబాద్ జిల్లాలోని ఎస్సీ కులాల సంఘం నాయకులు ఇట్టి బహిరంగ విచారణలో అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన తెలిపారు. బహిరంగ విచారణ డిసెంబర్ 17న ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 2.30 గంటల వరకు హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయంలో జరుగుతుందన్నారు. విచారణ కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ వినతులు స్వీకరిస్తారని తెలిపారు.



ట్రస్టును భ్రష్టు పట్టించే యత్నం

- బసవతారకం ఆస్పత్రి ఉద్యోగులు నివసించే క్వార్టర్స్ ఆస్పత్రి నిర్మాణం కోసం త్వరలోనే కూల్చివేత..
- 20లోపు ఖాళీ చేయాలంటూ ఓ వ్యక్తి పెత్తనం
- ఆందోళనతో ఖాళీ చేసి వెళ్తున్న ట్రస్టు ఉద్యోగుల

నవతెలంగాణ-బంజారాహిల్స్

అంతర్జాతీయ ఖ్యాతి సంపాదించిన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి అంటే తెలియని వారు ఉండరు. ప్రతి ఒక్కరూ ఆస్పత్రికి వెళ్తే ప్రాణాప్రాయం లేదనే భావనతో పాటు ఆర్థికంగా స్తోమత లేకపోయినా తమకు చికిత్స అందిస్తారని బలమైన నమ్మకంతో వచ్చే రోగులే అత్యధికంగా ఉంటారు.ఇంతటి కీలక భూమిక పోషించే ట్రస్ట్ ఆస్పత్రిలో ప్రస్తుతం ఓ వ్యక్తి పెత్తనం చెలాయిస్తూ ట్రస్టును భ్రష్టు పట్టిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిని మానవతా దృక్పథంతో ఏర్పాటు చేసిన విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందే. అయితే గతంలో ఎప్పుడూ లేనివిధంగా ప్రస్తుతం కార్పొరేట్ ఇజాన్నీ అవలంబిస్తూ ధనార్జన లక్ష్యంగా ఆస్పత్రిలో పనిచేస్తున్న ఓ వ్యక్తి ఆస్పత్రి ట్రస్టు సభ్యుల్లో ఒకరికి దూరపు చుట్టపు ద్వారా ట్రస్టులో చేరి ఆస్పత్రిని భ్రష్టు పట్టించే యజ్ఞాన్ని ముందు పెట్టుకున్నాడనీ ఉద్యోగులందరూ అంతర్గతంగా చెవులు కొరుక్కుంటున్నారు. డాక్టర్లు, ఉద్యోగులు, సిబ్బంది ఉంటున్న క్వార్టర్స్ ను త్వరలోనే డిమాలేషన్ చేసి నూతన ఆస్పత్రిని నిర్మించే ప్రక్రియలో భాగంగా వారందరినీ ఖాళీ చేయాలని ప్రధాన ఏజెండాగా పెట్టుకుని గత నెలలోనే ఉద్యోగులందరికీ సమాచారం ఇచ్చినట్టు తెలిసింది. అయితే విద్యార్థుల చదువులు ఉన్నాయని,ఆర్థిక స్థితిగతులు ఉన్నాయని ఇప్పటికిప్పుడు బయటికి వెళ్ళమంటే ఎలా అంటూ సుమారు 100 మంది ఉద్యోగులు వెళ్లి ఆయన ఇటీవల కలిశారు. గత 20 సంవత్సరాల నుంచి ఇక్కడ పని చేస్తున్నామనీ, తమ గోడు వినాలని, మార్చి వరకు సమయమివ్వాలని కోరినట్టు తెలిసింది. అందుకు మిమ్మల్ని ఇన్ని సంవత్సరాలు ఎవరు చేయమన్నారు అంటూ ఎదురు ప్రశ్నించడమే కాకుండా తనతో మాట్లాడడానికి ఏమీ లేదు? ఇది సంస్థ నిర్ణయం అంటూ వారి నుంచి భూకాయింపులు ప్రారంభమయ్యాయని సమాచారం. గతంలో ఎన్నడూ లేని విధంగా కార్పొరేట్ ఇజానికి జై కొట్టేలాగా ఆయన శైలి ఉందని ఉద్యోగులందరూ అంతర్గతంగా చర్చించుకుంటున్నట్లు వినికిడి. ఆస్పత్రి ట్రస్టు సభ్యుల్లో ఒకరైన వ్యక్తికి దూరపు బంధువు కావడం వలన వారి ఆవేదనను వెలుబుచ్చడానికి సైతం సమయం ఇవ్వని పరిస్థితి ఆస్పత్రిలో నెలకొన్నట్టు ఆరోపణలు వస్తున్నాయి.

ఇక ఈనెల 20 వరకే డెడ్ లైన్ ఆ తర్వాత ఉంటే మాత్రం పరిణామాలు తీవ్రంగా ఉంటాయనీ హెచ్చరికలు జారీ చేయడంతో చాలీచాలని వేతనాలతో గడిచిన 25 సంవత్సరాల పైచిలుక నుంచి ఉద్యోగాలు చేస్తున్న కొందరు తమ ఆవేదనను వెలిబుచ్చుతున్నారు. కనీసం తమ గోడు తెలపడానికి సమయం ఇవ్వకుండా కార్యాలయంలో అనుమతిం చకుండా అపాయింట్మెంట్ ఉంటేనే కలవాలి లేదంటే చర్యలు తప్పవంటూ ఆయన పీఏ సంస్థపరమైన హెచ్చరికలు జారీ చేయడం ఆందోళన కలిగిస్తుందని, పలువురు ఉద్యోగుల ఆరోపణలు చేయడం గమన్హారం. ప్రతిరోజు మీటింగ్లంటూ సమయాన్ని వధా చేసే ఇటువంటి ఆఫీసర్‌ను గడిచిన 25 సంవత్సరాలలో ఎప్పుడూ చూడలేదని ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు ఆరోపిస్తున్నారు.

ఇంత జరుగుతున్నా ట్రస్ట్ ఆస్పత్రిలో ట్రస్ట్ బోర్డు సభ్యులు ఇతరెవ్వరూ నోరు విప్పకపోవడం పట్ల ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ఒకే సంస్థలో సుదీర్ఘంగా ఎందుకు పనిచేశామంటే ఇది తమ ఇంటి సంస్థగా భావించి మానవతా వాదానికి మానవత దక్పథంతో అందించే సేవలకు ఇదొక నిలయంగా భావించాం కాబట్టి అని వారు చెబుతున్నారు. ఈ నిలయంలో తాను ఉద్యోగం చేస్తున్నందుకు గర్వపడుతున్నానని చెప్పుకునే ఆ ఉద్యోగులు ఈరోజు తమ గోడు వినిపించుకునే వారు ఒక్కరూ లేకపోవడంతో కంటినిండా నీటితో గుండె భారంతో వారుండే నివాసాన్ని ఖాళీ చేసి వెళ్ళిపోతున్నారు. సంస్థ తరఫున ఒక్కరైనా తమకు అనుకూలంగా స్పందించే అవకాశం లభించడం లేదని వాపోతున్నారు. దిక్కుతోచని స్థితిలో ఒక్కొక్కరు ఖాళీ చేస్తూ ఇప్పటికే 70 శాతం నివాసాలను ఖాళీ చేసిన సుమారు 1500 మంది అద్దె నివాసాల్లోకి వెళ్లిపోయారు.ఇప్పుడైనా సంస్థలోని ప్రధాన భూమిక పోషించేవారు స్పందించి ఉద్యోగుల పిల్లలకు వచ్చే ఏడాది మార్చిలో ప్రధాన పరీక్షలు కాబట్టి, అప్పటివరకు ఉండేలా అవకాశం ఇస్తే బాగుంటుందనే పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.


బసవ తారకం కాన్సర్ ఆస్పత్రి విడిది స్టాఫ్ క్వార్టర్స్


స్టాఫ్ సామాగ్రి సర్దుకుని వెళ్తున్న దృశ్యం

ఇదే అదునుగా స్థానిక బస్తీవాసులు అద్దెలు రెట్టింపు

ఇక ట్రస్ట్ క్వార్టర్స్ నుంచి ఉద్యోగులు ఖాళీ చేస్తుండడంతో స్థానికంగా ఉన్న వెంకటేశ్వర కాలనీ,నంది నగర్,నూర్ నగర్ బస్తీలలో అమాంతంగా అద్దెలనూ రెండింతలు పెంచారు. రూ. 10 వేల సింగిల్ బెడ్రూం రూ. 20 వేలకు పెంచినట్టు సమాచారం. వారు కూడా కార్పోరేట్ ప్రపంచానికి తామేమీ తక్కువ కాదని చాటుతున్నారని ఉద్యోగులు వాపోతున్నారు. ప్రతి దానికి అనుమతి తప్పని అవసరం అంటూ పైశాచిక ఆనందాన్ని ఆస్వాదిస్తున్న ఆ వ్యక్తి సంస్థ వ్యవస్థాపకుల నిర్ణయాన్ని ఏ మాత్రం సంబంధం లేకుండా వ్యవహరిస్తున్నాడా లేక అవగాహన లేకే ఇలా ప్రవర్తిస్తున్నాడా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

అన్ని పాఠశాలలకు కామన్ డైట్

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- కామన్ మోనూ డైట్ ప్లాన్‌ను ప్రారంభించిన మంత్రి



నవతెలంగాణ-కంటోన్మెంట్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని పాఠశాలలకు కామన్ మోనూ డైట్ ప్లాన్ ఇస్తున్నారని రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గం మహేంద్ర హిల్స్‌లోని ప్రభుత్వ బాలికల గురుకుల సంక్షేమ పాఠశాలలో శనివారం ఎమ్మెల్యే శ్రీగణేష్‌తో కలిసి కామన్ మోనూ డైట్ ప్లాన్‌ను ప్రారంభిం చారు. అంతకుముందు ఇంటికి సంబంధించిన బ్రోచర్లను ఎమ్మెల్యేతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు విద్యార్థులకు సరైన పోషకాహారం అందించలేదని తెలిపారు. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి అన్ని పాఠశాలలకు కామన్ డైట్ ఇస్తున్నారని చెప్పారు. తర్వాత స్టాఫ్, పిల్లలతో కలిసి మంత్రి, ఎమ్మెల్యే భోజనం చేశారు. గురుకులానికి సంబంధించి సోలార్ వాటర్ హీటర్, ఇన్‌వర్టర్, ల్యాబ్ కోసం అదనపు గదులు కావాలని విద్యార్థులు కోరగా మంత్రి స్పందిస్తూ గురుకులం అభివృద్ధి కోసం రూ. 25 లక్షలు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. సోషియల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ జాయింట్ సెక్రెటరీ శారద, చేనేత శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఇందిర, మల్టీ జోనల్ ఆఫీసర్ రజిని, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సునీత పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలి



- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. శనివారం బన్సీలాల్ పేట డివిజన్ లోని జీవైఆర్ కాంపౌండ్ పక్కనే గల ఖబరస్తాన్‌ను వివిధ శాఖల అధికారులతో కలిసి సందర్శించారు. ఖబరస్తాన్‌లోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కమిటీ సభ్యులు ఈ నెల 10న ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. స్పందించిన ఆయన వెంటనే ఖబరస్తాన్‌లో చేపట్టవలసిన అభివద్ధి పనులు, కల్పించాల్సిన సౌకర్యాల గురించి జోనల్ కమిషనర్‌కు లేఖను పంపారు. త్వరితగతిన పనులు చేపట్టాలనే ఆలోచనతో ఖబరస్తాన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి అంతిమ గడియలు ముగిసేది ఇక్కడేనని, ఇక్కడకు వచ్చే వారు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అవసరమైన అన్ని అభివద్ధి పనులను చేపట్ట డంతో పాటు పలు సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల నిమిత్తం ఇక్కడకు వస్తారని తెలిపారు. ప్రధానంగా ఖబరస్తాన్ లో సీసీ రోడ్లు, టాయిలెట్స్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. తాగునీటి సౌక్యరం కల్పించేందుకు నల్లానుచ లైట్‌లను ఏర్పాటు చేయాలని అన్నారు. అంతేకాకుండా ఖబరస్తాన్‌లోని చెత్త, వ్యర్థాలను తొలగించి పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ఒక గది నిర్మాణం చేపట్టాలని చెప్పారు. వీలైనంత త్వరగా పనులు ప్రారంభించేలా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. గతంలో బోట్స్ క్లబ్ సమీపం లో ఉన్న ఖబరస్తాన్‌లో కూడా పలు అభివద్ధి పనులు చేపట్టి వారి ఇబ్బందులను తొలగించిన విషయాన్ని గుర్తుచేశారు. కార్పొరేటర్ కుర్మ హేమలత, జీహెచ్ఎంసీ ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ జీఎం వినోద్, డీజీఎం ఆశిష్, జావీద్, రుక్ముద్దీన్, అన్వర్, శాబుద్దిన్, హుస్సేన్, నుస్రత్, ఫహీం, అబ్బాస్, జహంగీర్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ప్రేమ్ కుమార్, లక్ష్మీపతి, రమణ తదితరులు ఉన్నారు.

పేదల వైద్య సేవలకు సహకారం



- ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

నవతెలంగాణ-ఓయూ

నిరుపేదలు నాణ్యమైన వైద్య సేవలను పొందేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ అన్నారు. సితాఫలమండీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 52 మంది లబ్దిదారులకు దాదాపు రూ.27 లక్షల విలువజేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మంచి వైద్యం ఖరీదైన వ్యవహారంగా మారిన ప్రస్తుత రోజుల్లో వివిధ మార్గాల్లో వారిని ఆదుకుంటున్నామని, ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధితో పాటు ప్రభుత్వ పథకాలకు ప్రజలు అత్యవసర సందర్భాల్లో సితాఫలమండిలోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని, ఎవరికీ లంచాలు చెల్లించాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే అన్నారు. కార్పొరేటర్లు కంది శైలజ, రాసురి సునీత రమేష్, లింగాని ప్రసన్న లక్ష్మి , పాల్గొన్నారు.



కామన్ మోనూ డైట్ ప్లాన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ నియోజకవర్గ బాపూజీనగర్‌లోని ప్రభుత్వ బాలికల ఆశ్రమ సంక్షేమ పాఠశాలలో శనివారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్' కామన్ మోనూ డైట్ ప్లాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటి వరకూ ఎస్సీ, ఎస్టీ, బీసీ వేరు వేరు గురుకులాలలో వేరు వేరుగా డైట్ ప్లాన్ ఉండే దని ఇప్పుడు అలా కాకుండా అన్ని ప్రభుత్వ గురుకులాలలో ఒకే రకమైన ప్లాన్ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో విద్యార్థులకు సరైన పోషకాహారం అదలేదని.. ఆ పరిస్థితిని మార్చి పిల్లలకు పోషకాహారం అందించాలని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ సర్కారు డైట్ ప్లాన్ ను అప్‌గ్రేడ్ చేసిందని చెప్పారు. ఇప్పటి వరకూ అందించే గుడ్లతో పాటు నెలకు రెండు సార్లు మటన్, నాలుగు సార్లు చికెన్ కూడా విద్యార్థులకు అందిస్తామ న్నారు. మార్చిన డైట్ ప్లాన్ ను అనుగుణంగా నిధులు కూడా పెంచడం జరిగిందన్నారు. అందుకే దాదాపు 8 ఏండ్ల తరువాత ప్రభుత్వం విద్యార్థుల పోషణ నిమిత్తం మంజూరు చేసే డైట్ ఛార్జీలను 40 శాతం పెంచిందని, అలాగే విద్యార్థుల కాస్మొటిక్ ఛార్జీలను కూడా రివైజ్ చేస్తూ 200 శాతం పెంచిందని తెలిపారు. ఈ పెంచిన ఛార్జీలు ఈ ఏడాది నవంబర్ 1 నుంచే అమలు అవుతున్నాయన్నారు. ఈ ఛార్జీల పెంపు వలన ప్రభుత్వం పై ఏడాదికి రూ.470 కోట్ల అదనపు భారం పడినా.. దాదాపు 8 లక్షల మంది విద్యార్థులు లబ్ధి పొందుతారని ఎమ్మెల్యే చెప్పారు.

90 శాతం ఉద్యోగ అవకాశాలకు ఐపీఈ పెట్టింది పేరు

- డైరెక్టర్ ప్రొ. శ్రీనివాస మూర్తి
- హృదయాల్లో కరుణను పెంపొందించాలి, అప్పుడే మెరుగైన సమాజం : కాకి.మాధవ రావు..
- అట్టహాసంగా ఐపీఈ కన్వకేషన్ వేడుకలు..
- 442 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం..



నవతెలంగాణ-ఓయూ

చారిత్రాత్మక నగరం హైదరాబాద్‌లో ఉన్న ప్రముఖ బి-స్కూల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజ్ (ఐపీఈ), ఉత్సాహంతో శనివారం కన్వకేషన్ 2024 ని ఘనంగా నిర్వహించారు. ఐపీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్. శ్రీనివాస మూర్తి ఐపీఈలో అవలంబిస్తున్న విభిన్న, వినూత్న బోధనా పద్ధతులను వివరించారు. ఐపీఈ ఇచ్చిన రూ. 1.36 కోట్ల స్కాలర్‌షిప్‌లు, 90 శాతం ప్లేస్మెంట్ విద్యార్థుల విజయానికి సంస్థ అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందన్నారు.

ఐపీఈ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ (బీఓజీ) ప్రెసిడెంట్ కె. మాధవ రావు, 2024 కాన్వొకేషన్ ప్రారంభించారు. హృదయాలలో కరుణను పెంపొందించడం ద్వారా మరింత మెరుగైన సమాజాన్ని నిర్మించడం ద్వారా పేదరికాన్ని అధిగమించాలని ఆయన గ్రాడ్యుయేట్లను కోరారు. విద్యార్థులను వారి విలువైన అనుభవాలను పంచుకోవడం ద్వారా ఐపీఈని బలోపేతం చేయాలని కోరారు.డాక్టర్ మెహతా తన ప్రసంగంలో అమూల్ అద్భుతమైన ప్రయాణాన్ని విద్యార్థులతో పంచుకున్నారు, భారతదేశ పాడి పరిశ్రమలో విప్లవాత్మక మార్పులను ప్రస్తావిస్తూ దాని విజయాన్ని హైలైట్ చేశారు. పాల ఉత్పత్తి ఇప్పుడు భారతదేశంలో అగ్రశ్రేణి వ్యవసాయ రంగం అని, అమూల్ వంటి సంస్థలు సహకార సంఘాల ద్వారా సమాజంలోని అట్టడుగు వర్గాలను శక్తివంతం చేస్తు, భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కావాలనే ఆకాంక్షలో కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. విజయాన్ని సాధిం చడంలో 4 పీఎస్ ప్రాసెస్, ప్రావీణ్యం, సంభావ్యత, సూత్రాల ప్రాము ఖ్యతను చెబుతూ, 'డెయిరీ ఆఫ్ ది వరల్డ్'గా మారాలనే అమూల్ దృక్పథాన్ని డాక్టర్ మెహతా వివరించారు. అతను విజయవంతమైన వృత్తిని నిర్మించడంలో సమగ్రత కీలక పాత్రను చెప్పారు. వ్యక్తిగత, ఆర్థిక , ఆధ్యాత్మిక ఫిట్నెస్ కోసం ప్రయత్నించమని గ్రాడ్యుయేట్లను ప్రోత్సహించారు. కాన్వొకేషన్ 2024లో ఐపీఈ నుండి 442 మంది విద్యార్థులు గ్రాడ్యుయేషన్‌ను పొందారు. 2024 పిజిడియం విభాగం లో టాపర్ డి.సాయి వెంకట శాస్త్రిని ఉజ్వల ముద్దన మెమోరియల్ గోల్డ్ మెడల్ తో సత్కరించారు.

మేనేజింగ్ డైరెక్టర్ జీసీఎంఎంఎఫ్ లిమిటెడ్ (అముల్), డాక్టర్ జయేన్ మెహతా, విశిష్ట వ్యక్తులు, అధ్యక్షుడు ఐపీ ఈ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన కార్యదర్శి అండ్ ఎన్నికల కమిషనర్ కె. మాధవ రావు, ఐఏఎస్ (రిటైర్డ్), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్పొరేట్ సెంటర్ మాజీ సీజియం (ఎల్అండ్‌డీ) మహాపరా అలీ, ప్రొఫెసర్ ఎస్. శ్రీనివాస మూర్తి, డైరెక్టర్, ఐపీఈ, ప్రొ. వి శ్రీకాంత్, డీన్ (అకడమిక్స్), డీన్ (పరిశోధన) ప్రొ. సిహెచ్ లక్ష్మీ కుమారి , ఐపీఇ సీఈఓ ప్రొఫెసర్ ఎంఎల్ ఎన్ రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విశిష్ట వ్యక్తులతో పాటు, విద్యాసంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ రంగానికి చెందిన ప్రముఖులు, అధ్యాపకులు, సిబ్బంది, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఓయూలో పలు నియామకాలు



నవతెలంగాణ-ఓయూ

ఓయూ వీసీ ప్రొ. ఎం.కుమార్ శుక్రవారం రాత్రి పలు నియామకాలు చేపట్టారు. గణిత విభాగానికి చెందిన ప్రొ. వి.నాగరాజును, కెమిస్ట్రీ విభాగానికి చెందిన డా.సోమేశ్వర్ పోలను ఓయూ పీజీఆర్ఆర్ సీడీఈ జాయింట్ డైరెక్టర్స్‌గా నియమించారు. అలాగే సోషియాలజీ విభాగానికి చెందిన ప్రొ.విష్ణుదేవ్‌ను డా.బి.ఆర్.అంబేద్కర్ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్‌గా, ఎకనామిక్స్ విభాగానికి చెందిన ప్రొ. ఐ.డైసీని ఓయూ ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ గా నియమించారు. మైనార్టీ సెల్, మహాలక్ష బాయ్ చందన ఉమెన్ స్టడీస్ సెంటర్ డైరెక్టర్‌గా మైక్రో బయాలజీ విభాగానికి చెందిన డా.హామీదను, ఫిజిక్స్ విభాగానికి చెందిన డా.జి.ఉపేందర్‌ను బీసీ సెల్ అండ్ మహాత్మా జ్యోతిరావు పూలే రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్‌గా నియమించారు. ఓయూ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొ. ఈ.విద్యా సాగర్‌ను ఓయూ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినెటర్‌గా నియమిస్తూ వారికి నియామక పత్రాలు అందజేశారు.



విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

- డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

విద్యార్థుల ఆరోగ్యం, ఆహార నాణ్యత విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. ఇందులో భాగంగానే కామన్ డైట్ మెనూ ప్రవేశపెట్టినట్లు చెప్పారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్స్ సందర్శన కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ మేయర్ బోడుప్పల్‌లోని తెలంగాణ ప్రభుత్వం గిరిజన బాలికల రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ గురుకుల్‌ను సందర్శించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె కామన్ డైట్ మెనూను ప్రారంభించారు. హాస్టల్‌లో విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించి వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలు, హాస్టల్లో అందుతున్న సౌకర్యాలపై సమగ్ర సమాచారం తీసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభ్యాసం మాత్రమే కాకుండా వారి ఆరోగ్యకరమైన జీవన విధానంపై కూడా దష్టి పెట్టినట్టు వివరించారు. విద్యార్థుల సంక్షేమం కోసం చేపట్టిన చర్యలపై సభికులకు అవగాహన కల్పిస్తూ, అన్ని గురుకుల లో పర్యావరణ హిత ఆచరణలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సోని బాల దేవి, ఐఎఫ్ఎస్ , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేష్ , ఏవో శంకరయ్య, ప్రిన్సిపల్ మమత, మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డి , పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజకీయ దురుద్దేశంతోనే అల్లు అర్జున్ అరెస్టు

- గాయని కల్పనా రాఘవేంద్ర



నవతెలంగాణ - బంజారాహిల్స్

సినీ నటుడు అల్లు అర్జున్ అరెస్టు రాజకీయ, సినీ రంగాల కుట్రగా తాను భావిస్తున్నామని ప్రముఖ గాయని కల్పన రాఘవేంద్ర అన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సంధ్య థియేటర్ ఘటన విషయంలో ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించిందన్న అనుమానాలు సినీ ప్రముఖులను కలిచి వేస్తున్నాయ న్నారు. అల్లు అర్జున్ పై ఉద్దేశపూర్వకంగా కొంతమంది సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు ఈ తరహాలో వ్యవహరిస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయన్నారు. సినిమా కార్యక్రమాలు జరిగిన సమయంలో నటీనటులపైనే కాకుండా ఆ చిత్రం కోసం పనిచేసిన కళాకారులపై ప్రజలు అనుచితంగా ప్రవర్తించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయ న్నారు. రాజకీయ సమావేశాలు, ఇతర సమావేశాల సందర్భంగా ఎన్నో సంఘ టనలు చోటు చేసుకున్నప్పుడు ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులను అరెస్టు చేశారా అని ప్రశ్నించారు. ఇది కళాకారులపై దాడిగా తాము చూస్తున్నట్లు చెప్పారు. ఇలాంటి చర్యలకు స్వస్తి పలకాలని, బీఎన్ఎస్ఎస్ 105,118, సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.



కన్వకేషన్‌కు గవర్నర్‌ను ఆహ్వానించిన ఇస్కీ డైరెక్టర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

జనవరి 3న జరగనున్న ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా(ఇస్కీ) కన్వకేషన్ కార్యక్రమానికి హాజరు కావాలని డైరెక్టర్ రామేశ్వర్ రావు కోరారు. శనివారం రాజ్ భవన్‌లో ఇస్కీ చీఫ్ లక్ష్మీకాంత్ రావు, పీజీ స్కూల్ ప్రిన్సిపాల్ జగన్ మోహన్ రెడ్డి, ఫ్యాకల్టీ ఏ.రాజులతో కలిసి రామేశ్వరరావు మర్యాద పూర్వకంగా గవర్నర్‌ను కలిశారు. ఇస్కీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంజినీర్లు, సైంటిస్టులు, టెక్నోక్రేట్స్‌లకు వత్తి పరమైన శిక్షణ కార్యక్రమాల గురించి డైరెక్టర్ వివరించారు.

ఘనంగా దత్తాత్రేయ జయంతి వేడుకలు



నవతెలంగాణ- మేడ్చల్

దత్తాత్రేయ జయంతి వేడుకలు శనివారం మేడ్చల్ మండలంలోని పలు గ్రామాల్లో, ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేసి ఘనంగా నిర్వహించారు. ఘనపూర్ గ్రామ పరిధిలోని మల్లిఖార్జున స్వామి గుట్టపై దత్తాత్రేయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దత్తాత్రేయ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ట్రస్ట్ చైర్మెన్ జనార్ధన్ రావు, ప్రభావతి దంపతులు స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు చేశారు. అనంతరం ట్రస్ట్ వ్యవస్థాపకులు జీవన్ రావు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అర్చకులు వెంకటేశ్ శర్మ, పూడూర్ గ్రామ మాజీ సర్పంచ్ బాబుయాదవ్, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

నేడు నీటి సరఫరాలో అంతరాయం..



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి పరిధిలోని రెడ్ హిల్స్ రిజర్వాయర్‌కు ఆసిఫ్ నగర్ ఫిల్టర్ బెడ్స్ నుంచి నీటి సరఫరా 33 ఇంచుల పైప్ లైన్ ధ్వంసమైన కారణంగా జలమండలి అత్యవసర మరమ్మతులు పనులు చేపడుతోంది. కావున ఆదివారం(నేడు) ఈ రిజర్వాయర్ పరిధిలోని కింద పేర్కొన్న పలు ప్రాంతాల్లో నీటి సరఫరాలో అంతరాయం కలగనుంది. అంతరాయం ఏర్పడే ప్రాంతాలు: రెడ్ హిల్స్ బజార్ ఘాట్, మల్లేపల్లి, సీతారాంబాగ్, నాంపల్లి రైల్వేస్టేషన్, నిలోఫర్ ఆస్పత్రి, ఎంఎస్ జె కేన్సర్ ఆస్పత్రి, యూసుఫైన్ ధార్గా ఏరియా, ఏక్ మినార్, సుభాన్, గన్ఫౌండ్రీలోని కొంత భాగం, ఆదర్శ్ నగర్, బీజేఆర్ నగర్, 2బీహెచ్కే, ఖైరతాబాద్, మింట్ కాంపౌండ్, పాత సీబీటీ క్యూటీఆర్ఎస్ ఏసీ గార్డులు, ఇన్ కమ్ ట్యాక్స్ క్యూటీఆర్లలో కొంత భాగం, విజయ్ నగర్ కాలనీలో కొంత భాగం.

జీహెచ్ఎంసీ కార్మికులకు కనీస వేతనం రూ 26,000కు పెంచాలి

- **సీఐటీయూ నగర ఉపాధ్యక్షుడు జి.రాములు**

నవతెలంగాణ-అంబర్ పేట

జీహెచ్ఎంసీ కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలనీ కార్మికులను అన్ని విధాలు ఆదుకోవాలని సీఐటీయూ నగర ఉపాధ్యక్షుడు జి.రాములు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నగర ఉపాధ్యక్షుడు జి.రాములు నగర సహాయ కార్యదర్శి టి.మహేందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న ఇంతవరకు మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఏమాత్రం పట్టించుకోలేదని, ఒకవైపు పెరుగుతున్న ధరలు, అద్దె కిరాయిలు, స్కూల్ ఫీజులు, చాలీచాలని వేతనాలతో ఉదయం 5 గంటలకు కుటుంబాలను వదిలిపెట్టి, హైదరాబాద్ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడానికి మున్సిపల్ కార్మికులు నిత్యం రోడ్ల ఉరుస్తూ వాళ్ళ ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్నారు. నగరానికి అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు వస్తున్నాయంటే మున్సిపల్ కార్మికుల శ్రమ ఫలితమే, కానీ వీరికి మాత్రం వేతనాలను విషయంలో ప్రభుత్వాలు వివక్ష చూపుతున్నాయని, చాలీచాలని జీతాలతో వీరు కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారని అనివార్య పరిస్థితిలలో ప్రభుత్వ దృష్టికి తీసుకోవడం కోసం కార్మికులతో సర్కిల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్నామని ఈ ధర్నా సందర్భంగా ఆయన ప్రభుత్వం స్పందించి కార్మికులకు, జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం రు.26,000 లకు పెంచాలని, 2024 మే నెలలో కార్మికుల వేతనాలలో కట్ చేసిన డబ్బులను వెంటనే కార్మికుల ఖాతాలో జమ చేయాలని, కార్మికులకు పని భారాన్ని తగ్గించాలని, హాజరు పేరుతో తీసుకొనే బయోమెట్రిక్ పేస్ రీడింగ్‌ను వెంటనే రద్దు చేయాలి. మెడికల్ ఆఫీసర్లు కార్మికులకు హెల్త్ చెకప్ చేయాలి.



జీహెచ్ఎంసీ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి. జీహెచ్ఎంసీ రాంకీ ప్రయివేట్ కంపెనీలతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలి. కార్మికులకు ప్రతినెలా గంపలు, చీపుర్లు, బ్లౌజులు ఇవ్వాలి. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సర్కిల్ 16 ఏఈ రవి, కీ సర్కిల్ 15 డీఎంసీ వంశీకృష్ణకి వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు జయశ్రీ, లక్ష్మమ్మ, నాగమణి, అనిత, లలిత, పద్మ, రేణుక, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే మమ్ములను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చండి



- **ఓబీసీ సాధన సమితి ఆడహా కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ తిపిరిశెట్టి**

నవతెలంగాణ-ముషీరాబాద్

కేంద్ర జాబితాలోలేని 28 కులాలను తక్షణమే కేంద్ర జాబితాలో చేర్చాలని ఓబీసీ సాధన సమితి ఆడహా కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ తిపిరిశెట్టి అన్నారు. శనివారం బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రములో ఓబీసీ సాధన సమితి ఆడహా కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ తిపిరిశెట్టి అధ్యక్షతన కేంద్ర జాబితాలోలేని 28 కులాల నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశమునకు రాష్ట్ర ఆడహా కమిటీ కన్వీనర్, రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వెన్న ఈశ్వరప్ప ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు శివాజీ, మోహన్ చౌహాన్ మాట్లాడుతూ.. గత కొన్ని ఏండ్లగా కేంద్ర ఓబీసీ సర్టిఫికెట్ లేక రాష్ట్రములోని ఈ కులాల విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారని, జాతీయ బీసీ కమిషన్ విచారణ చేసి నివేదిక కేంద్ర ప్రభుత్వానికి పంపినాకూడా ఎందుకు జాప్యం జరుగుతుందని ఆవేదన వ్యతిరేకం చేసారు. అనంతరం ముఖ్య అతిథి డాక్టర్, వెన్న ఈశ్వరప్ప మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ద్రుష్టికి ఈ విషయం పార్టీ ద్వారా తీసుకెళ్లి తప్పకుండ ఈ కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చుటకు నేను వ్యక్తిగతంగా మీ అందరి ఆలోచన మేరకు కృషి చేస్తనన్నారు. ఈ కార్యక్రమంలో 28 కులాలకు చెందిన నాయకులు మోహన్ చౌహాన్, చెట్టిపల్లి శివాజీ, వేముల శ్రీనివాస్, బి.ప్రవీణ్, వేదాకర్, బొప్పాల శ్రీనివాస్, బాబు, రామస్వామి, నర్సింహసోన్నాయిల, మనోహర్, లలితమ్మ కమలమ్మ రాములమ్మ, గోపాల్ పవార్, మానయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ సాధన సమితి రాష్ట్ర కమిటీ ఎన్నిక

ఈ కమిటీని పిల్లి సంజయ్ కిరణ్ కుమార్‌ను రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చ సహా ఇన్‌చార్జి, ఓబీసీ డిఎన్‌టి ప్రతినిది అధ్వర్యంలో ఎన్నికల ప్రతినిధిగా వ్యవహరించి హాజరైన అన్ని కులాల నాయకుల సమ్మతితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ వెన్న ఈశ్వరప్ప, రాష్ట్ర అధ్యక్షులు చెట్టిపల్లి శివాజీ, రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులు శ్రీనివాస్ తిపిరిశెట్టి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోహన్ చౌహాన్, రాష్ట్ర కోశాధికారి వేముల శ్రీనివాస్, రాష్ట్ర ఉప కార్యదర్శి బి.ప్రవీణ్, ఉపాధ్యక్షులు బొప్పల శ్రీనివాసులు, రామస్వామి, మహిళా ప్రతినిధులు లలితమ్మ, కనుకమ్మలనుపైన తెలిపిన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించుకోవాలి



- **టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి**
- **హైదరాబాద్ జిల్లా మహాసభ**

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించుకోవడానికి ఉపాధ్యాయులు తమ పనితీరును మెరుగుపరచుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి అన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ హైదరాబాద్ జిల్లా మహాసభ దోమల్ గూడ లోని టీఎస్‌యూటీఎఫ్ భవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు రాజారావుతో పాటు జిల్లా ఉపాధ్యక్షులు రేణు, నాగరాజు అధ్యక్షత వహించగా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్ గత రెండెళ్ల కాలంలో సంఘం చేపట్టిన కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు. వివిధ మండలాల నుండి సభకు విచ్చేసిన ప్రతినిధులు నివేదికపై చర్చించి ఆమోదించారు. ఈ కుబేర్ లోని పెండింగ్ బిల్లుల చెల్లింపు కోసం పీఏఓ దగ్గర ధర్నా నిర్వహించామని, సీపీఎస్ రద్దు కోసం ఇందిరా పార్క్ వద్ద అలాగే ఢిల్లీలో ధర్నాలు నిర్వహించామని, జి ఓ 25ను సవరించాలని కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపామని, డీఎస్సీ నియమకాలలో జరిగిన తప్పులను సవరించాలని కలెక్టర్ కు, డైరెక్టర్ కు ఫిర్యాదు చేశామని, అనేక మార్లు సమస్యలపై ప్రాతినిధ్యం చేశామని, బదిలీలు, పదోన్నతుల సందర్భంగా ఉపాధ్యాయులకు సహకారం అందించామని తెలియచేశారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ జిల్లా ఉపాధ్యాయులు సంఘం ఇచ్చే పిలుపులకు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఎన్‌పీఎస్, ఎన్ఇపి -2020 లను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి సింహాచలం మాట్లాడుతూ.. కామన్ సర్వీస్ రూల్స్ తో సంబంధం లేని హైదరాబాద్ జిల్లాలో ఖాళీగా ఉన్న డిప్యూటీ ఇ ఓ, డిప్యూటీ ఐ ఓ ఎస్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని విజ్ఞప్తి చేశారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అకడమిక్ కమిటీ కన్వీనర్ శారద మాట్లాడుతూ జిల్లాలో అధిక సంఖ్యలో ఉన్న మహిళా ఉపాధ్యాయులు కూడా ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం జరిగే పోరాటాలలో భాగస్వాములు కావాలని, టీఎస్‌యూటీఎఫ్‌గా అన్ని స్థాయిల్లో ఉన్న కమిటీలలో కనీసం 25 శాతం మహిళలు ఉండేలా ప్రోత్సహిస్తున్నారని దానిని అందిపుచ్చుకొని నాయకత్వం లోకి రావాలని కోరారు.

ఈ సందర్భంగా మహాసభ పలు తీర్మానాలను ఆమోదించింది. డిసెంబర్ 28,29,30 తేదీల్లో నల్గొండలో జరిగే రాష్ట్ర మహాసభలు విజయవంతం కావడానికి మొదటిరోజు జరిగే విద్యా సదస్సుకు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జ్ఞాన మంజరి నూతన కమిటీ ఎన్నికను నిర్వహించారు. 87 మందితో నూతన కమిటీ ఎన్నిక కాగా జిల్లా అధ్యక్షుడిగా జి. రాజారావు, ప్రధాన కార్యదర్శిగా ఎ. శ్యామ్ సుందర్, ఉపాధ్యక్షులుగా కె. రేణు, ఇ. నాగరాజు, కోశాధికారిగా ఆర్. శారద తో పాటు కార్యదర్శులుగా రమేష్ బాబు, మధుసూధన్ రావు, కవిత, బాషా, విశాలి, విద్యావతి, ఉదయ్ కుమార్, రామస్వామి, ప్రభాకర్, ప్రసాద్ లను ఆడిట్ కమిటీ కన్వీనర్ గా వంశీ, సభ్యులుగా జగన్నాథం, వెంకటేశ్వర్లు ను ఎన్నుకున్నారు.

రైతే రాజైతే ఆత్మ బలిదానాల్లో రైతు కుటుంబలు ఎందుకున్నాయి?

- **ఆర్ఎస్‌పీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు, మాజీ మంత్రి మహదేవ్ జి.శంకర్**

నవతెలంగాణ-బంజారాహిల్స్



రైతే రాజు అనే నినాదంతో ఆవిర్భవించిన రాష్ట్రీయ సమాజ్ పక్ష (ఆర్ఎస్‌పీ)ని తెలంగాణలో బలోపేతం చేస్తామని తీర్మానిస్తూ, భారతదేశంలో రైతుల ఆత్మహత్యలే అత్యధికంగా ఎందుకున్నాయో?ప్రతి ఒక్క పౌరుడు తెలుసుకోవాలని ఆ పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మహదేవ్ జీ శంకర్ అన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్కే రమాకాంత్‌ను నియమించినట్టు తెలిపారు. రాష్ట్రంలో తమ పార్టీని బలోపేతం చేసేందుకు మండల, గ్రామ, జిల్లాస్థాయిలో కార్యవర్గాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కుటుంబ పాలన లేని రాజకీయాలే లక్ష్యంగా యువకులను, రైతులను, మహిళలను పార్టీలో ప్రోత్సహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అత్యి సాగర్, గోవింద్ రావు సణత్, కథల్ దత్తులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, మా క్లయింట్లు (1) శ్రీ కె.సరేశ్, తండ్రి : శ్రీ కె.కిష్టయ్య మరియు ఆయన భార్య (2) శ్రీమతి. వలబోజు రేఖ, భర్త : శ్రీ కె.సరేశ్, ఇద్దరి నివాసం: ఇ.నెం.8-4-380/1/10, ప్రేమ్‌నగర్, ఎర్రగడ్డ, హైదరాబాద్., శ్రీ జానయ్య పుట్ట, తండ్రి : శ్రీ వెంకటయ్యతో తేది: 06-12-2024న అమ్మకం ఒప్పందం చేసుకున్నారు., నెం.4-32-1569/2/122 కలిగిన ఇంటి ఆస్తి కొనుగోలు కొరకు, సర్వే నెం. 318, 281/ఏ లోని ప్లాట్ నెం. 122పై నిర్మించినది, విస్తీర్ణం: 136 చ.గజాలు, 113.69 చ.మీటర్లకు సమానమైనది, గ్రౌండ్ ఫ్లస్ పైన రెండు అంతస్తులు కలిగినది, పెంట్‌హౌస్‌తో పాటు, శ్రీ చక్రధారి నగర్ కాలనీ వద్ద ఉన్నది, ఫేజ్ 2కు ప్రక్కన, ఆల్విన్ కాలనీ, కూకట్‌పల్లి గ్రామం & మండలం, జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి సర్కిల్ క్రింద, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, సరిహద్దులు: ఉత్తరం: 25అ.ల వెడల్పు రోడ్, దక్షిణం : ప్లాట్ నెం.121, తూర్పు: 25 అ.ల వెడల్పు రోడ్ మరియు పడమర: ప్లాట్ నెం. 131 మరియు అమ్మకం పరిశీలనలో భాగంగా అమ్మకం దారుకు అడ్వాన్స్‌గా కొంత మొత్తాన్ని చెల్లించారు.

ఎవరైనా వ్యక్తులకు ఏదైనా హక్కు, క్లైయిమ్, టైటిల్ లేదా ఏదైనా ఆసక్తి ఉన్నయెడల క్రింద సంతకం చేసినవారిని సంబంధిత పత్రాలతో ఈ ప్రకటన ప్రచురితమైన ఏడు రోజుల్లోగా సంప్రదించాలి, విఫలమైనచో మా క్లయింట్లు అమ్మకం లావాదేవీని పూర్తి చేయగలరు మరియు ఆ తర్వాత వచ్చిన అభ్యంతరాలు ఏవైనా చెల్లుబాటుకావు మరియు పరిగణనలోకి తీసుకోబడవు.

ఎం ఎస్ ఆర్ లా ఫర్మ్
మెట్టు శ్రీనివాస్ రెడ్డి
మెట్టు సౌరభ్ రెడ్డి
మెట్టు విక్రాంత్ రెడ్డి
న్యాయవాదులు
5-1-574/ఏబిసిడి, బ్యాంక్‌స్ట్రీట్, కోఠి, ట్రూప్ బజార్ రోడ్, హైదరాబాద్-500001, టి.ఎస్., సెల్ నెం. 8328574800, 7395904835

నోటీసు

సీనియర్ సివిల్ జడ్జి నకిరేకల్ గారి సమక్షములో
ఇ.పి.నెం. 22/2024

మధ్య
వీరెల్లి శ్రీధర్ తండ్రి విశ్వనాథం, వయస్సు 71సం.లు వృత్తి వ్యాపారము నివాసము: డాక్టర్స్ కాలని, నకిరేకల్ పట్టణము & మండలము. నల్లగొండ జిల్లా.
...పిటీషనర్/డిక్రీ హోల్డర్

మరియు

కాసం అచ్యుత తండ్రి లింగయ్య వయస్సు 50సం.లు నివాసము: ఇల్లునెం.12-78 నకిరేకల్ పట్టణము&మండలము, నల్లగొండ జిల్లా. (ప్రస్తుత నివాసము: ఫ్లాట్ నెం.501, ఇంటినెం. 16-2-752/121/1 నుండి 14 సుమధుర ఎలిగాన్స్, బ్లాక్-ఏ, ఎస్.బి.హెచ్ కాలని, సైదాబాద్, హైదరాబాద్
...రెస్పాండెంట్/జడ్జిమెంట్ డెట్టార్

పైన తెలిపిన పిటీషనర్ కు మీరు ఓ.ఎస్. నెం. 99/2014 డిక్రీ ద్వారా రూ.9,96,347-00 రుణపడి ఉన్నారు. అట్టి రూపాయలు రాబట్టుకొనుటకు మీపై ఈ ఇ.పి. దాఖలు చేసినారు. మీ హాజరు కొరకు తేది: 31-12-2024కు వాయిదా వేయనైనది. ఆ రోజు ఉదయము 10.30 గంటలకు స్వయంగా గాని,న్యాయవాది ద్వారాగాని హాజరు కాగలరు. లేని ఎడల మీ పరోక్షములో మీకు వ్యతిరేకముగా ఇ.పి. తీర్మానించబడుతుంది.

(కోర్టు అనుమతితో)
పూజర్ల శంభయ్య
న్యాయవాది
ఇంటి నెం. 12-105, బస్టాండ్ ఎదురుగా నకిరేకల్ పట్టణము & మండలము, నల్లగొండ జిల్లా
సెల్ 9849032621

IN THE COURT OF THE HON'BLE MACT-CUM- II ADDL.CHIEF JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD.
M.V.O.P.No. 721 Of 2024

Between:
Nida Fatima AND Others ...Petitioner
AND
M/s.Sai Venkata Ramana Transport Rep by its prop and others ...Respondents

To,
1.M/s.Sai Venkata Ramana Transport Rep by its Prop Surapaneni Satwik, Occ:Business /Owner of Goods Vehicle bearing No.AP 39 VB 7023 ,R/o.LIG B 273,AS Rao Nagar,ECIL Kapra, Medchal Malkajgiri Dist ...R1
2.Syed Shafiuddin, S/o. Moinuddin,Occ:Driver Of Goods Vehicle bearing No.AP 39 VB 7023,R/o.H.No.2-5-55/106/B, Bharat Nagar,Charlapally,Kapra, Medchal Malkajgiri Dist ...Respondents 3

Please take notice that the above named petitioners filed Original Petition against you and others for claiming compensation U/S.166 of M.V.Act. The said matter is posted for your appearance and counter on 17.1.2025 at 10.30 am either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
P.CHANDRA MOULI
P.PANDURANGA SWAMY,
S.Satish Kumar, Advocates
H.No.8-1-58/5,Bangaru Enclave,Kharmanghat,Hyderabad Sumadhuras Nakshatra APTS,Chaitanya Puri,Hyderabad.

IN THE COURT OF THE HON-BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT: HYDERABAD
O.S.NO: 3640 OF 2024

Between:
Mr.Abdul Naseer Khan S/o Late Mr.Abdul Hafeez Khan Age 49 yrs Occ: Business R/o # 9-5-99/4, Ramdevguda, Hyd ...Plaintiff
AND
Mr.Anil Agarwal S/o Late Satynarayan Agarwal, Age Above 50Yrs Occ: Business R/o.H.No. 9-1-34/15/A/61, Bapu Nagar, Langer House, Hyderabad Telanagan State. ...Defendants

To:-
Mr.Anil Agarwal S/o Late Satynarayan Agarwal, Age Above 50 Yrs Occ: Business R/o.H.No. 9-1-34/15/A/61, Bapu Nagar, Langer House, Hyderabad Telanagan State.

This is to bring to your notice that the above-named Plaintiff has filed Suit for Suit for Eviction and Recovery of Arrears, vide O.S.No. 3640 of 2024, on the file of The VII Junior Civil Judge, City Civil Courts At:Hyderabad, and the matter is posted on 03-01-2025. It is hereby informed those having any claims/ objection, may bring them before the court on above mentioned date failing which the matter will be heard exparte.

Sd/-
THOMAS LLOYD GAURAV KWATRA SHAIK ATHAR PARVEZ T. Seshagiri & Syed Mudassar Nazar, ADVOCATES
#5-9-314/1, First Floor, St. Joseph Cathedral, Gunfoundry, Hyderabad-1, 9849179263

IN THE COURT OF THE HON'BL VII JR. CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD
O.S.No.402 of 2024

Between :
State Bank of India SMEC, Hyderabad ...Plaintiff
And
M/s.Srinivas Dry Cleaning ...Defendant

To
M/s.Srinivas Dry Cleaning Rep.by its Prop.Mandla Srinu H.No.8-3-169/60/1116, Naveen Nagar, Yousuf Guda, Hyderabad-500045.

NOTICE

The abovenamed plaintiff filed suit for Money Recovery against both of you for Rs.2,48,231/- (Rupees Two Lakhs Forty Eight Thousand Two Hundred and Thirty One only) before the Hon'ble VII Jr.Civil Judge, City Civil Courts, at Hyderabad The Hon'ble Court has directed notice against you through paper publication and the matter is posted to17-12-2024 for your appearance. You have to appear before Hon'ble VII Jr. Civil Judge, City Civil Courts, at Hyderabad., at 10-30 AM or If you fail to appear before Hon'ble Court, the matter will be heard and you are set ex-parte.

//By order of the Hon'ble VII Jr. Civil Judge, City Civil Courts, at Hyderabad//
M.P.SANJAY
Advocate for the Plaintiff
H.No.31, Tarbund Bazar, Tarbund, Secunderabad-500 009
Ph : 040-29558473,
Cell : 888562542

IN THE COURT OF THE HON'BLE IV METROPOLITAN MAGISTRATE COURT, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: L.B.NAGAR
E.P.NO.29 OF 2010
IN
O.S.No.837 OF 2008

Between:
K.NAGESHWARAMMA ..DECREE HOLDER
A N D
SHAIK MAHABOOB (DIED PER LRS) And others ...JUDGMENT DEBTORS

To
J.Dr-2 KAJAM BEE SHAIK, W/o Late Shaik Mahaboob, Aged about 64 years, Occ:Housewife, R/o H.No.2-9-180/1/A, Bharathnagar Colony, Uppal, Hyderabad.
J.Dr-3 SHAIK BASHA, S/o Late Shaik Mahaboob, Aged about 49 years, Occ: Business, R/o H.No.2-9-180/1/A, Bharathnagar Colony, Uppal, Hyderabad.

NOTICE

The Decree Holder had filed the above E.P.seeking to attach the immovable property against you in respect of House Property bearing No.2-9-180/1/A, situated at Bharatnagar Colony, Uppal, the then Ranga Reddy District and now Medchal-Malkajgiri District and bounded on North: Drainage Channel, South: Neighbours House, East: 20 Feet Wide Road and West: Neighbours House to recover the Decretal Amount of Rs.86,000/- along with interest and costs pursuant to Judgment and Decree Dated 28.08.2009 in O.S.No.837 of 2008. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 03.01.2025 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
G.L.RAMESH,
Advocate,
Hyderabad

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
O.S.No.805 of 2024

Between:
M.Mohan Reddy & another ...Plaintiffs Nos.1 & 2
And
G.Ravi Kanth & others ...Defendants

To:
All Concerned ...Defendant No.2

Please take notice that the above named Plaintiffs Mudiyam Mohan Reddy & another has filed the above said suit for Declaration of Legal Heirs of Late Mudiyam Swathi in respect of all that the land bearing Plot No.66, in forming part of Survey No.88 admeasuring 250 Sq. yards or 209 Sq. Mtrs situated at other area of Almasguda village, Balapur Mandal, (erstwhile Saroornagar Revenue Mandal), Ranga Reddy District, under Almasguda Grama panchayath, Registration Sub District Champapet and bounded by: North : 40' Wide Road South : Plot No.59 : Plot No.65 West : Plot No.67 East That the above case is posted to 06/01/2025, before the above Hon'ble court and if anybody are having any claim over the relief claimed in the above suit, they may appear on the above mentioned date, before the above mentioned court at 10:30 A.M, either in person or through counsel and in the absence of any such objection, the Hon'ble court shall proceed further, as per law.

(By Order of the Court)
Sd/-
E.VENUGOPAL
J.NARENDER REDDY,
Advocates to Plaintiffs,
Vanasthalipuram, Hyderabad-70.
Phone: 9848870359

IN THE COURT OF THE HON'BL XXII JR. CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD
OS No.335 of 2024

Between :
State Bank of India SMEC Centre, Hyderabad ...Plaintiff
And
M/s.S R Engg Works ...Defendant

To
M/s.S R Engg Works Rep.by its Prop.T. Ramesh S.No.2-103/17/3, Akshaya Enclave, Shobhana Colony, Balanagar, Hyderabad-500042. .

NOTICE

The abovenamed plaintiff filed suit for Money Recovery against both of you for Rs.3,75,460/- (Rupees Three Lakhs Seventy Five Thousand Four Hundred and Sixty only) before the Hon'ble XXII Jr. Civil Judge, City Civil Courts, at Hyderabad The Hon'ble Court has directed notice against you through paper publication and the matter is posted to 23-12-2024 for your appearance. You have to appear before Hon'ble XXII Jr. Civil Judge, City Civil Courts, at Hyderabad., at 10-30 AM or If you fail to appear before Hon'ble Court, the matter will be heard and you are set ex-parte.

//By order of the Hon'ble XXII Jr. Civil Judge, City Civil Courts, at Hyderabad//
M.P. SANJAY
Advocate for the Plaintiff
H.No. 31, Tarbund Bazar, Tarbund, Secunderabad-500 009
Ph : 040-29558473,
Cell : 888562542

IN THE COURT OF HON'BLE I ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: SECUNDERABAD
O.S.NO.123 OF 2024

BETWEEN:
K.Heli Kiran ...PLAINTIFFS
AND
A.S.N. Murthy & Another ..DEFENDANTS

To
D-1 A.S.N.MURTHY S/o.Laxmi Narayana, Aged 68 years, Occ: Business, R/o. A-22, Madhura Nagar, Hyderabad-38
D-2 M.VENKATA SURYANARAYANA RAJU S/o.Venkata Surya Narayana, aged 80 years, Occ: Business, R/o.H.No. 281, Jaiprakash Nagar, Miyapur, Hyderabad.

The Plaintiff filed the above suit for Cancellation of Development Agreement-Cum-Irrevocable General Power of Attorney dated 26-10-2006, vide document no. 2125/2006, SRO, Bowenpally, Secunderabad. The Suit Schedule Property is situated in Survey No. 75/2, admeasuring 2001 sq.yards, at Rasoolpura, Secunderabad and bounded by:North: Kacha Passage, South: Property of the Others, East: Property of the Others, West: Kacha Passage. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 06-01-2025 at 10.30 a.m. Therefore you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
T.Narasimha Rao,
Advocate,
Plot No.72 & 73, Road No.3, Srinivasapuram, Vanasthalipuram, Hyderabad-70

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE: R.R.DISTRICT COURT AT: NTR NAGAR
E.P.No.96 of 2023
in
O.S.No.235 of 2009

Between-
M/s Margadarsi Chit Fund Pvt Ltd ...Decree Holder
and
Mr.Madhu Sudhan Reddy G & Others., ...Judgement Debtors

To,
Mr.K.Mahender Reddy, S/o. K.Madhava Reddy, R/o.Plot No.67 Sahebnagar Kalan, Hayathnagar, R.R.District. ...J.D.No.05 3

Please take notice that the above EP is filed against you for recovery of Rs.15,16,520/- (Rupees Fifteen Lakh Sixteen Thousand Five Hundred and Twenty Only) and the same is posted to 06.01.2025 for your appearance in the court at 10.30 A.M. If you fail to attend the court on that day the matter will be heard and decided exparte.

//BY ORDER OF THE COURT//
S.HEMALATHA,
ADVOCATE FOR DECREE HOLDER
#4-345, Sarvodayanagar Colony, Meerpet, Balapur Mandal, Hyderabad.

IN THE HON'BLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: L B NAGAR
O.S.No.1206 OF 2022

Between:
State Bank of India, Karmanghat Branch, Ranga Reddy, Telangana 500074 Rep. by its Branch Manager ...Plaintiff
And:
Kurenda Gnaneshwar S/o.K.Muthaiah ...Defendant

To
Kurenda Gnaneshwar Aged about 56 years, Occ: Employee S/o K.Muthaiah H.No.5-73, Sai Nagar Colony, Medipally, Chengi Cherla X Road, Ranga Reddy 500 039.

Please take notice that you are evading to receive summons sent by this Hon'ble Court. The above mentioned Hon'ble Court was pleased to order notice to you by way of publication in this daily. You are hereby directed to appear either in person or through duly instructed Advocate at 10-30 AM on 20-12- 2024 in the above mentioned Court or else the matter will be determined on the basis of the available material without any further notice to you as ordered by the Court.

SMT. RAPAKA ARUNA,
Advocate
11-78, Flat No.203, Sri Sai Manssion, Pragathinagar, Gaddiannaram, Hyd-500 060.
Cell: 9030617991

IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL DISTSRICT JUDGE, RANGA REDDY DISTRICT , AT L.B.NAGAR
I.A.No. of 2024
IN
O.S.No. 460 OF 2017

Between:-
1.Narayandas Swaroopa, W/o Late.N.Krishna, Aged about 62yrs Occ :-Housewife,
2.Madhavi D/o Late.N.Krishna, Aged about 43yrs,Occ:Housewife,
3.N.Umakanth, S/o Late. N.Krishna, Aged about 41 years, Occ:-Pvt.Employee,
4.N.Vasavi D/o Late.N.Krishna, Aged about 39yrs, Occ:Housewife
5.N.Ravikanth, S/oLate.N.Krishna, Aged about 37yrs, Occ:Pvt. Employee, All are R/o H.No:-11-8-107/5/1/A1,Narasimhapuri Colony, Saroornagar, R.R.District. ...Plaintiffs
A N D
1.N.Venkatesh, S/o Late. N.Pentaiah, aged 50 yrs, Occ:-Private,
2.N.Nagaraju, S/o Late. N.Pentaiah, aged 48 yrs, Occ:-Private,
3.N.Murli, S/o Late.N.Pentaiah, aged 46 years, Occ:-Private,
All are R/o Nadargul Village, Saroor Nagar Mandal, R.R.Dist.
...Proposed Defendants of 6 to 8.

That my clients 1)Narayandas Swaroopa, W/o Late.N.Krishna, Aged about 62yrs, Occ:-House wife, 2.Madhavi D/o.Late. N. Krishna, Aged about 43 yrs, Occ :- Housewife,3. N.Umakanth, S/o Late.N.Krishna, Aged about 41yrs, Occ:-Pvt.Employee, 4.N.Vasavi D/o Late.N.Krishna, Aged about 39yrs, Occ:- Housewife, 5. N.Ravikanth, S/o Late.N.Krishna, Aged about 37yrs, Occ:- Pvt. Employee, All are R/o H.No:-11-8-107/5/1/A1, Narasimhapuri Colony Saroornagar, R.R.District.have filed the O.S.460 of 2017 before the Hon'ble IV additional District Judge, R.R.District, at L.B.Nagar, Against defendants 1 to 5 and proposed Defendants No., 6 to 8 all of you for seeking partition and separate possession 1/3 share of suit schedule property i.e., All that the agricultural land to an extent of Ac.1.21 gts in Sy.No.24 situated at Badangpet Village, Saroornagar Mandal, R.R.Disrtict The said O.S.No. 460 of 2017 is posted to 17-12-2024 for your appearance in person or through your advocate before the said Hon'ble court by 10-30 A.M. Otherwise the Hon'ble Court will decide the said suit as per law in your absence.

(BY ORDER OF THE COURT)
K.MALLESWARA RAO
ADVOCATE
#16-2-705/11/2, Mumtaz College Road, New Malakpet Colony, Hyderabad.Cell No. 9912848382

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE: R.R.DISTRICT COURT AT: NTR NAGAR
E.P.No.56 of 2024
in
O.S.No.777 of 2010

Between:-
M/s Margadarsi Chit Fund Pvt Ltd, ...Decree Holder
and
Mr.T.Bhaskara Chary & Others.. ...Judgement Debtors

To,
Mr.T.Bhaskara Chary, S/o.T.Pandara Chary, R/o.Plot No.31, RTC Colony, R.N.Reddy Nagar, Jilelaguda, Karmanghat, R.R.District. ...J.D.No.01
Mr.P.Venkatesh, S/o. P.Satyanarayana, R/o.Flat No.502 /B & 503/E, Adarsh Residency, Champapet, Saroor Nagar, R.R.District. ...J.D.No.02

Please take notice that the above EP is filed against you for recovery of Rs.10,79,231/- (Rupees Ten Lakh Seventy Nine Thousand Two Hundred and Thirty One Only) and the same is posted to 09.01.2025 for your appearance in the court at 10.30 A.M. If you fail to attend the court on that day the matter will be heard and decided exparte

// BY ORDER OF THE COURT //
S.HEMALATHA.
ADVOCATE FOR DECREE HOLDER
#4-345, Sarvodayanagar Colony, Meerpet, Balapur Mandal, Hyderabad.

IN THE COURT OF THE HON'BL XXII JR. CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
OS No.5648 of 2023

Between :
State Bank of India Small & Medium Enterprises Centre (SMEC) ...Plaintiff
And
Mrs.Indu Boyapati ...Defendant

To
Mrs.Indu Boyapati H.No-12-2-422/49,Priya Colony Gudimalkapur ,Mehdipatnam Hyhderabad

NOTICE

The abovenamed plaintiff filed suit for Money Recovery against both of you for Rs. 6,19,882/- (Rupees Six Lakhs Nineteen Thousand Eight Hundred and Eighty Two only) before the Hon'ble XXII Jr.Civil Judge, City Civil Courts, at Hyderabad The Hon'ble Court has directed notice against you through paper publication and the matter is posted to 23-12-2024 for your appearance. You have to appear before Hon'ble XXII Jr. Civil Judge, City Civil Courts, at Hyderabad., at 10-30 AM or If you fail to appear before Hon'ble Court, the matter will be heard and you are set ex-parte.

//By order of the Hon'ble XXII Jr. Civil Judge, City Civil Courts, at Hyderabad//
M.P. SANJAY
Advocate for the Plaintiff
H.No. 31, Tarbund Bazar, Tarbund, Secunderabad-500 009
Ph : 040-29558473,
Cell : 888562542

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE COURT MEDCHAL-MALKAJGIRI Dist AT:: KUKATPALLY
O.S.No: 106 OF 2024

Between:
1.GONUGUNDLA VEERAIAH
2.GONUGUNDLA MOHAN
3.GONUGUNDLA MADHU ...Plaintiffs
AND
1.Tahsildar Kukatpally Mandal Medchal-Malkajgiri Dist Hyderabad, Telangana 500085
2.All Concerned ...Defendants

Please take notice the Plaintiffs herein 1) Gonugundla Veeraiah 2) Gonugundla Mohan 3)Gonugundla Madhu have filed that the above in O.S.NO.106 OF 2024 to declare them as the legal heirs of Late Gonugundla Prameela W/o Gonugundla Veeraiah on the file of the Hon'ble Senior Civil Judge, Medchal-Malkajgiri Dist Court at Kukatpally in respect of the property i.e., All that part of house no.5-7-33 (old no.5-104/42) on plot no.58 & 59 in sy.no.144 & 145part admeasuring 129sq.yds or equivalent to 107.84sq.mtrs situated at Sangeet Nagar, Moosapet village, Kukatpally Municipality, Balanagar mandal, R.R.Dist, A.P and Bounded By: North: 15' wide road South: House no.5-7-34, East: 40' wide road, West: House no.5-7-33part. The above suit stands posted on 03-01-25, before the Hon'ble Senior Civil Judge Court Medchal- Malkajgiri Dist at Kukatpally. If anybody has any objections or any manner of right, they are directed to appear in this court in person or by a pleader duly instructed on the 3rd Day of January 2025 at 10.30 O clock before the above court i.e., Hon'ble Senior Civil Judge Court Medchal- Malkajgiri Dist at Kukatpally and submit your grievances

(BY THE ORDER OF THE COURT)
D.L.KIRAN PRAKASH
A. SRINIVASULA RAJU
K.LAKSHMI, ADVOCATES
FLAT NO.6, PLOT NO.36 LAXMI NIVAS, KALYAN NAGAR-III ERRAGADDA, HYDERABAD-018
Mobile No.9848048800

ఘనంగా కృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-అంబర్‌పేట

కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోలుపునూరి నరేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మౌనిష్ గౌడ్, సందీప్, విశేష్, రాహుల్, కార్తీక్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన



నవతెలంగాణ-అంబర్‌పేట

నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తీ ప్రజలతో కలిసి నూతనంగా వేయనున్న రోడ్డు పనులను పరిశీలించి, సంబంధిత అధికారులు సిబ్బందితో మాట్లాడుతూ.. సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వేగవంతంగా పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తిరుపతి, ముక్రమ్, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

- పిల్లలకు పౌష్టిక ఆహారం అందించడమే లక్ష్యంగా కామన్ డైట్ మెనూ అమలు
- క్రీడాభివద్ధికి యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ
- షేక్ పేట ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలలో వాటర్ ప్లాంట్, బోర్‌ఏర్పాటుకు రూ. 10 లక్షలు మంజూరు,
- పాఠశాల మరమ్మతులకు రూ. 25 లక్షలు మంజూరు
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలు, వసతి గృహాల్లో చదివే 8 లక్షల మందికి ఆరోగ్యకరమైన ఆహారం అందించడమే లక్ష్యంగా 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మెటిక్ పెంచుతూ ప్రభుత్వం విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హైదరాబాద్ షేక్ పేట సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ బాయ్స్ కళాశాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టితో కలసి పాల్గొన్నారు. మంత్రి సంక్షేమ గురుకుల పాఠశాలలోని లైబ్రరీ సందర్శించి అందులోని పుస్తకాలను, కంప్యూటర్ రూమ్‌ను డిజిటల్ క్లాస్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా విద్యార్థులకు అందిస్తున్న కోర్సులను పరిశీలించారు. అనంతరం జ్యోతి పరిధిలోని చేసి కామన్ డైట్ మెనూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ గురుకులాలు, సంక్షేమ వసతి గహాల్లో చదువుతున్న విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించాలనే సంకల్పంతో కామన్ డైట్ మెనూ కార్యక్రమాన్ని విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్ర మంతా కన్నుల పండుగల ప్రారంభించుకున్నామని అన్నారు. కామన్ డైట్ మెనూకు ప్రతి యేటా రూ రూ. 470 కోట్లు అదనపు భారం పడుతుందని అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు 11వందల కోట్లతో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్మాణాలు, మరమ్మత్తులకు మరమ్మత్తులు చేపట్టామని అన్నారు. రాష్ట్రంలో గురుకులాల్లో చదువుతున్న దాదాపు 8 లక్షల మంది విద్యార్థులకు బలమైన ఆహారం అందించాలని నిపుణులైన డాక్టర్ల సమక్షంలో డైట్ మెనూ ఏర్పాటు చేశామని అన్నారు.

నేటి బాలలే రేపటి భవిష్యత్తు అని వారి భవిష్యత్తుకు ప్రభుత్వం అభయ హస్తం ఇచ్చిందన్నారు. ప్రభుత్వం గురుకులాల్లో చేరిన వారికి భరోసా కల్పిస్తున్నామని అన్నారు. గత పాలకుల వలన 10 సంవత్సరాలుగా విద్యా వ్యవస్థ నిర్వీర్యం అయిందని విద్యావ్యవస్థను గాడిలో పెట్టి ఎన్నో విప్లవత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని స్పష్టం చేసారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు ప్రమోషన్ లు ఇచ్చి బదిలీలు చేశామని, కొత్తగా ఉపాధ్యాయ నియమకాలు చేపట్టి అధ్యాపక వర్గ అసహనాన్ని తొలగించామని అన్నారు. అలాగే ఎక్కడైనా నిర్లక్ష్యం జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. గత పాలకుల వలన గతంలో కిరాయిల ఇవ్వలేదని గురుకుల అద్దె భవనాలు ఖాళీ చేసే పరిస్థితి ఉంటే అద్దె బిల్లులు చెల్లించామని అలాగే మెస్ ఛార్జీలు గ్రీన్ ఛానెల్ ద్వారా చెల్లించడం జరుగుతుందని అన్నారు. దేశ భవిష్యత్ యువత పై ఉందని రాబోయే కాలంలో ఆరోగ్యంగా ఉంటూ మానసికంగా బలంగా ఉంటూ తెలంగాణ అభివృద్ధిలో మీరంతా భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు.

ఈ పాఠశాల, కళాశాల విద్యార్థులు ఎక్కువగా జూడో, చేస్ లో ఇక్కడ ఎక్కువగా ఆడుతున్నారని క్రీడలు వలన మానసిక ఉల్లాసం తో పాటు క్రీడాల వలన ఐక్యత, సోదరభావం పెరుగుతుందని అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ నవ రత్నాలు స్థాపించి టెక్నికల్ గా దేశం ఎక్కడికో ఎదిగిందనిగుర్తుచేసారు. మీకు మున్సిపల్ వాటర్ రేపటి నుండి ఉచితంగా అందించడం జరుగుతుందని అలాగే ఒక బోర్ వేసి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని అన్నారు. మౌలిక వసతులు కల్పనలు 25 లక్షలు మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు. 20 మంది జూడో క్రీడాకారులకు జూడో డ్రెస్ లు కలెక్టర్ ఆధ్వర్యంలో అందిచడం జరుగుతుందని తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వస్తుందని, అక్కడ కూడా పెద్ద ఎత్తున సీట్లు సంపాదించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల వల్ల మరణాలు పెరుగుతున్నాయని ప్రజా రవాణా వ్యవస్థలో చట్టాలను కఠినంగా చెపడుతామని అలాగే నెల రోజుల్లో ఇక్కడ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులకు రోడ్డు నిబంధనల పై అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. తదుపరి డైనింగ్ హాల్ లో విద్యార్థలతో మంత్రి, కలెక్టర్ కలసి సహపంక్తి భోజనం చేసారు.

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలు, సంక్షేమ హాస్టల్‌లలో వసతులు మెరుగు పడేలావసతి గహాల్లో సానిటేషన్, వెంటిలేషన్, హైజానిక్, రుచికరమైన ఆహారం అందించుటకు ఇది తొలి అడుగు అని అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు మంచి చదువు, ఆహారం అందిస్తుందని అన్నారు. విద్యయే ప్రగతికి తొలిమెట్టు, చదువుకు మించిన ఆస్తి లేదు దాన్ని మించిన గౌరవం లేదని ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తమ ఇన్స్టిట్యూషన్‌కు, ఊరికి గర్వకారణంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి, ఆర్డిఓ సాయిరామ్, ఇన్‌చార్జ్ డిడి సోషల్ వెల్ఫేర్ కోటాజీ, ప్రిన్సిపాల్ బాలస్వామి, డిఎఫ్ఓ ప్రత్యేక అధికారి టి.వెంకన్న, ఈఈ ఆర్‌అండ్ బీ ఈఈ మనోహర్ బాబు, డి ఎం సివిల్ సప్లై సాయి అరుణ్ కుమార్, తహశీల్దార్ నయీమోద్దీన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం

- అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు తీస్తున్నదని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నానని పేర్కొన్నారు. శనివారం గోల్నాక డివిజన్ పరిధిలోని తులసి రామ్ నగర్ (లంకలో) 29 లక్షల అంచన వ్యాయామంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని లంకను ఆదర్శప్రాంతంగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నన్నారు. అదేవిధంగా కాలనీవాసులు స్ట్రీట్ లైట్లు సమస్య, రోడ్లకి ఇరువైపుల చెట్లు రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తన సొంత నిధులతో పూర్తి చేయిస్తానని బస్తీ వాసులకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్ గౌడ్, సురేష్ గౌడ్, దేవేందర్, లింగం గౌడ్, బుచ్చిరెడ్డి, సంతోష్, ఉమాదేవి, సుమతి తదితరులు పాల్గొన్నారు.



హామి ప్రకారం జీవో 317 సవరణ చేయాలి

- ఉపాధ్యాయ జేఏసీ చైర్మెన్ విజయ్ కుమార్, జనరల్ సెక్రెటరీ నాగేశ్వరరావు

నవతెలంగాణ-ముషీరాబాద్

జీవో 317 ద్వారా స్థానికత కోల్పోయిన ఉద్యోగ ఉపాధ్యాయులను తిరిగి స్థానిక జిల్లాలకు పంపేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని జీవో 317 ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ చైర్మెన్ విజయ్ కుమార్, జనరల్ సెక్రెటరీ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద ఉద్యోగ ఉపాధ్యాయ స్థానికత సాధన కోసం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ అసెంబ్లీ సమావేశాలలో చర్చించి జీవో 317 ద్వారా స్థానికత కోల్పోయిన ఉద్యోగ ఉపాధ్యాయులను స్థానిక జిల్లాలకు జోన్లకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు మాజీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడగానే 48 గంటల్లో జీవో నెంబర్ 317 ను సవరిస్తానని చెప్పి, ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిపోతుందని దీని గురించి పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో 317 సవరణకు కొందరి మినిస్టర్లను కలవడం జరిగిందని, కానీ దానిపై స్పందన ఇప్పటివరకు లేదని, అందుచేత ఈ నిరసన చేపడుతున్నామన్నారు. స్థానికతను కోల్పోయి కుటుంబాలకు దూరంగా బతుకుతూ ఉద్యోగాలు చేస్తూ మానసిక శోభన అనుభవిస్తున్నామన్నారు. ఇప్పటికీ ఒత్తిడిని తట్టుకోలేక ఎంతో మంది ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారని ప్రతిరోజు దాదాపు 200 కిలోమీటర్ల ప్రయాణం చేస్తూ ఆర్థికంగా ఆరోగ్యపరంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నామన్నారు. ప్రతిపక్షంలో ఉండంగా స్పందించిన కాంగ్రెస్ అధికారపక్షంలో ఉండంగా ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. వెంటనే మా సమస్య పరిష్కారానికి జీవో 317 పూర్తిస్థాయిలో సవరించి శాశ్వత పరిష్కారం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేశ్వర్ రావు, కార్యదర్శి సందిప్, కన్వీనర్ మధుసుదన్ రెడ్డి, నాయకులు మల్లేష్, రేష్మ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో కార్పొరేటర్ పర్యటన



- కార్పొరేటర్ పావని వినయ్ కుమార్

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్‌లో విస్తృత స్థాయిలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ తెలిపారు. డివిజన్ చిక్కడపల్లిలోని బాపునగర్‌లో ప్రజలవద్దకే కార్పొ రేటర్ కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యల తెలుసుకొనేందుకు బీజే పీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్‌తో కలిసి బస్తీలో పర్యటించారు. బస్తీలో కలుషిత మంచినీరు డ్రయినేజీ సమస్య పరిష్కా రానికి ప్రత్యేక దృష్టి సారించడంతో సమస్య త్వరగా పరిష్కారమైందని అందుకు కార్పొరేటర్‌ను భస్తీవాసులు సన్మానించారు. బస్తీ లోపల సమస్యలు ఇంకా అలాగే ఉన్నాయని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ బీజేపీ నేతలు దామోదర్, బస్తీ వాసులు శ్రీను, హరీష్, నాగరాజు, శోభ, వసంత, కోటేశ్వరీ, బేబీ, విజయలక్ష్మి, రేణుక పాల్గొన్నారు.



ఇనుము స్తంభాలు తీసి సిమెంట్ స్తంభాలు వేయాలి

నవతెలంగాణ-ధూల్ పేట్

రవీంద్ర నాయక్ నగర్ కాలనీలో ఇనుము స్తంభాలు తీసి సిమెంట్ స్తంభాలు వేయాలని కాలనీ ప్రెసిడెంట్ కృష్ణ నాయక్ అన్నారు. కాలనీ సభ్యులతో కలిసి ఆయన ఫలకనుమా ఏడీఈ రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత కొన్నేండ్లుగా ఎలక్ట్రానిక్ ఇనుప స్తంభాలతో రవీంద్ర నాయక్ నగర్ కాలనీ ప్రజలు ఇబ్బందులను ఎదురుకుంటున్నారన్నారు. వాటితో పాటు కొన్ని స్తంభాలు వంగి ఉండటం వల్ల ఎప్పుడు పడిపోతాయోననే పరిస్థితి నెలకొందన్నారు. ప్రమాదకరంగా ఉన్న ఈ ఇనుము స్తంభాలు వెంటనే మార్చి సిమెంట్ స్తంభాలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయక్ నగర్ నాయకులు కిషన్, రామ్ కుమార్, రాజేష్, నరేందర్, మహేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



- హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్

నవతెలంగాణ-ముషీరాబాద్

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాల అధిరోహించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వము గురుకులాలలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు, పొలిటికల్ లీడర్లు వసతి గృహాలను సందర్శించాలన్న సీఎం రేవంత్ రెడ్డి పిలుపుమేరకు శనివారం భాగలింగంపల్లిలోని తెలంగాణ అల్పసంఖ్యాకుల గురుకుల పాఠశాల (తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్)ను పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ సందర్శించారు. విద్యార్థులతో వారి సమస్యలు, వారికి ఉన్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఇస్తున్న బ్రేక్ ఫాస్ట్, లంచ్, స్నాక్స్, డిన్నర్ విషయమై ప్రిన్సిపల్‌తో చర్చించరు. పిల్లలకు ఏ విధమైన డైట్ ఇస్తున్నారని అడిగారు. ప్రిన్సిపాల్ వాణిశ్రీ, డిప్యూటీ డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ శాఖ డాక్టర్ కే చల్లా దేవిలతో కలిసి పాఠశాలలోని కిచెన్, వాష్ రూమ్, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, రోబోటిక్ ల్యాబ్, స్పోర్ట్స్ రూమ్, డార్మిటరీలు పరిశీలించారు. అనంతరం సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రతిరోజు ఆరోగ్యకరమైన విధానాలను అవలంబించాలని ఆహార అలవాట్లు పాటించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పౌష్టికరమైన ఆహారాన్ని మీకు అందిస్తుందని, చదువుతోపాటు క్రీడల్లో కూడా ప్రత్యేకంగా రాణించాలని కోరారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ఇది ఆరోగ్యకరమైన వ్యక్తిత్వాన్ని నిర్మించడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. ఇది జీవితంలో రాబోయే సవాళ్లను ఎదుర్కోవడంలో విభిన్న వ్యక్తుల ఆలోచనలతో వ్యవహరించడంలో సహాయపడుతుందన్నారు. ఈ సంస్థలోని విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు వస్తువులు (విద్య, ఆహారం, క్రీడలు, మౌలిక సదుపాయాలు మెచ్చుకో తగ్గవిగా ఉన్నయాన్నారు. అన్ని సాంఘిక, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలలో మరింత మెరుగైన పౌష్టికాహారాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మీలో కొందరు నీట్ వంటి జాతీయ జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించినందుకు ఎంతగానో అభినందిస్తున్నానన్నారు. కటోర శ్రమ పట్టుదలతో గొప్ప విజయాలు సాధించారని ఈ సంస్థల విద్యార్థులు కూడా సివిల్ సర్వీస్ పరీక్షల కోసం ప్రయత్నించాలని కోరారు. ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉంటూ సురక్షితంగా తమ చదువును కొనసాగిస్తూ ఉపాధ్యాయుల కోరికలను నెరవేర్చాలని కోరారు.



రెసిడెన్షియల్ స్కూల్‌ను తనిఖీ చేసిన సీఐడీ, ఏడీజీపీ



నవతెలంగాణ-ధూల్ పేట్

పాతబస్తీ మీర్ ఆలం వాటర్ ఫిల్టర్ ట్యాంక్ తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ బాలికల పాఠశాల ఆసిఫ్‌నగర్-2ను రాష్ట్ర సీఐడీ, ఏడీజీపీ మహేష్ భగవత్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఇటీవల రెసిడెన్షియల్ స్కూల్‌లో విద్యార్థులకు చోటు చేసుకున్న పరిణామాలు, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మెను వంటి సౌకర్యాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయన సందర్శించారు. స్కూల్‌లో విద్యార్థులకు అందిస్తున్న విద్యా, ఆహారం, సౌకర్యాలు, వసతులను పరిశీలించారు. స్కూల్ ప్రిన్సిపాల్, సిబ్బందితో చర్చించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు ఉండేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎక్కడ నిర్లక్ష్యం చేయకుండా విద్యార్థుల వసతులపై జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులతో కలిసి గడిపారు. ఈ తనిఖీలో కాలాపత్తర్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ ఆసిఫ్, స్కూల్ యంత్రాంగం పాల్గొన్నారు.



బ్యాంకుల బలోపేతంపై ప్రభుత్వం తగిన నిర్ణయాలు తీసుకోవాలి



- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

నవతెలంగాణ-అంబర్‌పేట

రాజకీయాలకు అతీతంగా సహకార బ్యాంకింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసుకోవాలని వక్తల ఉద్ఘాద వ్యవసాయ రంగానికి, రైతుకు, ప్రభుత్వానికి వారధిగా ఉన్న సహకార బ్యాంకుల బలోపేతం కోసం ప్రభుత్వం తగిన నిర్ణయాలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన నిధులలో కొంత శాతం తప్పకుండా సహకార బ్యాంకులలో డిపాజిట్ చేసి కార్యకలాపాలు నిర్వహించడం ద్వారా సహకార బ్యాంకులు ఆర్థికంగా ఎదగడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సహకార బ్యాంకుల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని, ఇందు కోసం ఉద్యోగులు చేసే పోరాటాలకు సీపీఐ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. హైదరాబాద్, కాచిగూడ, మ్యాడం అంజయ్యభవన్ శనివారం జరిగిన తెలంగాణ సహకార సెంట్రల్ బ్యాంకుల ఉద్యోగుల అసోసియేషన్ (టీసీసీబీఇఏ)4వ రాష్ట్ర మహాసభలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహాసభల ప్రారంభోత్సవ కార్యక్రమానికి టీసీసీబీఇఏ అధ్యక్షులు, ఏపీటీబీఇఎఫ్ ప్రధాన కార్యదర్శి బి.ఎస్.రాంబాబు అధ్యక్షత వహించారు. సభలో కూనంనేని సాంబశివరావు ప్రసంగిస్తూ.. సహకార బ్యాంకుల వ్యవస్థలో రెండంచెల వ్యవస్థను అమలు చేయాలనే ఉద్యోగుల డిమాండ్ న్యాయమైనదని, దీని వల్ల వ్యవస్థాపరమైన ఖర్చులు, వడ్డీ తగ్గి ప్రధాన లబ్ధిదారులైన రైతులకు మేలు జరుగుతుందని, ఈ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేయాలని కోరారు. వ్యవసాయ రంగానికి, రైతుకు, ప్రభుత్వానికి వారధులు సహకార బ్యాంకుల ఉద్యోగులని, వారి వేతనాల్లో అసమానతలు తగదని, వారికి కూడా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతభత్యాలు చెల్లించి పెన్షన్, హెల్త్ కార్డులు, ఇతర సదుపాయాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సహకార బ్యాంకుల ఉద్యోగులను కూడా వాణిజ్య బ్యాంకుల ఉద్యోగులతో సమానంగా పరిగణించి అన్ని ప్రయోజనాలు కల్పించాలన్నారు. ఎఐటీయూసీ అగ్రనేతలు రాజ్ బహదూర్ గౌర్, కెఎల్.మహేంద్ర, ఏఐబీఇఏ నేతలు తారకేశ్వర్ చక్రవర్తి తదితర నేతల పోరాటాల ఫలితంగానే నేడు బ్యాంకు ఉద్యోగులు మెరుగైన జీతభత్యాలు, సదుపాయాలను పొందగలుగుతున్నారని, సమస్యలపై అలాంటి పోరాటాలను కొనసాగించాలని యూనియన్లకు, ఉద్యోగులకు సాంబశివరావు సూచించారు. మార్నేని రవీందర్ రావు మాట్లాడుతూ.. గత పదేళ్లలో సహకార వ్యవస్థ నిర్వీర్యమైందని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం సహకార బ్యాంకింగ్ వ్యవస్థను పటిష్టం చేసేందుకు చర్యలు చేపట్టిందన్నారు. వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలను కూడా అన్ని విధాలుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. బి.ఎస్.రాంబాబు అధ్యక్షోపన్యాసం చేస్తూ సహకార బ్యాంకుల పట్ల కేంద్ర ప్రభుత్వ వివక్షత ధోరణికి వ్యతిరేకంగా, ఉద్యోగుల సర్వీస్ కండీషన్ల మెరుగుదల కోసం పోరాడాలన్నారు. బ్యాంకు లావాదేవీలను మరింతగా పెంచేందుకు ఉద్యోగులు సిద్ధంగా ఉన్నారని, ఇందు కోసం వారు చేసే శ్రమకు తగిన వేతన సవరణ చేయాలని ఆయన బ్యాంకుల యాజమాన్యాన్ని కోరారు. కొండూరు రవీందర్ ప్రసంగిస్తూ.. సహకార బ్యాంకుల యాజమాన్యం, ఉద్యోగుల సమిష్టి కృషి వల్లనే దక్షిణాదిలో ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో సహకార బ్యాంకింగ్ వ్యవస్థ పటిష్టంగా ఉందన్నారు. దేశంలో సహకార వ్యవస్థ బలంగా ఉన్న విషయాన్ని ఐక్యరాజ్య సమితి కూడా గుర్తించి ఇక్కడ సహకార సమ్మిట్ నిర్వహించడానికి ముందుకు వచ్చిందన్నారు. కుంభం శ్రీనివాస్ మాట్లాడుతూ.. రైతులకు సేవలందిస్తున్న సహకార బ్యాంకుల ఉద్యోగులకు పెన్షన్, హెల్త్ కార్డుల సదుపాయాన్ని కల్పించే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. బ్యాంకు వ్యాపార లావాదేవీలను పెంపొందించే వారికి తగిన విధంగా ప్రొత్సాహకాలను ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, ఉద్యోగుల సమస్యలను అపెక్స్ బ్యాంక్ యాజమాన్యం చర్చించి సానుకూలంగా పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. కె.వి.ఎస్.రవికుమార్ మాట్లాడుతూ.. ఇప్పటివరకు వాణిజ్య బ్యాంకుల ప్రయివేటీకరణను అమలు చేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సహకార బ్యాంకుల ప్రయివేటీకరణ దిశగా ప్రయత్నాలు చేస్తున్నదని, ఈ చర్యలను నిరసిస్తూ ఢిల్లీలోని జంతర్ వద్ద పెత్త ఎత్తున అందోళన చేపట్టనున్నట్టు ప్రకటించారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాలలో సహకార బ్యాంకులలో ప్రయివేటు పెట్టుబడులను ప్రొత్సహిస్తున్నదని, ఈ ప్రయత్నాలను సహిస్తే అన్ని రాష్ట్రాలకు విస్తరించే ప్రమాదముందని, ఇలాంటి చర్యలను తిప్పకొట్టాలన్నారు. ఎస్.బాలరాజ్ మాట్లాడుతూ.. సహకార బ్యాంకులకు ఇచ్చే రుణాలపై వడ్డీ 6 శాతం రాయితీని, ఇతర ప్రొత్సాహకాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం సహకార బ్యాంకుల ఉద్యోగులు చేసే ఉద్యమాలకు ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతును ఇస్తుందని బాలరాజ్ చెప్పారు.



మానవ సేవే మాధవ సేవ అని బలంగా నమ్మిన వ్యక్తి ఆమె. అది మాటల్లో కాకుండా చేతల్లో నిరూపిస్తున్నారు. వృత్తిరీత్యా ఉపాధ్యాయిని అయిన ఆమెకు చదువు విలువ బాగా తెలుసు. అది జీవితంలో తీసుకొచ్చే మార్పు ఇంకా బాగా తెలుసు. అందుకే తనకు సాధ్యమైనంత వరకు బాల్య వివాహాలను నిలువరిస్తూ అమ్మాయిలు చదువుకునేలా ప్రోత్సహిస్తున్నారు. బాలకార్మికులను అక్కున చేర్చుకొని చదివిస్తున్నారు. ఇలా తాను చేస్తున్న సేవలకు అందరి ప్రశంసలు పొందారు. ఆమే చినిమిల్లి విజయలక్ష్మి.

ఆదర్శ వనిత విజయలక్ష్మి

విజయలక్ష్మి సొంతూరు ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా, గణపవరం. తల్లి, మంగతాయారు, తండ్రి చౌదరయ్య. తండ్రి హైస్కూల్‌లో హిందీ పండిట్‌గా పని చేసేవారు. ఆయన ప్రోత్సాహంతోనే విజయలక్ష్మి బీఎస్సీ, ఎం.ఎ., బి.ఇ.డి. పూర్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఉద్యోగం సంపాదించారు. ప్రధానోపాధ్యాయినిగా పని చేసి 2020లో రిటైర్డ్ అయ్యారు. భర్త కూడా హెచ్.ఎం.గా చేసి రిటైర్డ్ అయినారు. విజయలక్ష్మి తండ్రి కూడా సేవా కార్యక్రమాలు చేశారు. చిన్నతనం నుండి తండ్రిని చూస్తూ పెరిగిన ఈమె కూడా సమాజంలో నలుగురికి సేవ చేయాలనే దృక్పథాన్ని పెంచుకున్నారు.

గ్రామ ప్రజలతో మమేకమై...

పెండ్లయిన పదేండ్ల వరకు విజయలక్ష్మికి కుటుంబ బాధ్యతలే సరిపోయేవి. పిల్లలు పెద్దవాళ్లై హాస్టల్లో చేరిన తర్వాత కొంత సమయం సమాజం కోసం కేటాయించాలనుకున్నారు. అందుకే ప్రతిరోజు స్కూల్ అయిన తర్వాత సాయంత్రం ఏడు గంటల నుండి తొమ్మిది గంటల వరకు సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతోమందికి దారి చూపించారు. అయితే చాలా మంది ప్రభుత్వ ఉపాధ్యాయుల్లా కాకుండా విజయలక్ష్మి ఎక్కడ ఉద్యోగం చేస్తుంటే అక్కడే నివాసం ఉండేవారు. దాంతో ఆ గ్రామంలోని అందరిలో ఆమెకు మంచి పరిచయాలు ఏర్పడేవి. ఆ పరిచయాలతో గ్రామంలో పదో తరగతి పూర్తి చేసిన అమ్మాయిలను గుర్తించి వారికి భవిష్యత్తుపై అవగాహన కల్పించేవారు.



బాల్య వివాహాలకు వ్యతిరేకంగా

తల్లిదండ్రులు ఎవరైనా తమ పిల్లలకు పెండ్లి చేయాలని చూస్తే వారికి సాధ్యమైనంత వరకు నచ్చజెప్పేవారు. అవసరమైతే లేడీ కానిస్టేబుల్ సహాయం తీసుకునేవారు. ఆ గ్రామానికి దగ్గరలో ఉండే కాలేజీలో ప్రిన్సిపల్స్‌తో మాట్లాడి ఆమే స్వయంగా ఆ పిల్లల ఫీజు కట్టి కాలేజీలో చేర్పించేవారు. పుస్తకాలు కూడా కొనిచ్చేవారు. అలా వారిని ఉన్నత చదువుల కోసం ఎంతో ప్రోత్సహించేవారు. విజయలక్ష్మి కృషి వల్ల చాలా మంది అమ్మాయిలు బాల్య వివాహాల నుండి తప్పించుకొని ఉన్నత చదువులు చదివి మంచి స్థాయిలో స్థిరపడ్డారు.



వితంతు వివాహాలు

తాను పని చేసే గ్రామాల్లో చిన్న వయసులోనే భర్తను పోగొట్టుకున్న వారు ఎవరైనా ఉంటే వారిని ఆదరించేవారు. వారి పుట్టింటి వారితో, అత్తింటి వారితో మాట్లాడి వారి నైపుణ్యాన్ని బట్టి జీవనోపాధి కల్పించేవారు. అవసరమైన వారికి కుట్టు మిషన్లు ఇప్పించి సొంతంగా వారి కాళ్లపై వారు నిలబడేలా మద్దతు ఇచ్చారు. వంటలు బాగా చేసే వారితో అమెరికాలో నివసించే మన భారతీయ కుటుంబాల వారి కోసం పచ్చళ్ళు తయారు చేయించి కొరియర్ ద్వారా పంపించే ఏర్పాటు చేసేవారు. దీని కోసం విదేశాల్లో ఉండే తన స్నేహితుల సహకారం తీసుకునేవారు. అలాగే ఎవరైనా పిల్లలు లేకుండా చిన్న వయసు వాళ్ళు అయితే తిరిగి వారికి వివాహాలు జరిపించేవారు.

బాల కార్మికుల కోసం

చదువుకోవల్సిన వయసులో బడికి పోకుండా కొంత మంది పిల్లలు తల్లిదండ్రులతో పాటు షాపుల్లో పనిచేయటమో, తాపీపనులకు వెళ్లటమో, ఇళ్లల్లో పని చేయటమో వంటివి చేసేవారు. ఇటువంటి పిల్లలను డైరెక్ట్‌గా పట్టుకుని పోలీసులకు చెబుతానని బెదిరించి పాఠశాల ఉపాధ్యాయుల సహకారంతో చదువుకునేటట్లు చేసేవారు. అయితే చాలా మంది తల్లిదండ్రులు మాత్రం తమ ఆదాయం పోయిందని బాధపడేవారు. అలాంటి వారి బతుకుతెరువు కోసం అధికారులతో మాట్లాడి (ఎమ్మార్వో, ఎంఈఓ, ఎం డి.ఓ, జడ్పీటీసి, ఎక్స్‌ట్రా....) చిన్నచిన్న ఉద్యోగాలు ఇప్పించేవారు. అలా ఒకనాడు బాల కార్మికులుగా ఉన్న పిల్లలు ప్రస్తుతం దుబాయ్, అమెరికాలో ఉద్యోగాలు చేసుకుంటున్నారు. ఈ విద్యార్థులు మొదటి జీతంతో ఈమెకు బట్టలు కొనిచ్చిన సందర్భాలు అనేకం. అప్పుడు ఆమె సంతోషం మాటల్లో వర్ణించలేము. అయితే ఈమె సమాజంలో అవసరమైన వారికి చేతనైన సాయం చేయమంటూ వారిని ప్రోత్సహిస్తున్నారు.

వయోజన విద్య

మహిళలు, అమ్మాయిలు, పిల్లల కోసం మాత్రమే కాకుండా విజయలక్ష్మి వయోజన విద్య కోసం కూడా ఎంతో కృషి చేశారు. ఎంఈఓ పర్మిషన్ తీసుకొని ఆయా గ్రామాలలో పెద్ద వాళ్లకు రాత్రి సమయంలో చదువు నేర్పించేవారు. ప్రభుత్వ పథకాల గురించి, బ్యాంకు పనులు చేసుకొనేందుకు వారికి అవసరమైన ప్రాథమిక సమాచారం అందించేవారు. అలా ఆమె చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి తెలుసుకున్న ఓ ఆఫీసర్ గ్రామానికి వచ్చి మరీ ప్రశంసించారు. అలాగే జిల్లా కలెక్టర్ కూడా ఆమె సేవల గురించి తెలుసుకుని మెచ్చుకున్నారు.

కోవిడ్-19 సమయంలో

విజయలక్ష్మి రిటైర్డ్ అయిన తర్వాత హైదరాబాద్‌లోని కుమారుని దగ్గరకు వచ్చారు. కొడుకూ, కోడలు ఇద్దరూ డాక్టర్లే. దాంతో కరోనా సమయంలో ఫోన్ ద్వారా ఎంతో మందికి వైద్య సహాయం అందేలా చేశారు. వారు కూడా తల్లి మాట కాదనకుండా ఎంతో మంది ప్రాణాలను కాపాడారు. కరోనా సమయంలో తల్లి ప్రోత్సాహంతో కొడుకు చేసిన వైద్య సేవలకు గాను అవార్డులు కూడా అందుకున్నారు.

మాదకద్రవ్యాలపై అవగాహన

ఇటీవల కాలంలో యువత మాదకద్రవ్యాలకు బానిసలుగా మారిపోయి జీవితాలను పాడుచేసుకుంటున్నారని తెలిసి ఆవేదన చెందారు. వాటిపై అవగాహన కల్పించాలని నిర్ణయించుకున్నారు. వెంటనే కాలేజీ స్టాఫ్‌తో మాట్లాడి స్టూడెంట్స్‌కి కౌన్సెలింగ్ క్లాసులు నిర్వహించారు. వీటి వల్ల ఫ్యూచర్ ఏమవుతుంది? ఆరోగ్యం ఏమవుతుంది? అనే విషయాలను కౌన్సెలింగ్ ద్వారా యువతకు చెప్పేవారు. సమాజంతో పాటు కుటుంబ పరిస్థితులు కూడా యువత చెడు పోయేందుకు కారణమవుతున్నాయని అర్థం చేసుకున్నారు. ఇలా యూత్ వెల్ఫేర్ సర్వీసెస్ ద్వారా చాలా కృషి చేశారు. ఇలా సమాజానికి అనేక సేవలు అందించిన ఈమె మహిళా రత్న, సేవా చక్ర, సేవా మిత్ర వంటి అనేక అవార్డులు అందుకున్నారు. ఓ తల్లి తన బిడ్డకు స్వార్థం లేకుండా ఎలా అయితే సేవలు చేస్తుందా అలా విజయలక్ష్మి కూడా సమాజంలోని ప్రతి బిడ్డను తన బిడ్డే అనుకొని వారి భవిత కోసం కృషి చేస్తున్నారు. నేటి యువత ఇలాంటి మహిళను స్ఫూర్తిగా తీసుకొని సమాజం గురించి ఆలోచిస్తే దేశాన్ని ఎంతో అభివృద్ధి చేయవచ్చు.

- అచ్యుతుని రాజ్యశ్రీ



కళలను ప్రోత్సహించాలి

ప్రియమైన వేణు గీతికకు

నా బంగారు తల్లి ఎలా ఉన్నావు? 'కంపెనీ ఫౌండేషన్ డే వస్తోంది అమ్మా, డాన్స్ ప్రాక్టీస్ చేస్తున్నా' అన్నావు.

నువ్వు నేర్చుకున్న కళని మర్చిపోకుండా వీలున్నప్పుడల్లా ప్రదర్శిస్తున్నందుకు చాలా సంతోషం. మన భారతీయ కళలు చాలా గొప్పవి నాన్న. 64 కళలు ఉన్నాయి. ఒక్కో కళా గొప్పతనం చెప్పాలంటే పదాలు చాలవు. చదువు ఒక్కటే కాకుండా పిల్లల అభిరుచులను గుర్తించి వారిని ప్రోత్సహించాలి. అందుకే నీకు ఇష్టమని మీ నాన్న నీకు డ్యాన్స్ నేర్పించారు.

తల్లిదండ్రులు తమ పిల్లలను చదువు విషయంలో ఒత్తిడి చేయకుండా కళల పట్ల కూడా వారిని ప్రోత్సహించాలి. నువ్వు నాలుగేండ్ల

అమ్మ లేఖ



వయసులో కూచిపూడి నేర్చుకోవడం మొదలు పెట్టావు. దానితో పాటు జానపద నృత్యం కూడా నేర్చుకున్నావు. స్కూల్లో జరిగి ప్రతి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే దానివి. వీటితో పాటు కొంచం టైం దొరికినా డ్రాయింగ్ వేసేదానివి. ఏదైనా చూసి వేయటం కూడా ఒక కళే. ఎక్కువగా నిబ్ పెన్ ఆర్ట్, పెన్సిల్ ఆర్ట్ వేసేదానివి.

ఇలా మంచి వ్యాపకాలు ఉండటం, కొత్తగా చేయాలనే తపన ఉండటం పిల్లల ఎదుగుదలకు చాలామంచిది.

కొందరికి చదువు కంటే కళల పట్ల అభిరుచి ఉంటుంది. పూర్వకాలంలో చదువు ఉంటేనే ఉద్యోగం వచ్చేది. కానీ ఇప్పుడు అలా కాదు అన్ని రంగాలలోనూ రాణించవచ్చు. కాకపోతే కళలు ఖర్చుతో కూడుకున్నవి. మానసిక ప్రశాంతతకు, శారీరక వ్యాయామానికి నాట్యం దివ్య ఔషధం. నాట్యం వల్ల అనేక రోగాలు నయం అవుతాయి. సంగీతం వల్ల మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు. చాలామందికి కళల పట్ల, కళాకారుల పట్ల చిన్న చూపు. ఇంకా చెప్పాలంటే చులకన భావం. ఈ ఆలోచన నుండి బైటపడాలి. ఎందరో గొప్ప గొప్ప కళాకారులు ఉన్న దేశం మనది. మన దేశ కీర్తి ప్రతిష్టలు తమ కళల ద్వారా ప్రపంచ వ్యాప్తం వేశారు వారు. కనుక తల్లి దండ్రులు వారి పిల్లల అభిరుచులను గుర్తించి ప్రోత్సహించి. వారిని మంచి కళాకారులుగా తీర్చిదిద్దితే అంత కన్నా గర్వించ దగ్గ విషయం మరోటిలేదు. నువ్వు కూడా నీకు వచ్చిన కళను ఇతరులకు నేర్పిస్తూ, డాన్సులు కంపోజ్ చేస్తున్నందుకు నిన్ను అభినందిస్తూ...

ప్రేమతో అమ్మ

- పాలపర్తి సంధ్యారాణి



రైతులపై ఆగని దాష్టీకం



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

శంభు సరిహద్దు వద్ద 'ఢిల్లీ చలో' పాదయాత్ర చేస్తున్న రైతులపై హర్యానాలోని బీజేపీ ప్రభుత్వ పోలీసులు బాష్పవాయు గోళాలు, జల ఫిరంగులను ప్రయోగించారు. ఈ ఘటనలో 17 మంది రైతులకు గాయాలు అయ్యాయి. దీంతో ఆ రైతులను నిరసన ప్రదేశంలో ఉన్న అంబులెన్స్ సాయంతో ఆస్పత్రికి తరలించారు. అలాగే టియర్ గ్యాస్ గ్రెనేడ్లు పేలడంతో వచ్చిన పొగను పీల్చడంతో పలువురు రైతులు శ్వాసపరమైన ఇబ్బందుల బారినపడ్డారు. తమ పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పంజాబ్ నుంచి పాదయాత్ర చేసిన రైతులపై పోలీసులు దాడికి దిగారు. శనివారం మధ్యాహ్నం 12 గంటల తరువాత ఢిల్లీ పాదయాత్రను తిరిగి ప్రారంభించారు. 101 మంది రైతుల జాతా హర్యాన భద్రతా సిబ్బంది ఏర్పాటు చేసిన బారికేడ్‌లను చేరుకున్నారు. దీంతో పోలీసులు ఒక్కసారిగా రైతులపై జల ఫిరంగులు, టియర్ గ్యాస్ ప్రయోగించారు. దీంతో రైతులు చెల్లాచెదురు అయ్యారు. దీంతో ఒక్కసారిగా పంజాబ్-హర్యానా సరిహద్దు శంభు వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. అంతకు ముందు అంబాలా డిప్యూటీ కమీషనర్ పార్త్ గుప్తా, అంబాలా పోలీస్ సూపరంటెండెంట్ ఎస్ఎస్ భోరియా రైతుల వద్దకు వెళ్లారు. దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లాలంటే, ఢిల్లీ నుంచి అనుమతి పొందాలని ,లేకపోతే వెనక్కి వెళ్లిపోవాలని రైతులకు ఆదేశించారు. అయితే అన్నదాతలు వెనక్కి తగ్గలేదు. ముందుకు సాగారు. కొన్ని కిలో మీటర్ల నడుమ పారా మిలటరీ బలగాలతో సహా హర్యానా పోలీసులు భారీస్థాయిలో బారికేడ్లు వేసి, రైతులను అడ్డుకున్నారు. శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్న వారిపై పోలీసులు దాడి చేశారని రైతు నాయకుడు సర్వన్ సింగ్ పాంథర్ అన్నారు. రైతుల వద్ద జెండాలు, బట్టలు మాత్రమే ఉన్నాయి. డిమాండ్లపై చర్చించేందుకు ఢిల్లీ వెళ్లనున్నామని అన్నారు. ఖన్నౌరీలో నిరాహారదీక్ష చేస్తున్న రైతు నేత కన్వీనర్ జగ్జీత్ సింగ్ దల్లెవాల్ ఆరోగ్యం క్షీణించిందని, ప్రధాని సహా ప్రజల కండ్ల ముందే అన్నదాతలపై అరాచకం జరుగుతోందని సర్వన్ సింగ్ విమర్శించారు. తాము శాంతియుతంగా ముందుకు వెళ్లాలనుకుంటున్నామని, తమ గొంతులను ఇలా నులిపేయకూడదని అన్నారు. దేశంలోని సగానికి పైగా జనాభా వ్యవసాయంతో ముడిపడి ఉందని, మా గొంతును అణచివేయలేరని హర్యానా అధికారులకు రైతు నేతల బారికేడ్ల అవతల నుంచి హితవు పలికారు. శాంతియుతంగా కాలినడకన పాదయాత్ర చేస్తున్నామని, అందువల్ల ముందుకు సాగేందుకు అనుమతించాలని కోరారు. రైతులు, కూలీల సమస్యలను ప్రభుత్వం ఆలకించాలని, శాంతియుతంగా ఢిల్లీకి వెళ్లాలని కోరుతున్నామని రైతు నేత అన్నారు.





రైతు సంఘాలన్నీ ఏకతాటిపైకి వస్తే తప్ప పరిష్కారం కాదు: రాకేశ్ తికాయత్

అన్ని రైతు సంఘాలు ఏకతాటిపైకి వస్తే తప్ప, సమస్యలు పరిష్కారం కాదని ఎస్కేఎం నేత రాకేశ్ తికాయత్ అన్నారు. రైతు సంఘాలను విచ్ఛిన్నం చేయడమే కేంద్ర ప్రభుత్వ విధానమని ధ్వజమెత్తారు. అన్ని సంఘాలు కలిసి ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎంఎస్పీ చట్టం కోసం పోరాటానికి అన్ని సంఘాలు ఏకం కావాలని పిలుపు ఇచ్చారు. ఎంఎస్పీ చట్టం డిమాండ్ చేస్తూ ఆమరణ నిరాహార దీక్ష చేసిన రైతు జగ్జిత్ సింగ్ దల్లేవాల్ ఆరోగ్యం క్షీణించడంతో ఆయనను ఖనౌరీ సరిహద్దు వద్ద తికాయత్ కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ "దల్లెవాల్ తన ఆమరణ నిరాహార దీక్షను వెనక్కి తీసుకుంటాడని నేను అనుకోను. ఎంఎస్పీ చట్టం డిమాండ్‌ను మోడీ ప్రభుత్వం అంగీకరించే వరకు ఆందోళ కొనసాగుతుంది. ఆయన ఆరోగ్యం పట్ల మేమంతా ఆందోళన చెందుతున్నాం. రైతులు ఒకే వేదికపైకి రావాల్సిన సమయం ఆసన్నమైంది. అప్పుడే ప్రభుత్వంతో పెద్ద పోరాటానికి నాయకత్వం వహించగలం" అని ఆయన అన్నారు. 'ఖతాలు' (హత్యలు)పై ఏర్పడిన ప్రభుత్వాన్ని త్యాగాలతో కదిలించలేమని అన్నారు. "సిక్కు సమాజం త్యాగాల ఉదాహరణలతో నిండి ఉంది. వారు న్యాయమైన కారణాల కోసం తమ ప్రాణాలను అర్పించడానికి భయపడరు" అని అన్నారు, నరేంద్ర మోడీ నేతృ త్వంలోని బీజేపీ ప్రభుత్వం ఒక పరిష్కారాన్ని కనుగొని కనీసం రైతులతో చర్చలు ప్రారంభించాలని అన్నారు. క్రాంతికారి కిసాన్ యూనియన్ నేత దర్శన్ పాల్, భజరంగ్ పూనియా దల్లేవాల్‌కు మద్దతుగా నిలిచారు. ఖానౌరీ సరిహద్దుకు చేరుకోలేకపోయిన క్రాంతికారి కిసాన్ యూనియన్ అధ్యక్షుడు దర్శన్ పాల్, శంభు మోర్చాకు మద్దతు ఇస్తూ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. రెజ్లర్, ఒలింపియన్ భజరంగ్ పునియా కూడా ఢిల్లీ చలో మోర్చాకు మద్దతు ప్రకటించారు. ఎంఎస్పీ చట్టం కోసం రైతులు చేస్తున్న నిరసనకు అన్ని విధాలుగా మద్దతు ఇవ్వాలని పునియా ప్రజలకు ఉద్వేగభరితమైన విజ్ఞప్తి చేశారు. దల్లేవాల్ తన ఆమరణ నిరాహార దీక్షను నవంబర్ 26న ప్రారంభించారు. నేటికి 19వ రోజుకు చేరుకుంది.

16న ట్రాక్టర్ ర్యాలీ, 18న రైల్ రోకో

పోలీసుల జులుంలో గాయపడ్డ రైతులకు సరైన చికిత్స కూడా అందించడం లేదని, వారికి సరైన చికిత్స అందేలా చూడాలని తాము పంజాబ్ ప్రభుత్వాన్ని కోరుతున్నామని సర్వాన్ సింగ్ చెప్పారు. అదేవిధంగా తమ భవిష్యత్ కార్యాచరణను కూడా సింగ్ వెల్లడించారు. 16న పంజాబ్ బయట ట్రాక్టర్ ర్యాలీ నిర్వహిస్తామని చెప్పారు. 18న రైల్ రోకోకు పిలుపునిచ్చామని తెలిపారు. రైల్ రోకోలో పంజాబీ రైతులంతా పాల్గొని జయప్రదం చేయాలని సర్వాన్ సింగ్ కోరారు. ప్రతిపక్షాలు తమపాత్రను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. రైతులకు మద్దతుగా కేవలం ప్రకటనలతో సరిపెట్టుకోవద్దని హితవు పలికారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషిచేయాలని కోరారు. ఇతర అంశాలపై పార్లమెంట్‌ను స్తంభింపజేసినట్టే రైతు సమస్యలపై కూడా పార్లమెంట్‌ను స్తంభింపజేయాలని డిమాండ్ చేశారు.

ఐసీయూలో అద్వానీ

(మొదటిపేజీ తరువాయి)

ఇంద్రప్రస్థ అపోలో ఆస్పత్రి లో చేర్పించారు. ప్రస్తుతం ఆయనకు ఐసీయూలో డాక్టర్ వినిత్ సూరి సంరక్షణలో ఆయనకు చికిత్స చేస్తున్నట్టు వెల్లడించారు. ప్రస్తుతం అద్వానీ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్టు తెలిపారు.ప్రస్తుతం అద్వానీ వయసు 97 ఏండ్లు. ఆయన గత కొంతకాలంగా వయో సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది జూన్, జులై, ఆగస్టు నెలల్లో పలుమార్లు అస్వస్థతతో ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరోసారి అస్వస్థతకు గురయ్యారు.

చిరుత దాడిలో మహిళకు గాయాలు

(మొదటిపేజీ తరువాయి)

వేయడంతో చిరుత పారిపోయింది. భీమాబాయి తలకు తీవ్రంగా గాయాలు కావడంతో స్థానిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స అందించి ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. సంఘటన స్థలానికి డిప్యూటీ ఎఫ్ఆర్ఓ ప్రవీణ్ మహాజన్, సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. అనంతరం ఆదిలాబాద్ రిమ్స్‌లో చికిత్స పొందుతున్న భీమాబాయిని పరామర్శించి పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

భూంబాయిపై చిరుత దాడి చేయటం ఆందోళనకరం : మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండలం డెడ్రా గ్రామంలో ఆర్క భూంబాయి (52) అనే మహిళపై చిరుత పులి దాడి చేసి గాయపర్చిన ఘటన పట్ల మంత్రి సురేఖ ఒక ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అటవీశాఖ పీసీసీఎఫ్ డోబ్రియాల్‌తో ఫోన్లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మహారాష్ట్రకు సరిహద్దుగా ఉన్న ఈ గ్రామంలో ఉదయం వ్యక్తిగత పనుల నిమిత్తం గ్రామం చివరకు వెళ్ళిన మహిళపై చిరుత దాడి చేసినట్టు పీసీసీఎఫ్ మంత్రికి వివరించారు. చిరుత మహారాష్ట్ర సరిహద్దు నుంచి ఆదిలాబాద్‌లోకి ప్రవేశించినట్టు తెలిపారు. పశువుల మంద మేత మేస్తున్న సమయంలో వాటిపై దాడి చేయబోయిన చిరుత, మహిళ కదలికలను గుర్తించి అకస్మాత్తుగా దాడి చేసినట్టు తెలిపారు. గాయపడిన మహిళలను వెంటనే ఆదిలాబాద్ పట్టణంలోని రిమ్స్ ఆస్పత్రికు తరలించి చికిత్స అందించినట్టు పేర్కొన్నారు. పూర్తిగా కోలుకున్నాక డిశ్చార్జ్ చేసి ఇంటికి పంపిస్తామని డాక్టర్లు తెలిపినట్టు పీసీసీఎఫ్ మంత్రికి వివరించారు. ఇప్పటికే వారికి ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం అందించినట్టు స్పష్టం చేశారు.

రేపు లోక్‌సభలో జమిలీ బిల్లు

న్యూఢిల్లీ : దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణకు ఉద్దేశించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ సోమవారం లోక్‌సభలో ప్రవేశపెడతారు. లోక్‌సభకు, రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు మొదటి సవరణ బిల్లును ఉద్దేశించగా ఢిల్లీ, జమ్మూకాశ్మీర్, పుదుచ్చేరి శాసనసభల ఎన్నికల నిర్వహణకు సంబంధించి మరో బిల్లును రూపొందించారు. కాగా కేంద్ర పాలిత ప్రాంతాల (సవరణ) బిల్లును కూడా మేఘ్వాల్ సభలో ప్రవేశపెడతారు. గవర్నమెంట్ ఆఫ్ యూనియన్ టెర్రిటరీస్ యాక్ట్ (1963), గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ క్యాపిటల్ టెర్రిటరీ ఆఫ్ ఢిల్లీ యాక్ట్ (1991), జమ్మూకాశ్మీర్ రీఆర్గనైజేషన్ యాక్ట్ (2019)లను సవరించడానికి ఈ బిల్లును ఉద్దేశించారు.

తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు మరో పోరాటం

(మొదటిపేజీ తరువాయి)

అస్తిత్వంపై కుట్రలు చేస్తున్న తరుణంలో నందిని సిధారెడ్డి నిర్ణయం యావత్ తెలంగాణ సమాజానికి ఒక సందేశమని పేర్కొన్నారు. ఇక్కడి మట్టి బిడ్డలు తమ అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి ఎన్ని త్యాగాలకైన వెనుకాడబోరని గుర్తు చేశారు. సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడడంలో కవులు, కళాకారులు ఎప్పుడూ ముందుంటారని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు బాల్క సుమన్, దేవి ప్రసాద్, దాసోజు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

భారత శతకోటీశ్వరులపై మరిన్ని పన్నులు విధించాలి

(మొదటిపేజీ తరువాయి)

పుస్తక రచయిత థామస్ పికెట్టీ అన్నారు. దీనిని నివారించాలంటే దేశంలో ఉన్న సూపర్ రిచ్ వ్యక్తులపై అధికంగా పన్నులు విధించాలని సూచించారు. రూ.10 కోట్లకు మించి ఆదాయం కలిగిన సంపన్నులపై పన్ను విధిస్తే భారత్ వార్షిక ఆదాయం 2.73 శాతం పెరుగుతుందని అంచనా వేశారు. పన్ను విధించడంలో సహకరించడానికి 20 ప్రధాన ఆర్థిక వ్యవస్థల సమూహానికి చెందిన ఆర్థిక మంత్రులు జులైలో చేసిన ప్రతిజ్ఞను అనుసరించాలని భారత్‌కు పిలుపునిచ్చారు.

ఢిల్లీకి చెందిన థింక్ ట్యాంక్ రీసెర్చ్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ డెవలపింగ్ కంట్రీస్ (ఆర్ఐఎస్), ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న థామస్ పికెట్టీ భారత ఆర్థికవ్యవస్థ గురించి ప్రసంగించారు. 1.18 మిలియన్ డాలర్ల(10 కోట్ల రూపాయల) కంటే ఎక్కువ ఆస్తులు కలిగిన వ్యక్తులపై రెండు శాతం సంపద పన్ను విధించడం ద్వారా భారతదేశం తన స్థూల దేశీయోత్పత్తిలో 2.73 శాతం విలువైన వార్షిక ఆదాయాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. అదే విలువైన ఆస్తిపై 33 శాతం వారసత్వపు పన్ను విధించవచ్చని పేర్కొన్నారు.



1 శాతం అగ్రశ్రేణి సంపన్న భారతీయులు కలిగిఉన్న జాతీయాదాయ నిష్పత్తి ప్రస్తుతం యునైటెడ్ స్టేట్స్, బ్రెజిల్‌లోని వారి ప్రత్యర్థులను మించిపోయిందని ప్రపంచ అసమానత ల్యాబ్ ప్రచురించిన 2024 నివేదికను ఉటంకిస్తూ పికెట్టీ చెప్పారు. 2022-23లో వార్షిక సంవత్సరంలో భారతదేశ జనాభాలో అత్యంత ధనవంతులైన 1శాతం మంది దేశానికి చెందిన మొత్తం సంపదలో 40.1 శాతాన్ని కలిగిఉన్నారని తెలియజేశారు. కాగా ఆయన ఇచ్చిన సూచనపై భారత ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు, వి.అనంత నాగేశ్వరన్ అభ్యంతరం తెలిపారు.

ఇటీవల విడుదలైన ఫోర్బ్స్ జాబితా ప్రకారం భారత్‌లో 100 మంది అత్యంత ధనవంతుల మొత్తం సంపద ట్రిలియన్ డాలర్లు దాటేసిందని వెల్లడించింది. దేశంలో అపర కుబేరుల సంపద 1.1 ట్రిలియన్ డాలర్లు ఉందని పేర్కొంది. రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ 119.5 బిలియన్ డాలర్లతో టాప్ వన్ స్థానంలో నిలిచినట్టు తెలిపింది. అదానీ గ్రూప్ చైర్మెన్ గౌతమ్ అదానీ 116 బిలియన్ డాలర్ల సంపదతో రెండో స్థానంలో నిలిచిన విషయం విదితమే.


జస్టిస్ ఫర్ వాయనాడ్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

జస్టిస్ ఫర్ వాయనాడ్ అంటూ కేరళకు చెందిన ఎంపీలు నినదించారు. శనివారం పార్లమెంట్ ఆవరణంలో ఆందోళన చేపట్టారు. కొండచరియలు విరిగిపడిన ప్రక ృతి విలయంలో భారీగా నష్టం వాటిల్లిన వాయనాడ్‌కు సహాయ ప్యాకేజీ కోసం కేంద్రాన్ని డిమాండ్ చేశారు. వాయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, సీపీఐ(ఎం) ఎంపీలు జాన్ బ్రిట్టాస్, వి.శివదాసన్, కాంగ్రెస్ ఎంపీలు కెసి వేణుగోపాల్, కె.సురేష్, ఐయూఎంఎల్ ఎంపీ మహ్మద్ బషీర్, ఆర్ఎస్పీ ఎంపీ ఎన్‌కె ప్రేమ్‌చంద్రన్‌తో సహా కేరళలోని అన్ని పార్టీల ఎంపీలు పార్లమెంటులోని మకర్ ద్వార్ వద్ద ఆందోళన చేపట్టారు. 'జస్టిస్ ఫర్ వాయనాడ్. వాయనాడ్‌కు రిలీఫ్ ప్యాకేజీ అందించండి' అన్న బ్యానర్‌ను ప్రదర్శించారు. 'వాయనాడ్‌కు న్యాయం చేయండి. వివక్ష చూపవద్దు' అని నినాదాలు హోరెత్తించారు. వాయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా మీడియాతో మాట్లాడారు. వాయనాడ్‌కు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తున్నదని ఆరోపించారు. వాయనాడ్‌తోపాటు హిమాచల్ ప్రదేశ్‌లోని బాధితులను రాజకీయాల కారణంగా కేంద్ర ప్రభుత్వం ఆదుకోవడం లేదని విమర్శించారు.ప్రక ృతి వైపరీత్యాల సమయంలో వివక్ష చూపకూడదని ఆమె అన్నారు. కాగా డిసెంబర్ 3న కేరళ ప్రతిపక్ష ఎంపీలంతా కేంద్ర హోం మంత్రి అమిత్ షాని కలిసి వినతి పత్రం ఇచ్చారు. తక్షణ సహాయం అందించాలని కోరారు. జులై 30న భారీ వర్షాలకు వాయనాడ్‌లో కొండచరియలు విరిగిపడి భారీగా ప్రాణ, ఆస్తి నష్టం జరిగింది. 300 మందికిపైగా మరణించగా అనేక ఇండ్లు, భవనాలు ధ్వంసమయ్యాయి.

నవచిత్రం

అప్పన్నగా రామ్‌చరణ్ నటన అదుర్స్



శ్రీకాంత్

రామ్‌చరణ్ కథానాయకుడిగా, డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ ఛేంజర్'.

ఈ సినిమాను అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్‌రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్‌రాజు, శిరీష్ నిర్మించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈ మూవీ జనవరి 10న వరల్డ్‌వైడ్‌గా రిలీజ్ అవుతోంది.

ఈ నేపథ్యంలో ఈ చిత్రంలో ముఖ్య పాత్ర పోషించిన నటుడు శ్రీకాంత్ శనివారం మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.

'దర్శకుడు శంకర్‌తో పని చేయాలని ప్రతీ ఒక్క ఆర్టిస్టుకు ఉంటుంది. ఈ కథ గురించి ఆయన చెప్పినప్పుడు నేను కచ్చితంగా నటించాలని అనుకున్నాను. నా క్యారెక్టర్, గెటప్ కూడా చాలా కొత్తగా ఉంటుంది. తొలిసారి ప్రోస్థటిక్ మేకప్‌లో నటించడం ఛాలెంజింగ్‌గా అనిపించింది. నా పాత్రలో అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయి. అలాగే ట్విస్టులు, చాలా సస్పెన్స్‌లు ఉంటాయి. గెటప్ చూసిన వెంటనే ఆ క్యారెక్టర్ తాలుకా షేడ్స్ అన్నీ ప్రేక్షకులకు అర్థం అవుతాయి. సినిమాకు చాలా ముఖ్యమైన క్యారెక్టర్. అలాగే ఎస్‌జే సూర్య పాత్ర చాలా డిఫరెంట్‌గా, 'సరిపోదా శనివారం' పాత్రను మించేలా ఉంటుంది. ఇక అప్పన్న పాత్రను రామ్‌చరణ్ పోషించిన తీరు చూస్తే అంతా షాక్ అవుతారు. చాలా కొత్తగా అనిపిస్తాడు. శంకర్ ప్రతీ సినిమాల్లో ఉండేలానే ఇందులోనూ సామాజిక సందేశం ఉంటుంది. రెగ్యులర్ ఫిల్మ్స్ కాకుండా డిఫరెంట్ పాత్రలను ఎంచుకుంటున్నాను. సాయిధరమ్ తేజ్ 'సంబరాల ఏటుగట్టు', కళ్యాణ్‌రామ్ మూవీతోపాటు సుష్మిత గోల్డెన్‌బాక్స్‌లో ఓ వెబ్ సిరీస్ చేస్తున్నాను. నా కొడుకు రోషన్ ప్రస్తుతం 'ఛాంపియన్' చిత్రాన్ని చేస్తున్నాడు. మేం ఇద్దరం కలిసి ఇప్పట్లో అయితే నటించం'.



'బచ్చలమల్లి' బ్లాక్‌బస్టర్ ఖాయం : నాని

హీరో అల్లరినరేష్ 'బచ్చల మల్లి' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. సుబ్బు మంగాదేవి దర్శకుడు. హాస్య మూవీస్ పతాకంపై రాజేష్ దండా, బాలాజీ గుత్తా నిర్మించిన ఈ రస్టిక్ యాక్షన్ డ్రామా ఈ నెల 20న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో హీరో నాని శనివారం ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,'ఈ సినిమా టీజర్ చూసి నరేష్‌కి ఫోన్ చేశాను. ఈ సినిమా కోసం నాకు ఏదైనా చేయాలని ఉందని చెప్పాను. సినిమా ఖచ్చితంగా హిట్ అయిపోయింది. అది బ్లాక్‌బస్టరా, ఏ రేంజ్ అనేది టైమ్ డిసైడ్ చేస్తుందని చెప్పాను. నాకు నేనుగా ఈ ఈవెంట్‌కి వచ్చాను. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. టీజర్, ట్రైలర్ అదిరిపోయాయి. నరేష్ హిట్ కొడతాడనే నమ్మకం ఆడియన్స్‌లో కూడా వచ్చేసింది. సుబ్బు నా ఫేవరెట్ అసిస్టెంట్ డైరెక్టర్. 'మజ్ను' సినిమా చేస్తున్నప్పుడు తను నా వన్ మేన్ ఆర్మీ. ఏ అవసరం ఉన్నా తననే అడిగేవాణ్ణి. ఆ సినిమా సక్సెస్‌లో సగం క్రెడిట్ తనది కూడా. అప్పుడే తను డైరెక్టర్ అయిపోతాడని చెప్పాను. 'బచ్చలమల్లి' చూసినప్పుడు సుబ్బుకి తన బలం దొరికిందని అనిపించింది. సుబ్బు బ్లాక్‌బస్టర్ కొట్టాలి. ఈ సినిమా ప్రొడ్యూసర్స్‌కి బెస్ట్ విషెస్. ఈ క్రిస్మస్ మనదే. ఈ డిసెంబర్‌లో 'పుష్ప2' ఫుల్‌మీల్స్ పెట్టేసింది. ఈ సినిమా సక్సెస్‌తో ఈ డిసెంబర్‌ని మంచి డెసర్ట్‌గా ఎండ్ చేస్తారని కోరుకుంటున్నాను' అని అన్నారు.

'థ్యాంక్యూ నాని. సుబ్బు ఎంత అద్భుతంగా ఈ కథ చెప్పారో, అంతే అద్భుతంగా సినిమాని తీశారు. విశాల్ చంద్రశేఖర్ చాలా కొత్త సౌండ్ ఇచ్చారు. టీజర్, ట్రైలర్‌కి వస్తున్న రెస్పాన్స్‌తో ఆల్రెడీ హిట్ కొట్టేసాం అనే నమ్మకం ఉంది' అని హీరో అల్లరి నరేష్ చెప్పారు.

'ఓ మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాం' అని డైరెక్టర్ సుబ్బు మంగాదేవి తెలిపారు. నిర్మాత రాజేష్ దండ మాట్లాడుతూ,'ఈ క్రిస్మస్‌కి మా 'బచ్చలమల్లి' మోత మోగిపోద్ది' అని అన్నారు.

సైకలాజికల్ కల్కిని చూస్తారు



ఉపేంద్ర

ఉపేంద్ర నటించిన నూతన చిత్రం 'యుఐ'. లహరి ఫిల్మ్స్ జి మనోహరన్, వీనస్ ఎంటర్‌టైనర్స్ కెపి శ్రీకాంత్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. నవీన్ మనోహరన్ సహ నిర్మాత.

గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ ఈ చిత్రాన్ని తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నారు. ఈ చిత్రం ఈనెల 20న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో ఉపేంద్ర శనివారం మీడియాతో ముచ్చటించారు.

- మన ఎడ్యుకేషన్ సిస్టంలో ఏ ఫర్ ఆపిల్.. బి ఫర్ బ్యాట్.. ఇలా నేర్పించారు. వాళ్లు ఏం చెప్తే అది బైహర్ట్ చేసుకుని, దాన్నే నేర్చుకున్నాం. అదొక సిస్టమ్‌లాగా మారిపోయింది. దీని వలన మన థింకింగ్ కెపాసిటీ తగ్గిపోయింది. అప్పుడే ఏ ఫర్ ఆపిల్‌తో పాటు ఇంకొన్ని వర్డ్స్ చెప్పి ఉంటే మన ఆలోచన మరోలా ఉండేది. నా కథల్లో కూడా అలాంటి ఏదైనా ఒక కొత్త ఆలోచననే చెప్పాలనే ప్రయత్నం చేస్తుంటాను. ఈ సినిమాలో కూడా అదే ప్రయత్నం చేశాను.
- యు అండ్ ఐ కథ విషయానికొస్తే, మీలోనూ నాలోను ఒకటే కథ ఉంది. నేను ఆలోచిస్తున్నట్టుగానే మీరు ఆలోచిస్తున్నారా? అని క్రాస్ చెక్ చేసుకున్నప్పుడు మన ఆలోచనలన్నీ ఒకేలా ఉన్నాయి. నేను ఫీల్ అవుతున్నదే మీరూ ఫీల్ చేస్తున్నారు. ఇది ఆడియన్స్‌తో ఇంటరాక్ట్ అయ్యే సినిమా. చూస్తున్నప్పుడు ప్రేక్షకులే చాలా విషయాల్ని డీకోడ్ చేస్తారు. ఈ సినిమాని మెటాఫరికల్ చేశాం.
- అమీర్ ఖాన్ చాలా బిగ్ స్టార్. ఆయనకి మా సినిమా నచ్చి, మాట్లాడారు. అది మాకు చాలా హెల్ప్ అయింది. ఈ సినిమా వార్నర్ వీడియోలో 'కల్కి' లాంటి కాంప్లెక్స్ కనిపించింది. అందులో మైథలాజికల్ కల్కి చూశారు. ఇందులో సైకలాజికల్ కల్కి చూస్తారు (నవ్వుతూ). ఈ సినిమా కోసం ఆర్ట్ డైరెక్టర్ శివకుమార్ చాలా డిఫరెంట్ సెట్స్ డిజైన్ చేశారు. ఇందులో ఉండే సెట్స్ మొదట్లో చూసినప్పుడు చాలా విచిత్రంగా ఉంటాయి. తర్వాత డీకోడ్ చేసినప్పుడు దాని వెనుక ఉన్న మీనింగ్ అర్థం అవుతుంది. అజ్నీస్ లోక్‌నాథ్ మ్యూజిక్ ఈ సినిమాకి బిగ్ ప్లస్ పాయింట్.
- 'కూలీ'లో రజనీకాంత్‌తో కలిసి నటించా. ఆయనతో వర్క్ చేయడం నా లైఫ్ డ్రీమ్. నేను ఆయనకి ఏకలవ్య శిష్యుడిని. ఆయనతో సినిమా చేయడం అద్భుతమైన ఎక్స్‌పీరియన్స్.

వరుణుడి ఆట

భారత్, ఆసీస్ మూడో టెస్టు

- తొలి రోజు 77 ఓవర్ల ఆట వర్షార్పణం
- ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ 28/0

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆధిపత్యం కోసం జరుగుతున్న కీలక మూడో టెస్టులో వరుణుడు తన ఆట చూపించాడు!. భారత్, ఆస్ట్రేలియాలు గబ్బాలో గర్జించేందుకు సిద్ధమవగా వర్షం తీవ్ర ఆటంకం కలిగించింది. ఎడతెగని వర్షంతో తొలి రోజు ఆటలో 77 ఓవర్ల ఆట వర్షార్పణం అయ్యింది. ఇక ఈ టెస్టు మ్యాచ్‌లో చివరి నాలుగు రోజులు ఓ అర గంట ముందుగా ఆట ఆరంభం కానుంది.

నవతెలంగాణ-బ్రిస్బేన్

భారత్ వరుసగా మూడోసారి టాస్ నెగ్గింది. మేఘావృత వాతావరణం. పచ్చికతో కూడిన బ్రిస్బేన్ గబ్బా పిచ్. జశ్‌ప్రీత్ బుమ్రా, ఆకాశ్ దీప్, మహ్మద్ సిరాజ్‌లు పచ్చికపై పేస్ పండుగ చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఇంతలో వరుణుడు మైదానంలో రంగ ప్రవేశం చేశాడు. ఉదయం సెషన్లో తొలుత 5.3 ఓవర్ల తర్వాత వర్షంతో ఆట నిలిచిపోగా.. మళ్లీ 13.2 ఓవర్ల తర్వాత భారీ వర్షం కురిసింది. దీంతో అక్కడి నుంచి ఇక మ్యాచ్ సాధ్యపడలేదు. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా 28 పరుగులు చేసింది. ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజా (19 నాటౌట్, 47 బంతుల్లో 3 ఫోర్లు), నాథన్ మెక్స్వీనీ (4 నాటౌట్, 33 బంతుల్లో) 13.2 ఓవర్ల పాటు భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. వర్షం ఆరంభానికి ముందు సరైన లెంగ్త్ కోసం భారత బౌలర్లు ఇబ్బంది పడ్డారు. కానీ విరామం తర్వాత మంచి లెంగ్త్‌లతో ఆసీస్ ఓపెనర్లను ఇరకాటంలో పడేసే ప్రయత్నం చేశారు. ఆసీస్ సీనియర్ ఉస్మాన్ ఖవాజా మూడు ఫోర్లతో జోరు మీద కనిపించాడు. నేడు ఉదయం మ్యాచ్ ఓ అర గంట ముందు ఆరంభం కానుండగా.. ప్రతి రోజు 98 ఓవర్ల ఆట సాగనుంది.

జడేజా, ఆకాశ్ ఇన్ : అడిలైడ్ టెస్టులో దారుణ పరాజయంతో టీమ్ ఇండియా తుది జట్టులో పలు మార్పులు చేసింది. స్పిన్, పేస్ విభాగంలో మార్పులు చేశారు. అడిలైడ్‌లో ఆడిన ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ స్థానంలో యువ స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్ తుది జట్టులో నిలుస్తాడనే అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. కానీ లెఫ్టార్మ్ స్పిన్నర్ రవీంద్ర జడేజాను తుది జట్టులోకి ఎంచుకున్నారు. పేస్ విభాగంలో యువ పేసర్ హర్షిత్ రానా స్థానంలో మరో యువ పేసర్ ఆకాశ్ దీప్ జట్టులో నిలిచాడు. ప్రతికూల పరిస్థితుల్లోనూ వికెట్ల వేటలో సఫలమైన రికార్డు ఆకాశ్ దీప్ సొంతం. ఇక రవీంద్ర జడేజా తన విలక్షణ మాయజాలంతో పాటు బ్యాట్‌తోనూ ప్రత్యర్థులను ఇరకాటంలో పడేయగల సమర్థుడు. బ్రిస్బేన్ టెస్టు ముంగిట ప్రధానంగా చర్చకు వచ్చిన అంశం బ్యాటింగ్ ఆర్డర్‌లో రోహిత్ శర్మ స్థానం!. పెర్త్ టెస్టులో విజయవంతమైన కెఎల్ రాహుల్ కోసం అడిలైడ్ టెస్టులో ఓపెనర్ స్థానాన్ని కెప్టెన్ రోహిత్ శర్మ త్యాగం చేశాడు. లోయర్ మిడిల్ ఆర్డర్‌లో రోహిత్ శర్మ బ్యాటింగ్‌కు వస్తున్నాడు. గబ్బా టెస్టులో రోహిత్ శర్మ మళ్లీ ఓపెనర్‌గా వస్తాడని అనుకున్నప్పటికీ.. కెఎల్ రాహుల్‌కు కెప్టెన్ మరో అవకాశం అందించినట్టు కనిపిస్తుంది. యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్ గబ్బా టెస్టులో భారత ఇన్నింగ్స్‌ను మొదలెట్టనున్నారు. శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లిలు టాప్-4లో బ్యాటింగ్ చేయనున్నారు.



స్కోరు వివరాలు :

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ : ఉస్మాన్ ఖవాజా నాటౌట్ 19, నాథన్ మెక్స్వీనీ నాటౌట్ 4, ఎక్స్‌ట్రాలు : 5, **మొత్తం : (13.2 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా) 28.**

బౌలింగ్ : జశ్‌ప్రీత్ బుమ్రా 6-3-8-0, మహ్మద్ సిరాజ్ 4-2-13-0, ఆకాశ్ దీప్ 3.2-2-2-0.

తెలుగు టైటాన్స్ గెలుపు బాట

36-32తో గుజరాత్ జెయింట్స్‌పై గెలుపు
ప్రొ కబడ్డీ లీగ్ సీజన్ 11



పుణె, 14 డిసెంబర్ 2024 : తెలుగు టైటాన్స్ వరుస పరాజయాల నుంచి పుంజుకుంది. ప్రొ కబడ్డీ లీగ్ సీజన్ 11లో 11వ విజయం నమోదు చేసి ప్లే ఆఫ్స్ అవకాశాలను మరింత మెరుగు పర్చుకుంది. శనివారం పుణెలోని బలెవాడి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన పీకెఎల్ 11 లీగ్ దశ మ్యాచ్‌లో 36-32తో గుజరాత్ జెయింట్స్‌పై తెలుగు టైటాన్స్ మెరుపు విజయం సాధించింది. తెలుగు టైటాన్స్ స్టార్ రెయిడర్ పవన్ సెహ్రావత్ (12 పాయింట్లు) సూపర్ టెన్ ప్రదర్శనతో అదరగొట్టగా.. విజయ్ మాలిక్ (8 పాయింట్లు), ఆశీష్ నర్వాల్(6) ఆకట్టుకున్నారు. గుజరాత్ జెయింట్స్ తరఫున రాకేశ్ (10 పాయింట్లు), గుమన్ సింగ్ (9) రాణించారు. పీకెఎల్ 11లో 20 మ్యాచుల్లో తెలుగు టైటాన్స్‌కు ఇది 11వ విజయం. లీగ్ దశలో చివరి రెండు మ్యాచుల్లోనూ మెరిస్తే తెలుగు టైటాన్స్‌కు తిరుగుండదు.

సంతోష్ ట్రోఫీ షురూ

తెలంగాణ, రాజస్థాన్ మ్యాచ్ డ్రా



నవతెలంగాణ-హైదరాబాద్ : ప్రతిష్టాత్మక దేశవాళీ సీనియర్ నేషనల్ సంతోష్ ట్రోఫీ 57 ఏండ్ల సుదీర్ఘ విరామం అనంతరం హైదరాబాద్‌కు చేరుకుంది. దేశవ్యాప్తంగా 37 జట్లు పోటీపడుతున్న ఫుట్‌బాల్ టోర్నీ శనివారం హైదరాబాద్‌లోని డెక్కన్ ఎరీనాలో ఘనంగా ఆరంభమైంది. తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాట్) చైర్మన్ కే. శివసేనా రెడ్డి, శాట్ వీసీ ఎండీ సోనీ బాలాదేవిలు సంతోష్ ట్రోఫీ పోటీలను అధికారికంగా ప్రారంభించారు. తెలంగాణ, రాజస్థాన్ మ్యాచ్‌కు ముఖ్య అతిథిగా హాజరైన శివసేనా రెడ్డి క్రీడాకారులతో కరచాలనం చేశారు. ఫుట్‌బాల్‌తో పాటు ఇతర క్రీడల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. సంతోష్ ట్రోఫీలో పోటీపడుతున్న జట్లకు శివసేనా రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం జరిగిన తెలంగాణ, రాజస్థాన్ మ్యాచ్ 1-1తో డ్రాగా ముగిసింది. మణిపూర్, సర్వీసెస్ మ్యాచ్‌లో మణిపూర్ 1-0తో విజయం సాధించింది.

పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

జమీందార్ల తల్లి కాదు.. బహుజనుల తల్లి

కులగణన మెగా హెల్త్ చెకప్ లాంటిది
కురుమలకు జనాభా ప్రాతిపదికన వాటా :
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
కోకాపేటలో
దొడ్డి కొమురయ్య భవన్ ప్రారంభం



నవతెలంగాణ-
రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి, గండిపేట

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని ముందుండి నడిపిన గొప్ప పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య పేరుతో కురుమ సంఘం ఆత్మ గౌరవ భవనాన్ని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేట్‌లో దొడ్డి కొమురయ్య కురుమ సంఘం ఆత్మ గౌరవ భవనాన్ని సీఎం శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నమ్మకానికి మారుపేరు, మృదుస్వభావులు కురుమ సోదరులని అన్నారు. అలాంటి సామాజిక తరగతి నుంచి వచ్చిన పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని ముందుండి నడిపిన గొప్ప పోరాట యోధుడని కొనియాడారు. కురుమ సోదరులు చదువుకునేందుకు కావాల్సిన అన్ని సౌకర్యాలనూ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. సంక్షేమ పథకాల్లో బలహీనవర్గాలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందన్నారు. కంచ ఐలయ్య చెప్పినట్టు జమీందార్ల తెలంగాణ తల్లి కాదు.. బహుజనుల తెలంగాణ తల్లిని మనం తెచ్చుకున్నామన్నారు. ఈ తెలంగాణ తల్లి మన తల్లుల ప్రతిరూపమని, బిడ్డలు అభివృద్ధి పథం వైపు నడవాలని ఆశీర్వదించే తల్లిని మనం ప్రతిష్ఠించుకున్నామని తెలిపారు. దొడ్డి కొమురయ్య పేరు శాశ్వతంగా గుర్తిండి పోయే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

కులగణనలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని, కులగణన 98 శాతం పూర్తయింది.. ఇంకా 2 శాతం మాత్రమే మిగిలి ఉందని, కులగణన మెగా హెల్త్ చెకప్ లాంటిదని అన్నారు. కురుమలకు జనాభా ప్రాతిపదికన దక్కాల్సిన వాటా దక్కుతుందని చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో నాలుగు సామాజిక తరగతులకు విప్‌లుగా అవకాశం కల్పించామని, బీర్ల ఐలయ్య విప్‌గా ఉన్నారు కాబట్టే మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. కురుమలకు గొర్లు, బర్లు కాకుండా విజ్ఞానాన్ని పంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మండలి చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీలు ఎగ్గే మల్లేశం, బొగారపు దయానంద్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, ప్రకాష్‌గౌడ్, బీసీ సంక్షేమ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేపడతాం

- కాంగ్రెస్ పార్టీ విధానం స్పష్టంగా ఉంది
- సుప్రీంకోర్టు తీర్పు దానంతట అదే రాలేదు
- రాష్ట్ర ప్రభుత్వం క్రియాశీల పాత్ర : సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్




రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. శనివారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన గ్లోబల్ మాదిగ డే-2024 కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా వర్గీకరణపై తమ నేత రాహుల్ గాంధీ స్పష్టమైన ప్రకటన చేశారని గుర్తు చేశారు. ఆ ప్రకటన ప్రకారం మాదిగలకు సంబంధించి అనుకూలమైన నిర్ణయాన్ని తీసుకుంటామన్నారు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ విధానం స్పష్టంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న మాదిగ ఉపకులాల రిజర్వేషన్ల కేసులో బలమైన వాదనలు వినిపించేలా రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో న్యాయవాదులను నియమించామని గుర్తు చేశారు.

సుప్రీంకోర్టులో తీర్పు దానంతట అదే రాలేదనీ, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో క్రియాశీల పాత్ర పోషించిందని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పును తు.చ తప్పకుండా అమలు చేస్తామంటూ తాము శాసనసభ వేదికగా ప్రకటించామని గుర్తు చేశారు. తెలంగాణ సమస్య మాదిరిగానే వర్గీకరణ సమస్య కూడా జఠిలమైందని చెప్పారు. ప్రజల ఆకాంక్ష మేరకు ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా అధ్యయనం చేసేందుకు ఉత్తమ్ కుమార్‌రెడ్డి నేతృత్వంలో మంత్రి వర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. 60 రోజుల్లో నివేదిక ఇవ్వాలని జ్యుడిషియల్ కమిషన్‌ను నియమించామని చెప్పారు. అది మరో వారంలో నివేదిక ఇచ్చే అవకాశమున్నదన్నారు. సీఎం పేషీలో మాదిగలు ఉండాలని డాక్టర్ సంగీతను నియమించు కున్నామని చెప్పారు. వందేండ్ల ఉస్మానియా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మాదిగ సామాజిక తరగతి వ్యక్తిని వీసీగా నియమించామని గుర్తు చేశారు.

ఐఐటీ వీసీగా, విద్యా కమిషన్ సభ్యులుగా, ఉన్నత విద్యా శాఖలో మాదిగ సామాజిక వర్గానికి అవకాశం కల్పించామని తెలిపారు. పగిడిపాటి దేవయ్యను స్కిల్ యూనివర్సిటీ బోర్డు డైరెక్టర్‌గా నియమించామని వివరించారు.అడగకముందే మాదిగ సామాజిక వర్గానికి అందరికంటే ఎక్కువ అవకాశాలు కల్పిస్తు న్నామని వివరించారు. ప్రజా ప్రభుత్వంలో మాదిగలకు అన్యాయం జరగదనీ, న్యాయం చేసేందుకు అన్ని విధాలా కృషి జరుగుతున్నదని చెప్పారు. అమలుచేయడంలో కొంత ఆలస్యం కావచ్చుగానీ, తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. తన రాజకీయ ప్రస్థానంలో మాదిగ సామాజిక వర్గం పాత్ర ఎంతో ఉన్నదని గుర్తు చేసుకున్నారు.

కేంద్రం నిధులు ఫుల్.. జాబులు నిల్

- పీఎంఈజీఎస్ కింద తగ్గిన ఉపాధి కల్పన
- గుజరాత్‌లో గత మూడేండ్ల పరిస్థితిది : రాజ్యసభలో కేంద్రం వెల్లడి



న్యూఢిల్లీ : గుజరాత్‌లో ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం (పీఎంఈజీఎస్) పని తీరు పేలవంగా ఉన్నది. ఈ పథకం కింద రాష్ట్రానికి కేంద్రం నిధులు, సబ్సిడీలు పెరిగినా.. గత మూడేండ్లుగా ఇక్కడ ఉపాధి కల్పనలో మాత్రం తగ్గుదల కనిపించింది. ఈ విషయాన్ని రాజ్యసభలో కేంద్రం వివరించింది. కరోనా మహమ్మారి కాలమైన 2021-22లో ఈ పథకం కింద రాష్ట్రంలో 33,144 ఉద్యోగాల కల్పన జరిగింది. 2023-24లో అది 24వేలకు పడిపోయింది. దీంతో రాష్ట్రంలో ఈ పథకం అమలు తీరుపై ఆందోళన పెరిగింది. కేంద్రం సమాచారం ప్రకారం.. పీఎంఈజీఎస్ కింద 2021-22లో గుజరాత్‌కు రూ.28,704.84 లక్షల సబ్సిడీ అందింది. ఇది 4,143 యూనిట్లు, దాదాపు 33,144 మంది యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు తోడ్పాటునందించింది. 2022-23లో సబ్సిడీ కేటాయింపు రూ.24,182.62 లక్షలకు పడిపోయింది. 3,071 యూనిట్లకు తోడ్పాటునందించీ, 24,568 మందికి ఉద్యోగాలను కల్పించింది. 2023-24లో సబ్సిడీ రూ.32,124.58 లక్షలకు అమాంతం పెరిగినా.. ఉపాధి కల్పన అంతగా జరగలేదు. సాయాన్ని పొందిన యూనిట్ల సంఖ్య మూడువేలకు తగ్గగా.. 24వేల ఉద్యోగాలే సృష్టించబడ్డాయి. సబ్సిడీలలో అధిక పెరుగుదల ఉన్నప్పటికీ.. ఉపాధి కల్పన పడిపోవటంతో ఈ పథకం సామర్థ్యంపై సర్వత్రా ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

బీజేపీ పాలిత ప్రాంతం, సాక్షాత్తూ ప్రధాని మోడీ స్వంత రాష్ట్రమైన గుజరాత్‌లో కేంద్ర ప్రభుత్వ పథకం పేలవ పని తీరు తీవ్ర చర్చనీయాంశంగా మారుతున్నది. కోట్ల రూపాయల కేటాయింపులు, సబ్సిడీలు జరిపినా.. ఒక రాష్ట్రంలోనే ఉద్యోగ, ఉపాధి కల్పనలో బీజేపీ ప్రభుత్వం విఫలమవుతున్నది. 2014లో కేంద్రంలో అధికారంలోకి రావటానికి, మోడీ ప్రధాని పదవిని చేపట్టటానికి 'గుజరాత్ మోడల్' అంటూ కాషాయ పార్టీ తీవ్ర ప్రచారాన్ని చేసింది. దేశ యువతకు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలను కల్పిస్తామని బీజేపీ హామీని సైతం ఇచ్చింది. ఇప్పుడు, పీఎంఈజీఎస్ కింద ఉపాధి పడిపోవటం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పేలవ పనితీరుకు అద్దం పడుతున్నదని విశ్లేషకులు అంటున్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.